


GST NO: 36ACPPF9587L2ZM TELTEL/2013/53323

# సమయజ్యోతి

ప్రతీ అక్షరం - ప్రజలకోసం

తెలుగు దిన పత్రిక

CELEBRATING 12TH YEAR ANNIVERSARY

సంపుటి : 12 సంచిక : 95 పేజీలు : 12 ఆదిలాబాద్ వెల రూ : 01 మంగళవారం17జూన్ 2025 ఎడిటర్ : ఫైసల్ ఖాన్






# మోడీకి అత్యుత్తమ పురస్కారం

**న్యూఢిల్లీ, జూన్16 సమయజ్యోతి:**

సైప్రస్ పర్యటనలో ఉన్న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఆ దేశ అత్యున్నత పురస్కారం 'గ్రాండ్ క్రాస్ ఆఫ్ ఆర్డర్ ఆఫ్ మకరియోస్ 3ను ప్రధానం చేశారు. ప్రధాని ఈ గౌరవాన్ని స్వీకరిస్తూ ఇరుదేశాల మధ్య ఉన్న స్నేహానికి ఈ అవార్డును అంకితం చేస్తున్నట్టు ప్రకటించారు. సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడెస్ చేతుల మీదుగా మోదీ ఈ పురస్కారం అందుకున్నారు. రిపబ్లిక్ ఆఫ్ సైప్రస్ తొలి అధ్యక్షుడు మకరియోస్ 3 పేరుతో ఈ అత్యున్నత పురస్కారాన్ని ఏర్పాటు చేశారు. సైప్రస్ ప్రభుత్వ అవార్డు 140 కోట్ల మంది భారతీయులకు దక్కిన గౌరవంగా భావిస్తున్నట్టు ప్రధాని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇరుదేశాల సంస్కృతి, సోదరభావం, వసుదైవ కుటుంబ భావనకు ప్రతీక అని చెప్పారు. రెండు దేశాల మధ్య క్రియాశీల భాగస్వామ్యం కొత్త శిఖరాలకు చేరుకుంటుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. రెండు దశాబ్దాల తర్వాత సైప్రస్‌లో భారత ప్రధాని ఒకరు పర్యటించడం ఇదే ప్రథమం.అవార్డు ప్రదానానికి సంబంధించిన వీడియోను ప్రధాని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. సైప్రస్ అవార్డు అందుకోవడం ఎంతో గౌరవంగా భావిస్తున్నానని, ఇరుదేశాల మధ్య స్నేహానికి ఈ అవార్డును అంకితం చేస్తున్నామని చెప్పారు. మూడు దేశాల పర్యటనలో భాగంగా ఆదివారం సాయంత్రం సైప్రస్ చేరుకున్న ప్రధానికి నికోస్ క్రిస్టోడౌలిడెస్ విమానాశ్రయంలో సాదర స్వాగతం పలికారు. సైప్రస్ పర్యటన అనంతరం కెనడాకు మోదీ పయనమవుతారు. అక్కడ జరుగనున్న జీ-7 సదస్సులో పాల్గొంటారు. చివరిగా క్రొయేషియాలో అధికారిక పర్యటన జరుపుతారు.

# బిజపి కార్యాలయం ముందు ధర్నా చేయండి

## నిధుల కోసం కిషన్ రెడ్డిని నిలదీయండి బిజెపి

## కార్పొరేటర్ల ధర్నాపై మంత్రి పొన్నం విమర్శలు

**హైదరాబాద్,జూన్16సమయజ్యోతి:**



బిజెపి కార్పొరేటర్లు సమస్య పరిష్కారం కోసం వెళ్లి బిజెపి కార్యాలయం వద్ద ధర్నా చేయాలని హైదరాబాద్ లోని జీహెచ్ఎంసీ కార్యాలయం ఎదుట బీజేపీ నాయకులు, కార్పొరేటర్లు నిర్వహించిన ధర్నాపై తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రంగా స్పందించారు. నిధులను కూడా కిషన్ రెడ్డి వద్ద నిలదీయాలని అన్నారు. జీహెచ్ఎంసీ అభివృద్ధిపై బీజేపీ చేస్తున్న విమర్శలను మంత్రి ఖండించారు. ఈ విషయమై మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. బీజేపీ నేతలు ధర్నా చేయాల్సింది జీహెచ్ఎంసీ కార్యాలయం ముందు కాదు.. హైదరాబాద్ నగరం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఇంటి ముందు ధర్నా చేయాలని మండిపడ్డారు. హైదరాబాద్ నగర అభివృద్ధికి కేంద్రం నుండి ఒక్క రూపాయి కూడా తెచ్చేందుకు ప్రయత్నించకుండా బీజేపీ నాయకులు రాజకీయ స్టంట్లు వేయడం సరికాదని విమర్శించారు.

# స్థానిక ఎన్నికలపై త్వరలోనే స్పష్టత

## జైలుకు పోవాలన్న తొందరలో కెటిఆర్

## మంత్రి సీతక్క సంచలన వ్యాఖ్యలు

**ములుగు,జూన్16సమయజ్యోతి:**



స్థానిక ఎన్నికల నిర్వహణపై త్వరలోనే స్పష్టత వచ్చే అవకాశం ఉందని రాష్ట్ర మంత్రి సీతక్క అన్నారు. సోమవారం నిర్వహించిన కార్యకర్తల మీటింగ్‌లో స్థానిక సంస్థల ఎన్నికలపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఎన్నికల విషయంలో త్వరలోనే స్పష్టత వచ్చే అవకాశం ఉందని మంత్రి తెలిపారు. నాలుగు నుంచి ఐదు రోజుల్లో పూర్తి వివరాలు బయటకు వస్తాయి. నోటిఫికేషన్ గురించి ఇప్పటివరకు ఎవరూ అధికారికంగా ప్రకటన చేయలేదు. అలాగే తాను కూడా ఎటువంటి తప్పుడు ప్రకటన ఇవ్వలేదు.. నా మాటల్లో మార్పు లేదని స్పష్టతనిచ్చారు. ఈ అంశంపై పూర్తి అవగాహన వచ్చే అవకాశముందని మంత్రి తెలిపారు. ఎన్నికలపై పార్టీ శ్రేణుల అభిప్రాయాలు తీసుకొని ముందుకు సాగుతామని, అన్ని వర్గాలను ప్రతినిధ్యం కలిగించేలా చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారు. ఇది ఇలా ఉండగా.. మంత్రి సీతక్క మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్యే కేటీఆర్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేసారు. మిగతా 2లో

# ఎన్నిసార్లైనా విచారణకు వస్తా

## రేవంత్‌కు దమ్ముంటే లైవ్‌డిటెక్టర్‌కు సిద్ధమా..?

## అక్రమ కేసులతో ప్రశ్నించేతత్వాన్ని ఆపలేరు

## జైలు.. కేసులు మాకు కొత్తకాదు..

## ప్రజలే రేవంత్‌కు గుణపాఠం చెప్తరు - బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్ జూన్16 సమయజ్యోతి:**

అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమస్యల కంటే.. బీఆర్ఎస్ నాయకులపై కేసులు పెట్టడంలో శ్రద్ధ చూపిస్తున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. మిగతా 2లో





# నేటినుంచే రైతుభరోసా

## రైతు ఖాతాల్లో నేరుగా నగదు జమ ఎకరాలతో సంబంధం లేకుండా అందరికీ వర్తింపు సిఎం రేవంత్ రెడ్డి స్పష్టీకరణ

**హైదరాబాద్,జూన్16 సమయజ్యోతి:**

తెలంగాణ రైతులకు సీఎం రేవంత్ రెడ్డి శుభవార్త చెప్పారు. రైతు భరోసాకు సంబంధించిన నగదు.. రైతుల ఖాతాల్లో వేస్తున్నట్లు వెల్లడించారు. జూన్ 16వ తేదీ హైదరాబాద్ పోలీస్ కమాండ్ కంట్రోల్ రూంలో జరిగిన మంత్రుల సమావేశంలో ఈ విషయాన్ని స్పష్టం చేశారు సీఎం రేవంత్ రెడ్డి. జూన్ 17వ తేదీ.. మంగళవారం నుంచి రైతు బ్యాంక్ ఖాతాల్లో.. రైతు భరోసా డబ్బులు జమ చేయనున్నట్లు చెప్పారాయన. ఎకరాలతో సంబంధం లేకుండా.. అంటే ఎన్ని ఎకరాలు ఉంటే అన్ని ఎకరాలకు రైతు భరోసా డబ్బులు వేయనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేశారు సీఎం. ఎకరాలకు సీలింగ్ అంటూ ఏమీ లేదని.. ఎన్ని ఎకరాలు ఉంటే అన్ని ఎకరాలకు రైతు భరోసా డబ్బులు వేయనున్నట్లు వెల్లడించారు. ఎకరాలతో సంబంధం లేకుండా రైతులందరికీ ఒకే విడుతలో రైతు భరోసా సొమ్ము జమ చేస్తామని చెప్పారు. మంత్రులంతా గ్రామాల బాట పట్టాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. బీఆర్ఎస్ బలంగా ఉన్న జిల్లాల్లో స్థానిక మంత్రులు, ఇన్ చార్జి మంత్రులు కోఆర్డినేట్ చేసుకుంటూ ముందుకు సాగాలని అన్నారు. ఈ నెల చివరి వరకు ప్రభుత్వ పథకాల పై విస్తృత ప్రచారం కల్పించాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని పార్టీ విజయం కోసం కృషి చేయాలన్నారు. ఇదిలావుంటే రైతు భరోసా నిధులను రేవంత్ ప్రభుత్వం ఇవాళ(సోమవారం) విడుదల చేసింది. రైతు నేస్తం వేదిక నుంచి ఆన్‌లైన్ మీట నొక్కి రైతుల బ్యాంకు ఖాతాల్లో నిధులు జమ చేశారు. 9 రోజుల్లో రూ.9వేల కోట్లు రైతు భరోసా నిధులు జమ చేస్తామని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. రైతును రాజుగా చేయడమే కాదు.. వ్యవసాయాన్ని పండుగ చేస్తామని ఉద్ఘాటించారు. రైతు భరోసా వేయగానే విస్తృత ప్రచారం కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ఎన్ని కష్టాలు ఎదురవుతున్నా అన్నదాతలకు అండగా నిలుస్తున్నామని తెలిపారు. 18 నెలల్లో రైతాంగం కోసం రూ.లక్ష కోట్లు కేటాయించామని చెప్పుకొచ్చారు. రుణమాఫీ చేయకుండా రైతులను బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆయన మండిపడ్డారు. తమ ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నా హామీలు అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. రుణమాఫీపై ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నామని అన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్నవాళ్లు రైతుల పేరుతో నాటకాలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు.

మొదటి పేజీ తరువాయి

## బిజపి కార్యాలయం ముందు ధర్నా చేయండి

ఈ విషయమై మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. బీజేపీ నేతలు ధర్నా చేయాల్సింది జీహెచ్ఎంసీ కార్యాలయం ముందు కాదు.. హైదరాబాద్ నగరం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఇంటి ముందు ధర్నా చేయాలని మండిపడ్డారు. హైదరాబాద్ నగర అభివృద్ధికి కేంద్రం నుండి ఒక్క రూపాయి కూడా తెచ్చేందుకు ప్రయత్నించకుండా బీజేపీ నాయకులు రాజకీయ స్టంట్లు వేయడం సరికాదని విమర్శించారు. నగర అభివృద్ధికి ప్రధాన అడ్డంకిగా కేంద్ర ప్రభుత్వం మారిందని, దీనికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వైఫల్యమే కారణమని తెలిపారు. జీహెచ్ఎంసీ అభివృద్ధి, సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకుంటోందని మంత్రి స్పష్టం చేశారు. ఎన్నికల ముందు ఈ విధమైన రాజకీయాలు చేయడం కన్నా, కిషన్ రెడ్డి ఇంటి ముందు ధర్నా చేస్తే మేము కూడా వస్తాం అని మంత్రి పిలుపునిచ్చారు. హైదరాబాద్ అభివృద్ధికి అందరం కలిసి నిధులు తీసుకురావాలన్న మంత్రి, ఈ విషయాన్ని రాజకీయాలకు దూరంగా ఉంచాలని అన్నారు. నగర అభివృద్ధి మా బాధ్యత. రాజకీయాలు దానికి అడ్డుకావద్దు అని హెచ్చరించారు. మొత్తంగా కేంద్రం నుండి నిధులు తీసుకురావడానికి బీజేపీ నాయకులు తమ సొంత నేత కిషన్ రెడ్డిపై ఒత్తిడి తీసుకురావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు.

## స్థానిక ఎన్నికలపై ముందే ఎలా చెబుతారు

### మంత్రి పొంగులేటి వ్యాఖ్యలపై పిసిసి చీఫ్ అసహనం



హైదరాబాద్,జూన్16సమయజ్యోతి: స్థానిక సంస్థల ఎన్నికలపై రెవిన్యూ మంత్రి పొంగు లేటి శ్రీనివాస్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. రిజర్వేషన్ల అంశంతో ముడిపడి ఉన్న ఈ ఎన్నికల విషయంలో మంత్రి పొంగులేటి ప్రకటన చేయడాన్ని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తప్పుబట్టారు.

మొదటి పేజీ తరువాయి

## ఎన్నిసార్లైనా విచారణకు వస్తా

రేవంత్ రెడ్డి మీకు ధైర్యం ఉంటే లైవ్‌డిటెక్టర్ పరీక్షకు రావాలని సవాల్ విసిరారు. రేవంత్ రెడ్డి చెప్పుకోవడానికి చేసిందేమీ లేదని, విచారణలు.. కమిషన్లు అంటూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మండిపడ్డారు. తమకు చట్టాలు, న్యాయస్థానాలపై గౌరవం ఉందని.. ఎన్నిసార్లు విచారణకు పిలిచినా వస్తానని చెప్పారు. తెలంగాణ కోసం ఇప్పటికే జైలుకు వెళ్లొచ్చానని, మళ్లీ జైలుకు వెళ్లాల్సి వచ్చినా భయపడేది తేల్చిచెప్పారు. ఏసీబీ విచారణకు హాజరయ్యేందుకు తెలంగాణ భవన్ నుంచి బయల్దేరే ముందు కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. 'నిజం నిలకడ మీద తెలుస్తుందని, చట్టాలు, న్యాయస్థానాలపై గౌరవం ఉందని తెలిపారు. కాబట్టే ఏసీబీ విచారణకు ఎన్నిసార్లు పిలిచినా వస్తామని చెప్పారు. విచారణకు పిలవడం ఇది మూడోసారని.. మూడుసార్లు కాదు.. 30 సార్లు అయినా విచారణకు వస్తానని అన్నారు. మా మీద కేసులు బనాయించి మమ్మల్ని ఇబ్బంది పెట్టి, కమిషన్లు వేసి మమ్మల్ని వేధించినంత మాత్రాన ప్రజల తరపున ప్రశ్నించకుండా బంద్ చేస్తామనుకుంటే అది కాంగ్రెస్ ప్రభుత్వ అవివేకం అజ్ఞానం అవుతుంది తప్పా ఇంకొకటి కానేకాదని ధ్వజమెత్తారు. కేసీఆర్, హరీశ్‌రావును కాళేశ్వరం కమిషన్ల ముందు కూర్చోబెట్టారు. వారిని కమిషన్ ముందు కూర్చోబెట్టి పైశాచిక ఆనందం పొందుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. నన్ను మళ్లీ ఏసీబీ విచారణకు పిలిచి రాక్షస ఆనందం పొందుతున్నారని, అవసరమైతే నన్ను అరెస్టు కూడా చేస్తారు కావచ్చు అని అనుమానం వ్యక్తంచేశారు. గతంలో తెలంగాణ ఉద్యమంలో కూడా జైలుకు వెళ్లొచ్చా... ఫార్ములా ఈ రేసులో తెలంగాణను ప్రపంచంలో నంబర్ వన్ చేశామని గుర్తుచేశారు. మీరు ఇచ్చిన హామీలు, వాగ్దానాలు నెరవేర్చే వరకు మేము ప్రశ్నిస్తూనే ఉంటామన్నారు. మీరు ఇచ్చిన 420 హామీలు, దొంగ ఆరు గ్యారెంటీలు, మీరిచ్చిన డిక్లరేషన్లను అమలుచేయాల్సిందేనని డిమాండ్‌చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం వెళ్తోందని సంకేతాలు వస్తున్నాయని ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం తప్పదని అన్నారు. ఏదో ఒక కమిషన్, ఎంక్వయిరీ అంటూ కాలయాపన చేస్తున్నాడు. కాంగ్రెస్, బీజేపీ దొంగనాటకాలు, దొంగ బాగోతం అంతా తెలంగాణ ప్రజలకు అంతా అర్థమయింది. ఒక కేసు కాదు ఇంకా వెయ్యి కేసులు పెట్టినా మిమ్మల్ని ప్రశ్నిస్తూనే ఉంటాం. మాలో ఒకరిద్దరినీ జైలులో పెట్టొచ్చు. కానీ లక్షలమంది కేసీఆర్ సైన్యాన్ని టచ్ చేసే ధైర్యం మీకు లేదని కేటీఆర్ అన్నారు.

## ట్రంప్‌ను అంతమొందించే కుట్ర

### ఇరాన్‌పై నెతన్యాహూ సంచలన వ్యాఖ్యలు

జెరూసలెంజూన్16సమయజ్యోతి: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను ఇరాన్ చంపాలని చూస్తున్నదని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ సంచలన వ్యాఖ్యలు చేశారు. టెహ్రాన్ టార్గెట్ ట్రంపేనని, ఆ దేశానికి ప్రథమ శత్రువు అమెరికా అధ్యక్షుడేనని చెప్పారు. అణు ఒప్పందాన్ని రద్దు చేసినందుకే ట్రంప్‌ను లేకుండా చేయాలని ఇరాన్ భావిస్తున్నదని ఆరోపించారు. 2024లో రెండుసార్లు ఆయనను అంతమొందిం చడానికి ఇరాన్ ప్రయత్నించిందన్నారు. ఇజ్రాయెల్-ఇరాన్ పరస్పర దాడుల నేపథ్యంలో నెతన్యాహూ మాట్లాడుతూ.. ట్రంప్‌ను చంపాలని ఇరాన్ చూస్తున్నది. ఆయనే ఇరాన్‌కు నంబర్‌వన్ శత్రువు. ట్రంప్ నిర్ణయాత్మక నాయకుడు. బలహీనమైన రీతిలో బేరసారాలు చేయడానికి ఆయన ఎప్పుడూ ఇష్టపడరు. ప్రత్యర్థికి లొంగిపోరు. గతంలో జరిగిన నకిలీ అణుఒప్పందాన్ని రద్దుచేసి.. ఖాసిమ్ సులేమానీని మట్టుబెట్టారు. ఇరాన్ దగ్గర అణ్వాయుధం ఉండకూడదని చాలా స్పష్టంగా చెప్పారు. అంటే వారు యురేనియంను శుద్ధి చేయకూడదు. ఈ నేపథ్యంలో ట్రంప్ కఠినమైన నిర్ణయాలు తీసుకుంటున్నారు. దీంతో ఇరాన్‌కు డొనాల్డ్ ట్రంప్ ప్రధాన శత్రువుగా మారారు. అందుకే ఆయనను చంపాలని చూస్తున్నదని చెప్పారు.ఇజ్రాయెల్‌ను నాశనం చేయాలనే ఉద్దేశంతోనే ఇరాన్ అణు కార్యక్రమాలు చేపడుతున్నదని నెతన్యాహూ అన్నారు. తమ దాడులు ఇరాన్ అణు కార్యక్రమాన్ని చాలావరకు వెనక్కి నెట్టాయని చెప్పారు. ప్రపంచ దేశాలన్నింటికీ ఇరాన్ పెనుముప్పుగా మారుతున్నదని వెల్లడించారు. అందుకే, దాడులు చేయడం తప్ప తమకు మరో అవకాశం లేకుండా పోయిందని తెలిపారు. ముప్పును సమూలంగా తొలగించేంతవరకు తమ పోరాటం ఆగదని, ఇజ్రాయెల్ తనను తానే కాకుండా ప్రపంచాన్ని కూడా రక్షిస్తున్నదని చెప్పారు.కాగా, తమ దాడుల్లో ఇరాన్ రెవల్యూషనరీ గార్డ్ కార్ప్స్ ఇంటెలిజెన్స్ చీఫ్ బ్రిగేడియర్ జనరల్ మహమ్మద్ కజేమీ, ఆయన డిప్యూటీ జనరల్ హసన్ మహాకిక్ చనిపోయారని నెతన్యాహూ వెల్లడించారు. ఐఆర్‌జీసీ నిఘా విభాగానికి చెందిన మరో కీలక అధికారిని కూడా మట్టుబెట్టినట్లు తెలిపారు. ఐడీఎఫ్ వైమానిక దాడుల్లో ఇప్పటికే రెవల్యూషనరీ గార్డ్ కార్ప్స్ అధిపతి కూడా మరణించిన విషయం తెలిసిందే.

మొదటి పేజీ తరువాయి

## స్థానిక ఎన్నికలపై త్వరలోనే స్పష్టత

మొదటి పేజీ తరువాయి

కేటీఆర్ జైలుకు పోవాలని కుతూహలంగా ఉన్నారు.. వీలైనంత త్వరగా జైలుకు పంపించాలని మా సీఎంను రెచ్చగొడుతున్నారు. కేటీఆర్, కవిత మధ్య పోటీ ఉంది.. కవిత జైలుకు పోయివచ్చి బీసీ ఎజెండా ఎత్తుకుంది.. నేను వెనకబడ్డా అని కేటీఆర్ కూడా జైలుకు వెళ్లే పథకం రచించాలని అనుకుంటున్నాడు. కేటీఆర్ పొగరుతో మాట్లాడుతున్నాడు. ఏదో ఆశించి కేటీఆర్ జైలుకు పోవాలను కుంటున్నాడని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు హాట్ టాపిక్ గా మారాయి.కేటీఆర్‌కు జైలుకు పోవాలని కుతూహలంగా ఉన్నారని ఎద్దేవా చేశారు. వీలైనంత త్వరగా జైలుకు పంపించాలని సీఎం రేవంత్ రెడ్డిని రెచ్చగొడుతున్నారని అన్నారు. కేటీఆర్, కవిత మధ్య పోటీ ఉందని తెలిపారు. కవిత జైలుకు పోయివచ్చి బీసీ ఎజెండా ఎత్తుకున్నారని.. తాను వెనకబడ్డానని భావించి కేటీఆర్ కూడా జైలుకు పోయి పథకం రచించాలని అనుకుంటున్నారని సెటైర్ విసిరారు. కేటీఆర్ పొగరుతో మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఏదో ఆశించి కేటీఆర్ జైలుకు పోవాలని అనుకుంటున్నారన్నారు. తోడేళ్ళలా దోచుకుని... ఇప్పుడు వినయం ప్రదర్శిస్తున్నారని మండిపడ్డారు. 'కేటీఆర్ పొగరుతో మాట్లాడుతున్నారు .. మా సీఎం పౌరుషంతో మాట్లాడుతున్నారు' అని అన్నారు. కేటీఆర్ వ్యవహారాన్ని దర్యాప్తు సంస్థలే చూసుకుంటాయని తెలిపారు. ఈరోజు ముఖ్యమంత్రి అధ్యక్షతన ఐసీసీసీలో జరుగనున్న మంత్రివర్గ సమావేశంలో పంచాయతీ ఎన్నికలపై స్పష్టత వస్తుందని మంత్రి సీతక్క పేర్కొన్నారు.కాగా.. ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో ఏసీబీ ఎదుట విచారణకు హాజరయ్యారు మాజీ మంత్రి కేటీఆర్. విచారణకు ముందు కేటీఆర్ ఆసక్తికర ట్వీట్ చేశారు. ఇప్పటికి మూడు సార్లు విచారణకు పిలిచారని, ముప్పైసార్లు విచారణకు పిలిచినా హాజరవుతానన్నారు. తనను ఏసీబీ విచారణకు పిలిచి రాక్షసానందం పొందుతున్నారని, అవసరమైతే తనను అరెస్ట్ కూడా చేయొచ్చంటూ వ్యాఖ్యలు చేశారు. అయినప్పటికీ తనకు జైలు, కేసులు కొత్తేమీ కాదని తెలంగాణ ఉద్యమ సమయంలో జైలుకు వెళ్లి వచ్చానంటూ మాజీ మంత్రి ట్వీట్ చేశారు. జైలు గురించి కేటీఆర్ చేసిన ఈ వ్యాఖ్యలపైనే మంత్రి సీతక్క సెటైరికల్ కామెంట్స్ చేశారు.

## మూడేండ్లలో అన్ని మెడికల్ కళాశాల్లో వసతులు కల్పిస్తాం : రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, జూన్16 సమయజ్యోతి:



రాష్ట్రంలోని 34 వైద్య కళాశాలలు పూర్తి స్థాయి వసతులతో పని చేయాలని, ఇందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికను వెంటనే తయారు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇందుకోసం అధికారులతో ఒక కమిటీని ఏర్పాటు చేయాలని, ఆ కమిటీ ప్రతి కళాశాలను సందర్శించి అక్కడ ఏం అవసరాలు ఉన్నాయి. ఎంత మేర నిధులు కావాలి.. తక్షణమే పూర్తి చేయాల్సిన పనులు ప్రభుత్వపరంగా అందించాల్సిన సహాయం తదితర వివరాలతో నివేదికను సమర్పించాలని సీఎం ఆదేశించారు. వైద్యారోగ్య శాఖపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఐసీసీసీలో సోమవారం ఆ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. జాతీయ వైద్య మండలి (ఎన్ఎంసీ) రాష్ట్రంలోని వైద్య కళాశాలలకు సంబంధించి లేవనెత్తిన పలు అంశాలపై చర్చించారు. ప్రభుత్వ వైద్య కళాశాలల్లో నియామకాలు, బోధన సిబ్బందికి ప్రమోషన్లు, వైద్య కళాశాలలకు అనుబంధంగా ఉన్న ఆసుపత్రుల్లో పడకల పెంపు, ఆయా కళాశాలలకు అవసరమైన వైద్య పరికరాలు, ఖాళీల భర్తీ వీటన్నింటిపై సమగ్ర నివేదిక రూపొందించి అందించాలని అధికారులను సీఎం ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి విడుదల చేయాల్సిన నిధులను వెంటనే విడుదల చేస్తామని సీఎం తెలిపారు. కేంద్ర ఆరోగ్య శాఖ నుంచి నిధులు, అనుమతులకు సంబంధించిన అంశాలుంటే వెంటనే తెలియజేయాలని, కేంద్ర మంత్రి జేపీ నడ్డా, ఆ శాఖ అధికారులను సంప్రదించి వాటిని పరిష్కరిస్తామని సీఎం పేర్కొన్నారు. నర్సింగ్ కళాశాలల్లో జపనీస్ (జపాన్ భాష) ను ఒక ఆప్షనల్‌గా నేర్పించాలని, జపాన్‌లో మన నర్సింగ్ సిబ్బందికి డిమాండ్ ఉందని సీఎం తెలిపారు. ఈ విషయంలో మనకు మద్దతు ఇచ్చేందుకు జపాన్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం వెల్లడించారు. ఆసుపత్రులకు వచ్చే రోగులు, వారిని పరీక్షించే వైద్యులు, ఆసుపత్రుల సమయాల పర్యవేక్షణకు ఒక యాప్‌ను వినియోగించే అంశంపై అధ్యయనం చేయాలని సీఎం అధికారులకు సూచించారు. విద్యా, వైద్య రంగాలు ఎంతో కీలకమని, ప్రతి నెలా మూడో వారంలో ఈ రెండు శాఖలపై సమీక్ష నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

## రాష్ట్రంలోని 34 వైద్య కళాశాలలు పూర్తి స్థాయి వసతులు

### కార్యాచరణ ప్రణాళికను వెంటనే సిద్దం చేయండి

### అవపరాలు, నిధులపై నివేదిక ఇవ్వాలని సిఎం రేవంత్ ఆదేశం

హైదరాబాద్,జూన్16సమయజ్యోతి: తెలంగాణ రాష్ట్రంలోని 34 వైద్య కళాశాలలు పూర్తి స్థాయి వసతులతో పని చేయాలని.. ఇందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికను వెంటనే తయారు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇందుకోసం అధికారులతో ఒక కమిటీని ఏర్పాటు చేయాలని, ఆ కమిటీ ప్రతి కళాశాలను సందర్శించి అక్కడ ఏం అవసరాలు ఉన్నాయి. ఎంత మేర నిధులు కావాలి, తక్షణమే పూర్తి చేయాల్సిన పనులు, ప్రభుత్వపరంగా అందించాల్సిన సహాయం తదితర వివరాలతో నివేదికను సమర్పించాలని సీఎం ఆదేశించారు. వైద్యారోగ్య శాఖపై ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఐసీసీసీలో సోమవారం ఆ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. జాతీయ వైద్య మండలి ఎన్ఎంసీ రాష్ట్రంలోని వైద్య కళాశాలలకు సంబంధించి లేవనెత్తిన పలు అంశాలపై చర్చించారు. ప్రభుత్వ వైద్య కళాశాలల్లో నియామకాలు, బోధన సిబ్బందికి ప్రమోషన్లు, వైద్య కళాశాలలకు అనుబంధంగా ఉన్న ఆసుపత్రుల్లో పడకల పెంపు, ఆయా కళాశాలలకు అవసరమైన వైద్య పరికరాలు, ఖాళీల భర్తీ వీటన్నింటిపై సమగ్ర నివేదిక రూపొందించి అందించాలని అధికారులను సీఎం ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి విడుదల చేయాల్సిన నిధులను వెంటనే విడుదల చేస్తామని సీఎం తెలిపారు. కేంద్ర ఆరోగ్య శాఖ నుంచి నిధులు, అనుమతులకు సంబంధించిన అంశాలుంటే వెంటనే తెలియజేయాలని కేంద్ర మంత్రి నడ్డా, ఆ శాఖ అధికారులను సంప్రదించి వాటిని పరిష్కరిస్తామని సీఎం పేర్కొన్నారు. నర్సింగ్ కళాశాలల్లో జపనీస్ (జపాన్ భాష) ను ఒక ఆప్షనల్‌గా నేర్పించాలని, జపాన్‌లో మన నర్సింగ్ సిబ్బందికి డిమాండ్ ఉందని సీఎం తెలిపారు. ఈ విషయంలో మనకు మద్దతు ఇచ్చేందుకు జపాన్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం వెల్లడించారు. ఆసుపత్రులకు వచ్చే రోగులు, వారిని పరీక్షించే వైద్యులు, ఆసుపత్రుల సమయాల పర్యవేక్షణకు ఒక యాప్‌ను వినియోగించే అంశంపై అధ్యయనం చేయాలని సీఎం అధికారులకు సూచించారు. విద్యా, వైద్య రంగాలు ఎంతో కీలకమని, ప్రతి నెలా మూడో వారంలో ఈ రెండు శాఖలపై సమీక్ష నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

## కాళేశ్వరంతో ఏమాత్రం ఉపయోగం లేదు

### ఎంతమాత్రం ఇది పనికి వచ్చే ప్రాజెక్ట్ కాదు

### గతంలోనే దీనిపై బిజెపి స్పష్టత ఇచ్చింది

### నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నివేదిక కూడా తెలిపింది

### కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్,జూన్16సమయజ్యోతి: కాళేశ్వరం ప్రాజెక్ట్ రాష్ట్రానికి ఉపయోగం కన్నా నష్టం ఎక్కువగా కలిగించిందని, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలంగాణలోని పాలక పార్టీలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. దీనిపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఈ మేరకు నివేదిక ఇచ్చిందని వెల్లడించారు. ఈ ప్రాజెక్ట్ ఫీజిబిలిటీ లేనిదిగా బీజేపీ గతంలోనే చెప్పిందని, ఇప్పుడు కూడా సీబీఐ విచారణ కోరుతున్నామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు సీబీఐ విచారణపై మొహం మార్చుకుందని వ్యాఖ్యానించారు. అలాగే బీసీ గణనపై మాట్లాడుతూ, దేశ స్వాతంత్రం తర్వాత తొలిసారి బీసీ జనాభా సేకరణ జరుగుతోందని పేర్కొన్నారు. జనగణనలో వ్యక్తిగత సమాచారం గోప్యంగా ఉంటుందని స్పష్టం చేశారు. మోదీ 11 ఏళ్ల పాలనపై బీజేపీ చేపట్టిన కార్యక్రమాలకు ప్రజలు విశేషంగా స్పందిస్తున్నారని తెలిపారు. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలపై రాష్ట్ర ప్రభుత్వం సమయం తీసుకుంటోందని చెప్పారు. ఇప్పటికే ఎన్నికలు ఆలస్యం అయ్యాయని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికలు ప్రజాస్వామ్య స్ఫూర్తితో జరగాలే కానీ తూతూ మంత్రంగా కాకూడదని హితవు పలికారు. అన్ని స్థానాల్లో బీజేపీ స్వతంత్రంగా పోటీ చేస్తుందని చెప్పారు. తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై హైకోర్టులో బీజేపీ పిటిషన్ వేసిందని, అది పెండింగ్‌లో ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం సీబీఐకి కేసు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. తమ ఫోన్లను ట్యాప్ చేశారన్నది హైకోర్టుకు ఇచ్చిన ప్రభుత్వ నివేదికలో కూడా ఉందని వెల్లడించారు. అలాగే గోదావరి జలాల విషయంపై



రాష్ట్రాల మధ్య సంప్రదింపులు జరిపి పరిష్కారం వెతుకుతామని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. రెండు ప్రభుత్వాలు కలిసి చర్చించుకోవాలన్నది ఆయన అభిప్రాయం. రెండు రాష్ట్రాల ప్రజలు 'మనవారే' అనే భావనతో కలిసి పనిచేయాలన్నారు. కేసీఆర్ గతంలో 'బేసిన్లు లేవు, భేషజాలు లేవు' అని అన్నారని, ఇప్పుడు మాత్రం ఆయనే మౌనంగా ఉన్నారని విమర్శించారు. మూడు టీఎంసీలు పోతున్నా, కేసీఆర్ తన ఫార్మ్‌హౌస్‌లో నిద్రిస్తున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి డ్రామాలు ఆడుతున్నాయని, ప్రజలు ఈ రెండు పార్టీలను తిరస్కరించారని అన్నారు. ఇక కేసీఆర్ ప్రభుత్వం గతంలో మెడికల్ కాలేజీల కోసం దరఖాస్తు చేయలేదని, మౌలిక వసతుల లోపం కారణంగా కేంద్ర ప్రభుత్వం తిరస్కరించిందని కిషన్ రెడ్డి తెలిపారు. కొత్త ప్రభుత్వంపైనా ఇదే పరిస్థితి కొనసాగుతోందని విమర్శించారు. ఇక తాజాగా రాజాసింగ్ చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ.. ఆయన పార్టీ కార్యకర్త. పార్టీ కోసం త్యాగాలు చేసిన వ్యక్తి అని పేర్కొన్నారు. అయినా, ఆయన చెప్పిన మాటలపై పార్టీ లోపల చర్చిస్తామని చెప్పారు. చివరిగా హింస ద్వారా మార్పు రాదని, ఆయుధాలను వదిలి పెట్టి శాంతి మార్గాన్ని అనుసరించాలని మావోలను కోరారు. ప్రజాస్వామ్యంలో మార్పు హింసతో కాదు, చర్చతో సాధ్యమవుతుందని అన్నారు.

# అంగన్వాడీ కేంద్రానికి సొంత భవనం లేక కొరవడిన -మౌలిక వసతులు

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

బాల్కొండ మండల కేంద్రంలో ఒకటవ వార్డులో అంగన్వాడీ కేంద్రానికి సొంత భవనం లేక అసౌకర్యము వెంటాడుతున్నది. దీంతో చిన్నారులకు మౌలిక వసతులు లేక ఇబ్బందులకు గురవుతున్నారు. దీని ప్రభావముతో చిన్నారుల హాజరు శాతం పెరగడం లేదని అంగన్వాడీ టీచర్ ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై సంబంధిత అధికారులు స్పందించి పక్కా భవనము ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని చిన్నారుల తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు.



# గల్ఫ్ లో తప్పిపోయిన గట్టు నాగార్జున్

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి ఆర్మూర్ టౌన్**

బతుకుదెరువు కోసం దుబాయ్ కి వెళ్లిన ఆర్మూర్ మండలం చేపూర్ గ్రామ వాసి బట్టు నాగార్జున మానసిక పరిస్థితి దెబ్బతిని అక్కడ తప్పిపోయినట్లుగా సమాచారం తెలిసి, బాధిత కుటుంబీకులు, నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆశ్రయించారు. నాగార్జున గురించి సమాచారం సేకరిస్తామని ఆచూకీ తెలుసుకుంటామని స్వగ్రామానికి రప్పిస్తామని ముఖ్యమంత్రి తెలిపినట్లు వినయ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు సినీ రెడ్డి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన మానాల, తాహెర్ బిన్

**సమయజ్యోతి న్యూస్ నిజామాబాద్ బ్యూరో**

నిజామాబాద్ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన టీ.వినయ్ కృష్ణ రెడ్డిని కలెక్టరేట్ లో సోమవారం రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సన్మానించారు. వీరితో పాటు, రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ ప్రధాన కార్యదర్శి వేణు రాజ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శేఖర్, సిరికొండ మండల కాంగ్రెస్ అధ్యక్షులు రవి, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గంగారెడ్డి, కౌశిక్ పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

## - కలెక్టర్ అభిలాష అభినవ్

**సమయజ్యోతి న్యూస్ నిర్మల్ బ్యూరో జూన్ 16.**

ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి, వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ నిర్మల్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్మల్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును పూర్తిగా పరిశీలించి, క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. ఇప్పటివరకు శాఖల వారీగా పెండింగ్ లో ఉన్న దరఖాస్తుల స్థితిపై శాఖల వారీగా సమీక్షించారు. అలాగే వానకాలం నేపథ్యంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో శానిటేషన్ చర్యల అమలులో ఎటువంటి నిర్లక్ష్యం జరగకూడదన్నారు. రైతులకు విత్తనాలు, ఎరువుల సరఫరాలో ఆటంకాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల



సంక్షేమం దృష్టిలో పెట్టుకుని అన్ని శాఖలూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీవో రత్న కళ్యాణి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# డా. చంద్రిక కసావర్‌కు సుమన్ టీవీ అవార్డు

**సమయజ్యోతి న్యూస్, నిర్మల్ బ్యూరో, జూన్ 16.**

నిర్మల్‌కు చెందిన ప్రముఖ గైనకాలజిస్ట్ మరియు సంతానోత్పత్తి నిపుణురాలు డాక్టర్ చంద్రిక కసావర్ అందించిన సేవలను గుర్తించి, సుమన్ టీవీ యాజమాన్యం ఆమెను రాష్ట్ర స్థాయి అవార్డుతో సత్కరించింది. హైదరాబాద్‌లోని హెచ్ఐసిసి సిటీ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో, విశిష్ట సేవలు అందించిన వైద్యులను సుమన్ టీవీ యాజమాన్యం అవార్డులతో సత్కరించింది.

నిర్మల్‌లోని దేవిబాయి హాస్పిటల్‌లో సంతానోత్పత్తి నిపుణురాలుగా, డాక్టర్ చంద్రిక కసావర్ తన చికిత్స ద్వారా అనేక మంది పిల్లలు లేని జంటలకు పిల్లలు పుట్టడానికి సహాయం చేస్తున్నారు.

అదేవిధంగా, ఆమె సుదూర ప్రాంతాల నుండి చాలా మందికి సలహాలు మరియు సూచనలు ఇస్తోంది మరియు పిల్లలు లేని వారికి ఆన్‌లైన్ కన్సల్టెన్సీని అందిస్తోంది.




# అంతర్జాతీయ యోగా దినోత్సవం పోస్టర్లు ఆవిష్కరణ

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి నిజాంబాద్ బ్యూరో**

11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని రూపొందించిన గోడ ప్రతులు, కరపత్రాలను కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి సోమవారం ఆవిష్కరించారు. ఈ నెల 21న ఉదయం 6.55 గంటల నుండి 8.30 గంటల వరకు జిల్లా కేంద్రంలోని ఆర్మూర్ రోడ్డులో గల శ్రీరామ గార్డెన్స్ లో సామూహిక యోగ సాధన ప్రదర్శన ఉంటుందని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని యువజన సంఘాలు, మహిళా మండళ్లు, విద్యార్థులు, వ్యాయామ ఉపాధ్యాయులు, ఉద్యోగులు, వ్యాపారస్థులు, క్రీడాకారులు, అన్ని వర్గాల వారు సామూహిక యోగ సాధనలో పాల్గొని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. జిల్లా ఆయుష్ విభాగం నోడల్ అధికారి డాక్టర్ జె. గంగాదాసు, వైద్యులు తిరుపతి, వెంకటేష్, డీపీఎం వందన, ఫార్మసిస్ట్ ఎన్.పురుషోత్తం, భిక్షపతి, సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



సమయజ్యోతి
తెలుగు దినపత్రిక


## సంపాదకీయం

# ఇరాన్ యుద్ధంతో చమురు ధరలపై ప్రభావం

ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య మొదలైన యుద్ధం తీవ్ర రూపం దాలుస్తుండటంతో చమురు ధరలకు రెక్కలొచ్చాయి. ఇక ఈ పోరు ఇతర గల్ఫ్ దేశాలకు కూడా వ్యాపిస్తే మాత్రం ప్రపంచ ఇంధనానికి జీవనాడి లాంటి హార్మూజ్ జలసంధి మూతపడే ప్రమాదం ఉంది. కేవలం కొన్ని కిలోమీటర్ల వెడల్పున్న ఈ ప్రదేశం నుంచి ప్రపంచం వాడే చమురులో ఐదో వంతు రవాణా అవుతుందంటే దాని ప్రాముఖ్యత అర్థం చేసుకోవచ్చు. అరేబియా సముద్రంలో ఒమన్‌కు చెందిన ముసాండం ద్వీపకల్పం-ఇరాన్ మధ్య ఉన్న అత్యంత ఇరుకైన జలసంధి ఇది. దీనిలో ఓ చోట అత్యంత ఇరుకుగా కేవలం 33 కిలోమీటర్లు మాత్రమే ఉంటుంది. ఇరు దేశాలు ఇందులో అత్యధిక భాగం తమదే అని చెబుతున్నాయి. దీనిలో రెండు షిప్పింగ్ లేన్లు ఉన్నాయి.ఇందులో వెరీలార్జ్ క్రూడ్ క్యారియర్లు సులువుగా ప్రయాణించగలుగుతాయి. దీనిలో ఒమన్ తీరం నుంచి నౌకలు పర్షియన్ గల్ఫ్‌లోకి ప్రవేశిస్తాయి. చమురును నింపుకొని ఇరాన్ సమీపం నుంచి హార్మూజ్‌ను దాటి బయటకు వస్తాయి. పశ్చిమాసియాలో ఈ యుద్ధం వల్ల ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య సంక్షోభం కారణంగా ప్రపంచ వ్యాప్తంగా ముడి చమురు ధరలు పెరుగు తున్నాయి. ఈ ప్రభావం భారత చమురు మార్కెట్‌తో పాటు గ్యాస్ కంపెనీలపై ఆర్థికంగా ఒత్తిడి పడే అవకాశం ఉన్నది. ఐసీఐ సెక్యూరిటీస్ నివేదిక ప్రకారం.. ముడి చమురు ధర ప్రస్తుతం బ్యారెల్‌కు 73 డాలర్ల నుంచి 74 డాలర్ల వరకు ఉన్నది. అయినప్పటికీ.. చమురు మార్కెట్ కంపెనీల ఆదాయంపై ప్రభావితమవుతున్నది. అదే సమయంలో అప్‌స్ట్రీమ్ కంపెనీల ఆదాయం పెరిగే అవకాశాలు కనిపిస్తున్నది. అప్‌స్ట్రీమ్ కంపెనీలు చమురు, గ్యాస్ పరిశ్రమ ప్రారంభ భాగంలో పని చేస్తుంటాయి. భూమి నుంచి చమురు, గ్యాస్‌ను వెలికితీసే ప్రక్రియ. ఇది గ్యాస్ కంపెనీలపై కూడా ప్రతికూల ప్రభావాన్ని చూపే అవకాశాలున్నాయి. ఎల్ఎన్‌జీ ముడి చమురుకు సంబంధించింది. ముడి చమురు ధర పెరిగితే.. ఎల్ఎన్‌జీ ధర సైతం పెరుగు తుంది. చమురు ధరల్లో ఈ పెరుగుదల ఇప్పటికీ 2025 ఆర్థిక సంవత్సరంలో జరిగిన పెరుగుదల కంటే తక్కువగా ఉందని పేర్కొంది. ప్రస్తుత పెరుగుదల గత నాలుగు సంవత్సరాల సగటు కంటే చాలా తక్కువగా ఉన్నది. ప్రస్తుతం, బ్రెంట్ ముడి చమురు ధర బ్యారెల్‌కు దాదాపు 75 డాలర్లుగా ఉన్నది. ఇది 2026 ఆర్థిక సంవత్సరానికి విశ్లేషకుల అంచనా 68 డాలర్ల కంటే కంటే దాదాపు 6-7 డాలర్లు ఎక్కువ. అయినప్పటికీ, ముడి చమురు ధరలు 2022-25 సగటు కంటే 9డాలర్లు తక్కువగా.. 25 ఆర్థిక సంవత్సరం సగటు కంటే 4డాలర్లు తక్కువగా ఉన్నది. డిమాండ్ లేకపోవడం మార్కెట్‌ను ఆధిపత్యం చేస్తుంది. అయితే, ఇంధన కంపెనీ స్టాక్స్ హెచ్చుతగ్గులను చూస్తున్నాయి. ఇది ప్రపంచ అనిశ్చితుల మధ్య మార్కెట్ ఆందోళనలను ప్రతిబింబిస్తున్నది. దీని వెనుక కారణం హార్మూజ్ జలసంధిలో తీవ్రమవుతున్న సంక్షోభం కారణం. హార్మూజ్ జలసంధి ప్రపంచంలోని కీలకమైన సముద్ర మార్గాల్లో ఒకటి. ఎందుకంటే ఇది పర్షియన్ గల్ఫ్, ఒమన్ గల్ఫ్‌ను కలుపుతుంది. ప్రపంచంలోని చమురు రవాణాలో ఎక్కువ భాగం ఈ మార్గం గుండా వెళుతుంది. భారతదేశం చమురు దిగుమతుల్లో మూడింట రెండు వంతుల కంటే ఎక్కువ, ఎల్ఎన్‌జీ దిగుమతుల్లో సగానికిపైగా హార్మూజ్ జలసంధి గుండా వెళతాయి. ఈ మార్గంలో ఏదైనా ఆటంకాలు ఎదురైతే.. భారత్ ఇతర వనరులు, మార్గాల కోసం వెతకాల్సిన అవసరం ఏర్పడుతుంది. భారత్ అవసరాలకు వాడే చమురులో 40 శాతం ఈ మార్గం నుంచే రవాణా అవుతోంది. ఇరాక్, సౌదీ, యూఏఈ, కువైట్, ఖతార్ నుంచి మనం దిగుమతి చేసుకొంటున్నాం. మన దేశం వినియోగించే ఇంధనంలో 90 శాతం వివిధ మార్కెట్ల నుంచి దిగుమతి చేసుకొంటున్నాం. ఈ క్రమంలో హార్మూజ్ జలసంధి మూసుకుపోతే.. ప్రత్యామ్నాయ మార్గాలు వెతుక్కోవడంతోపాటు.. రవాణా, బీమా ఖర్చులు గణనీయంగా పెరుగుతాయి. దీంతో దేశీయంగా పెట్రోల్, డీజిల్, ఎల్ఎన్‌జీ ధరలకు రెక్కలు రావడం ఖాయం. దీంతో భారత ప్రభుత్వ రంగంలోని చమురు సంస్థల ఆర్థిక పరిస్థితి మళ్లీ దారుణంగా మారుతుంది. ఈ నేపథ్యంలో జూన్ 13న కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్‌దీప్‌సింగ్ పురి మాట్లాడుతూ దేశీయ అవసరాలకు సరిపడా చమురు సరఫరా అవుతుందని భరోసా ఇచ్చారు. ఇప్పటికే వివిధ దేశాలతో మనకు ఉన్న చమురు ఒప్పందాలకు తోడు.. మనకు ఉన్న వ్యూహాత్మక నిల్వలు 74 రోజులకు సరిపోతాయి. ఇరాన్ ఎన్నడూ హార్మూజ్ జలసంధిని మూయలేదు. వాస్తవానికి టెహ్రాన్ ఉత్పత్తి చేసే చమురులో 80శాతం చైనా కొనుగోలు చేస్తుంది. ఈ నేపథ్యంలో హార్మూజ్‌ను మూస్తే.. దాని ఆర్థిక వ్యవస్థ మరింత దిగజారుతుంది. గతంలో ఇరాన్-ఇరాక్ యుద్ధం సమయంలో కూడా ఈ జలసంధి తెరిచే ఉంది. 1973లో ఈజిప్ట్-ఇజ్రాయెల్ యుద్ధం నేపథ్యంలో పశ్చిమదేశాలపై నాడు సౌదీ అరేబియా, దాని మద్దతుదారులు చమురు వ్యాపారం నిలిపేశారు. కాకపోతే ఇప్పుడు అలాంటి నిర్ణయాలు పెద్దగా ప్రభావం చూపకపోవచ్చు. కొంతకాలం కిందట వరకు అమెరికా అత్యధికంగా ఇంధనం దిగుమతి చేసుకొనేది.. ఇప్పుడు అది కూడా భారీ ఎత్తున చమురును ఎగుమతి చేస్తోంది. ఈ మార్గం నుంచి నిత్యం 2 కోట్ల పీపాల చమురు వివిధ దేశాలకు వెళు తుంది. ఇది మొత్తం ప్రపంచం వినియోగించే దానిలో ఐదో వంతుకు సమానం. సౌదీ, ఇరాన్, యూఏఈ, కువైట్, ఇరాక్‌ల నుంచి ఎగుమతి అవుతోంది. ఇక లిక్విఫైడ్ నేచురల్ గ్యాస్ రవాణాకు కూడా అత్యంత కీలకం. మూడింట ఒక వంతు ఎల్ఎన్‌జీ కూడా ఇక్కడి నుంచే వివిధ దేశాలకు చేరుతుంది. దీనిలో అత్యధికం ఖతార్ ఎగుమతి చేస్తుంది. ఈ జలసంధిలో ఏర్పడే ఏ అంతరాయమైనా ప్రపంచ వాణిజ్యాన్ని గజగజలాడిస్తుంది. దీన్ని గుర్తించిన అమెరికా బహ్రెయిన్‌లో తన ఫిఫ్త్ ఫ్లీట్ స్థావరాన్ని ఏర్పాటు చేసుకొంది. ఇక ఈ మార్గం నుంచి వచ్చే చమురు, ఎల్ఎన్‌జీ అత్యధికంగా భారత్, చైనా, దక్షిణ కొరియా, జపాన్ దేశాలకు ఎగుమతి అవుతోంది. 1980-88 వరకు జరిగిన ఇరాన్-ఇరాక్ యుద్ధం ప్రభావం జలసంధిపై పడింది. నాడు ఇరు దేశాలు పరస్పర ఎగుమతులను దెబ్బతీసేందుకు.. ట్యాంకర్లపై దాడులు చేసుకొన్నాయి. దీనిని ట్యాంకర్ వార్ అని కూడా అంటారు. ఆ సమయంలో వివిధ దేశాల పతాకాలపై ప్రయాణించిన దాదాపు 450కు పైగా నౌకలపై ఇరు దేశాలు దాడులు చేశాయి. తాజా యుద్ధం వల్ల ఈ జలసంధి మూసేస్తే పరిస్థితి దారుణంగా ఉండనుంది. ప్రధానంగా భారత్‌పై తీవ్ర ప్రభావం పడనుంది.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో శుభ్రతకు

# పెద్ద పీట వేయాలి




సమయజ్యోతి ప్రత్యేకం

ఇటీవలి కాలంలో అపరిశుభ్రతకు నిలయాలుగా మారుతున్న కొన్ని ప్రభుత్వ ఆసుపత్రులు!మన రాష్ట్ర ప్రభుత్వము ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధి పట్ల ఎంతో శ్రద్ధాశక్తులు కనబరుస్తూ అక్కడి పరిసరాల పరిశుభ్రతను,మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు తగిన బడ్జెట్ ఏర్పాటు చేసి ఎన్నో చర్యలు తీసుకుంటున్నప్పటికి ప్రభుత్వ అసువత్రిలోని కొంతమంది సిబ్బంది నిర్లక్ష్య వైఖరి మూలాన అక్కడి రోగుల వార్డులు ఎలుకలకు,దోమలకు,పాములకు, విష సర్పాలకు నిలయాలుగా మారుతూ అక్కడికి వైద్య నిమిత్తమై వస్తున్న రోగులకు ప్రభుత్వ ఆసుపత్రుల్లోని వార్డులు ఓక నరకకూపంగా మారుతుండటం కడు శోచనీయం.' వైద్యో నారాయణో హరి ' అంటారు కదా,ప్రయివేటు వైద్యశాలల్లో చికిత్స శక్తికి మించిన పని కావడంతో బీద,బిక్కి,నిరుపేదలు తప్పనిసరి పరిస్థితుల్లో వైద్యం చేయించుకునే నిమిత్తమై ప్రభుత్వ ఆసుపత్రులకు నిత్యం ఎంతో దూర ప్రాంతాల నుంచి వందలాది మంది వస్తూ వుంటారు. మరీ వారికి లక్షలాది రూపాయలు జీతాలు తీసుకుంటున్న డాక్టర్లు,వేలాది రూపాయల జీతాలు తీసుకుంటున్న దిగువ స్థాయి ఆరోగ్య సిబ్బంది వంటివారు తమ వృత్తికి తగిన న్యాయం చేస్తూ రోగుల వార్డులు పరిశు భ్రంగా ఉండేలా తగు జాగ్రత్తలు తీసుకునే గురుతర బాధ్యత ముమ్మాటికీ వారి భుజస్కందాలపై వుంది.ఇందులో భాగంగా అక్కడి బాత్రూంలలో గాని,వార్డులలో గాని ఎక్కడైనా పెద్ద పెద్ద రంధ్రాలు వుంటే తక్షణమే వాటిని పూడ్చివేయడంతో పాటు అక్కడి బండ సట్టం మరీ పాతపడిపోయి చీలికలు వచ్చి వుంటే తక్షణమే వాటి మరమ్మత్తులపై దృష్టి పెట్టాలి.అప్పుడే అక్కడి వార్డులలో పాములు, ఎలుకలు,దోమలు వంటివి చొరబడకుండా రోగులు గినరక్షణలోఉండగలుగుతారు.ఎందుకంటే అక్కడికి వచ్చే రోగులు ఎంతో అపాయకరమైన పరిస్థితుల్లో,ఆందోళనతో ప్రభుత్వ ఆసుపత్రులకు వస్తూ వుంటారు.అలాంటి రోగులు వారి తరపున సహాయకారిగా ఉండేందుకు వచ్చే వారి కుటుంబసభ్యులకు తగిన సౌకర్యాలు కనీసం ఒక మోస్తారులో నైనా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వ ఆసుపత్రులలోని సిబ్బంది పై ఎంతైనా వుంది.ఏదిఏమైనా ప్రభుత్వ వైద్యశాలలు అనేవి సామాన్యులకు,నిరుపేదలకు ఓక దేవాలయాల వంటివి కాబట్టి అక్కడికి విచ్చేసే రోగుల పట్ల భగవంతుడు భక్తులకు అనుగ్రహమిచ్చినట్లు,అక్కడి డాక్టర్లు,మిగతా ఆరోగ్య సిబ్బంది వారి పట్ల ఎంతో మానురాగాలతో,అప్యాయతతో నడుచుకొని,వారు చేరిన వార్డులలో ఎలాంటి అపరిశుభ్రత వాతావరణం లేకుండా యుద్ధ ప్రాతిపదికన తగు జాగ్రత్తలు తీసుకోవాలి.ఏమైనా ' ఆరోగ్యమే మహాభాగ్యం ' అంటారే అలా ఆనారోగ్యంపాలైన తమ ఆరోగ్యాన్ని మెరుగుపరచుకునేందుకు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలకు వచ్చే నిరుపేద రోగుల పట్ల కాస్త కనికరం చూపి అక్కడి పరిసరాలలో దుమ్ము,దూళి పేరుకుపోకుండా,విష పురుగులు,తేళ్లు వంటివి సంచరించకుండా అత్యంత అప్రమత్తత తో వ్యవహారించాల్సిన తక్షణ కర్తవ్యం,బాధ్యత ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది పై ఎంతైనా వుంది.నిరుపేద రోగులకు ప్రభుత్వ ఆసుపత్రులు అనేవి తమ ప్రాణాలు నిలబెట్టే ఓక రక్షణ కవచంలా ఉండాలి కాని, భయభ్రాంతులు కలిగించేలా చెత్త,చెదారం తో, అపరిశుభ్రతకు కేర్ ఆఫ్ అడ్రస్ గా ఎలాంటి పరిస్థితుల్లో మారకూడదు.ఇలా అపరిశుభ్రతకు నిలయాలుగా దురదృష్టవశాత్తు మన ప్రభుత్వ ఆసుపత్రులు మారితే పేద,నిరుపేద రోగులకు వచ్చిన జబ్బు మాట దేవుడెరుగు లేని కొత్త జబ్బులు కొని తెచ్చుకున్న వారవుతారు.కాబట్టి ప్రభుత్వ దవఖాన రోగులకు వచ్చిన చికిత్సకు మెరుగైన వైద్యం చేసి వారి జబ్బు నయం అయ్యేలా చూడాలి కానీ వారికి సకాలంలో వైద్యం అందించకుండా వారికి వచ్చిన జబ్బు మరింత ముదిరిపోయేలా,వారిని మరింతగా శిక్షించేలా బాధపెట్టేలా వైద్యం ఉండకూడదు.అంటే ' కొండ నాలుక కు మందు వేస్తే వున్న నాలుక ఊడి పోయిందంట ' అలాంటి దారుణ పరిస్థితులు పేద,నిరుపేద రోగులకు తలెత్తకుండా ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సిబ్బంది వారు తగు జాగ్రత్తలు తీసుకోని లక్షలాది రూపాయల జీతం తీసుకుంటున్న తమ పవిత్ర వైద్య వృత్తికి తగు న్యాయం చేకూర్చాల్సిన కనీస బాధ్యత వారి భుజస్కంధాలపై ఎంతైనా ఉంది.

**కామిడి సతీష్ రెడ్డి ,సామాజిక విశ్లేషకుడు,భూపాల్ పల్లి జిల్లా!**

# కగారి పేరిట అమాయక బిడ్డల హత్య

### - గుంటి వేణు

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

అనేక రకాల వనరులను ఆదాని అంబానీ లకు దోచిపెట్టడానికే, అడ్డు తొలగించడానికి ఛత్తీస్ గడ్ రాష్ట్రం లో కగారి పేరిట వేలాదిమంది అమాయక ఆదివాసి బిడ్డలను హత్య చేస్తున్నారని, బిజెపి కేంద్ర ప్రభుత్వం 2 లక్షల 50 వేల కోట్ల బడ్జెట్ కేటాయిస్తే దేశంలో ఉపాధి హామీ చట్టం కింద పది లక్షల మంది ఉపాధి హామీ కార్మికులకు న్యాయం జరుగుతుందని, దీన్ని 80 వేల కోట్లతో సరిపుచ్చడం సరికాదని రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలము పోతుగల్ గ్రామంలో సిపిఐ కార్యదర్శి గుంటి వేణు పేర్కొన్నారు. మండల కార్యదర్శిగా పెరుగు రాజు, మండల సహాయ కార్యదర్శిగా అన్నవేని బూదన్న, ఏడుగురితో మండల కమిటీ ఎన్నిక జరిగిందని వెల్లడించారు.



# న్యాయ పరిపాలనలో

## షెడ్యూల్డ్ కులముల లా-పట్టబద్ధులనకు శిక్షణ

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

న్యాయ పరిపాలనలో 3 సం.ల శిక్షణ పొందుటకు గాను 2025-26 సంవత్సరములో షెడ్యూల్డ్ కులముల లా-పట్టబద్ధులను ఎంపిక చేయుట కొరకు పూర్వపు కరీంనగర్ జిల్లాలోని కరీంనగర్, రాజన్న సిరిసిల్లా, పెద్దపల్లి, జగిత్యాల ప్రస్తుత జిల్లాల నివాసులైన షెడ్యూల్డ్ కులములకు చెందిన అర్హత గల లా-పట్టబద్ధుల నుండి దరఖాస్తులు ఈనెల పది నుండి జూలై 31 వరకు వరకు ఆన్ లైన్లో (ఇ-పాస్ వెబ్ సైట్) website https://telanganaepass.cgg.gov.in%లో ధరఖాస్తు చేసుకోగలరని రాజన్న సిరిసిల్ల జిల్లా జిల్లా షెడ్యూల్ కులాల అధికారి బి రాజా మనోహర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణకు ఎంపికైన లా-పట్టబద్ధులకు నెలకు ఒక్కరికి రూ.లు 3000/- స్టైపండ్, పుస్తకములు మరియు ఫర్నీచర్ కొరకు రూ.లు 50,000/- మంజూరు చేయబడును..10-08-2025న ఎంపీగా జరుగుతుంది. నిబంధనలు: సం. ఆదాయం రెండు లక్షలకు మించరాదు. సర్టిఫికేట్, ఆదాయము సర్టిఫికేట్, గ్రాడ్యులేషన్ సర్టిఫికేట్, బార్ కౌన్సిల్ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, ఆదార్ కార్డ్, బ్యాంక్ అకౌంట్ పాస్ బుక్ జిరాక్స్ కాపి జత చేయాలి. వివరాలకు నేరుగా సంప్రదించాలి.

# జర్నలిస్టులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి

## - ప్రశ్నించే గొంతును నొక్కడం సరికాదు ప్రెస్ క్లబ్ జిల్లా ఉపాధ్యక్షులు కనుక సంజీవ్

**సమయజ్యోతి మల్లాపూర్ జూన్ 16**

జనంసాక్షి ఎడిటర్ రహమాన్ పై అక్రమంగా పెట్టిన కేసును వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ జగిత్యాల జిల్లా మల్లాపూర్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో తహసిల్దార్ రమేష్ గౌడ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ జిల్లా ఉపాధ్యక్షులు కనుక సంజీవ్, మల్లాపూర్ ప్రెస్ క్లబ్ 143 అధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లా రాజోలు మండలం పెద్ద ధన్వాడ గ్రామంలో ఏర్పాటు చేస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా గ్రామ రైతులు నిరసన వ్యక్తం చేశారు. దీంతో ఇరు వర్గాల మధ్య జరిగిన ఘటనతో ఏటువంటి సంబంధంలేని జనంసాక్షి ఎడిటర్ రహమాన్ పై అక్రమంగా కేసులు పెట్టారన్నారు.

# ప్రజావాణికి 123 ఫిర్యాదులు

## అర్జీలను సత్వరమే పరిష్కరించాలి -కలెక్టర్

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి నిజాంబాద్ బ్యూరో

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 123 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీపీఓ శ్రీనివాస్, ఏసీపీ శ్రీనివాస్ లకు అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# నేత్రపర్వంగా సాయిబాబా దేవాలయ వార్షికోత్సవం

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం గూడూరులో సాయి సంస్థాన్ ట్రస్ట్ చైర్మన్ చీటీ బాలకిషన్ రావు సువర్ణ దంపతుల ఆధ్వర్యంలో శ్రీ సాయి బాబా దేవాలయ వార్షికోత్సవ కార్యక్రమాలను నేత్రపర్వంగా నిర్వహించారు. వేద పండితులు గొల్లపల్లి రఘురామ శర్మ, శాస్త్రుల మెట్టు రామ శర్మ, అర్చకులు మెట్టు రాజేందర్ శర్మ నేతృత్వంలో సాయిబాబాకు నిత్య పూజలతో పాటు హెూమము, దేవతామూర్తులకు ప్రత్యేక అభిషేకాలు ధూప దీప నైవేద్య సమర్పణ లఘుహారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ నిర్వహకులు భక్తులకు తీర్థ ప్రసాద వితరణతో పాటు అన్నదానం చేశారు.



# జిల్లా జడ్జిని కలిసిన కలెక్టర్

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి నిజామాబాద్ బ్యూరో

నిజామాబాద్ జిల్లా పాలనాధికారిగా ఇటీవలే బాధ్యతలు చేపట్టిన కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సోమవారం జిల్లా న్యాయమూర్తి జీ.వీ.ఎన్.భరతలక్ష్మిని మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా న్యాయస్థానాల సముదాయ భవనంలోని జిల్లా జడ్జి ఛాంబర్లో ఆమెకు పూల మొక్కను అందించారు. జిల్లా స్థితిగతులపై, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలపై ఇరువురు కొద్దిసేపు చర్చించారు.



# స్కిల్ డెవలప్మెంట్ సమావేశం పాల్గొన్న ప్రముఖులు

సమయజ్యోతి న్యూస్ హైదరాబాద్ బ్యూరో

హైదరాబాదులోని నిజాం కాలేజ్ గ్రౌండ్ లో సోమవారం స్కిల్ డెవలప్ మెంట్ సమావేశం జరిగింది. దీనిలో కేంద్ర స్కిల్ డెవలప్ మెంట్, విద్యాశాఖల సహాయ మంత్రి జయంత్ చౌదరి రాష్ట్ర ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎంపి ఆర్.కృష్ణయ్య, ఎమ్మెల్సీ చిన్నమలై అంజిరెడ్డితో కలిసి ఎండీసీ చైర్మన్ ఈరవత్రి అనిల్ పాల్గొన్నారు.



# రైతు ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు జమ

## -సీఎం రేవంత్ రెడ్డి

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

వ్యవసాయ యోగ్యమైన భూములకు నేటి నుంచే రైతు భరోసా డబ్బులను రైతు ఖాతాల్లో జమ చేస్తున్నట్లుగా సీఎం రేవంత్ రెడ్డి సోమవారము రైతు వేదికల వీడియో కాన్ఫరెన్స్ లను వర్చువల్ గా ప్రారంభిస్తూ మాట్లాడారు. దీంతో రైతులు ఆనందోత్సాహాన్ని వ్యక్తపరిచారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్, నామాపూర్, రైతు వేదికలో రైతులు ఆసక్తిగా పాల్గొని అధ్యంతం తిలకించారు. కార్యక్రమంలో ఎంపీడీవో బిర్ల బీరయ్య, ఏఓ దుర్గరాజు, విఈఓ లు నరేష్, సౌమ్య, అఖిల, రేవతి, అనూష, మండల రైతు సోదరులు పాల్గొన్నారు.



# ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షుని కలిసిన మౌనిష్ సైన్యం

సమయజ్యోతి న్యూస్ ప్రతినిది ఆదిలాబాద్

ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు, ఆదిలాబాద్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మునిగేల నర్సింగ్ ను తన నివాసంలో కలిసి సన్మానం చేసిన ముడుపు మౌనిష్ రెడ్డి, ఈ సందర్భంలో మౌనిష్ రెడ్డి మాట్లాడుతూ మునిగల నర్సింగ్ వంటి సీనియర్ నాయకులను ఆదర్శంగా తీసుకుని సమాజిక సేవ కార్యక్రమాలు చేయాలనీ జిల్లా ప్రజలను వేడుకున్నారు






# కొనసాగుతున భూ భారతి అవగాహణ సదస్సులు

సమయజ్యోతి న్యూస్ జూన్ 16 బజార్ హత్నూర్

బజార్ హత్నూర్ మండలం లోని బాలన్ పూర్ బండ్రైవ్ గ్రామాలలో భూ భారతి అవగాహణ సదస్సు నిర్వహించరు డి టి హీరాలాల్ మాట్లాడుతూ భూ సమస్య పరిష్కారం కోసం చక్కటి అవకాశం ఉంది ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి అని పేర్కొన్నారు భూ సమస్య లకు 45 అప్లికేషన్ వచ్చినవి ఈ కార్యక్రమంలో ఆర్ ఐ నూర్ సింగ్ సంజీవ్ జూనియర్ అసిస్టెంట్ రమేష్ రికార్డు అసిస్టెంట్లు ఆశతాయి గౌతం తదితరులు పాల్గొన్నారు



# పాల సంఘం చైర్మన్ గా పుప్పాల రమేష్

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రం కరీంనగర్ డైరీ చైర్మన్ గా పుప్పల రమేష్ ను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాల సంఘం కార్యదర్శి ఎద్దండి లింగారెడ్డి, సూపర్వైజర్ కనమేని వరప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.



# కరీంనగర్ పి. టి. సి. లో పోలీస్ కానిస్టేబుళ్ల 9 నెలల బేసిక్ ఇండక్షన్ ట్రైనింగ్ ప్రారంభం

**కరీంనగర్, సమయజ్యోతి జూన్ 16:**

గతంలో వెలువడిన పోలీస్ కానిస్టేబుల్ నోటిఫికేషన్లలో ఎంపికై వివిధ కారణాలచే శిక్షణకు వెళ్లలేని 91 మందికి గాను 9 నెలల బేసిక్ ఇండక్షన్ ట్రైనింగ్ స్థానిక కరీంనగర్‌లోని పోలీస్ ట్రైనింగ్ కళాశాలలో సోమవారం నాడు ఘనంగా ప్రారంభమైంది.

ఈ శిక్షణకు ఎంపికైన వారిలో వివిధ విభాగాలకు చెందిన వారు ఉన్నారు: సివిల్ - 25, ఏఆర్ - 11, టీజీఎస్పీ - 52, ఎస్పీఎఫ్ - 01, ఐటీ అండ్ సీ - 02.ఈ కార్యక్రమానికి కరీంనగర్ పోలీస్ కమీషనర్ శ్రీ గౌష్ ఆలం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమానికి విచ్చేసిన పోలీస్ కమీషనర్‌కు పీటీసీ అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం గౌరవ వందనం స్వీకరించిన పోలీస్ కమీషనర్, పీటీసీ ఆవరణలో మొక్కను నాటారు. అనంతరం ఎస్సిటీ పీసీలతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ, దేశంలోనే తెలంగాణ పోలీసులు మొదటి స్థానంలో నిలిచారని గుర్తుచేశారు. పోలీస్ శాఖలో ఎంపికవడం అదృష్టమన్నారు. పోలీసు అనేది కేవలం ఉద్యోగం మాత్రమే కాదని, సమాజానికి సేవ చేసేందుకు లభించిన మంచి అవకాశమని అన్నారు. 9 నెలల పాటు అందించే ఈ శిక్షణను ఎంతో క్రమశిక్షణతో నేర్చుకోవాలని ఆయన సూచించారు. శిక్షణలో నేర్చుకునే అంశాలే రేపు సర్వీసులో ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ శిక్షణలో రెండు సెమిస్టర్లుగా చట్టాలపై అవగాహనతో పాటు ఆయుధాలపై పట్టు సాధించేలా శిక్షణ అందిస్తారని వివరించారు. ముఖ్యంగా పోలీసులు వినియోగిస్తున్న సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, సైబర్ నేరాలను అరికట్టేందుకు తీసుకునే చర్యలపై కూడా శిక్షణ అందిస్తారని, వాటిని సమర్థవంతంగా అందిపుచ్చుకోవాలని పోలీస్ కమీషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ ట్రైనింగ్ కళాశాల ప్రిన్సిపాల్ అడిషనల్ ఎస్పీ శ్రీ ఎం. పిచ్చయ్య, వైస్ ప్రిన్సిపాల్ శ్రీ బి. మోహన్ (డీఎస్పీ), డీఎస్పీలు శ్రీ మల్లికార్జున్, శ్రీ మహేష్ బాబు, శ్రీ శ్రీనివాస్, శ్రీ విజయపాల్ రెడ్డి, శ్రీ గంగాధర్, శ్రీ శివరామయ్య తదితర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# మావోయిస్టు పార్టీతో వెంటనే శాంతి చర్చలు జరపాలి

## ఏజెన్సీలో ఉన్న పోలీసు బలగాలను వెంటనే వెనక్కి రప్పించాలి

**బయ్యారం,సమయజ్యోతి,జూన్ 16.**

ఆదివాసీలపై జరుపుతున్న యుద్ధాన్ని ఆపాలని డిమాండ్ చేస్తూ జూన్ 17న హైదరాబాదులో జరుగు మహాధర్నాను జయప్రదం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చిన న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు. ఆదివాసి ప్రాంతాల్లో ఉన్న అనేక రకాల ఖనీజసంపదను కార్పొరేట్ సంస్థలకు బౌలజాతి కంపెనీలకు అప్పజెప్పటం కోసమే ఆపరేషన్ కగార్ అని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు అన్నారు. వివిధ గ్రామాల్లో గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న సందర్భంగా మాట్లాడుతూ అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులు ఫిఫ్త్ షెడ్యూల్ సిక్స్త్ షెడ్యూల్ లో ఉన్న భూభాగాలు అడవుల పై ఆదివాసులకే హక్కులు ఉన్నాయని రాజ్యాంగం చట్టాలు చెబుతున్నప్పటికీ భారత రాజ్యాంగంలో ఉన్న హక్కులను కాపాడతామని ప్రమాణం చేసిన మోడీ సర్కార్ వాటి అమలును తుంగలో తొక్కి దేశ సంపదను ముఖ్యంగా ఆదివాసి ప్రాంతాల్లో ఉన్న ఖనిజ సంపదను బడా పెట్టుబడిదారులకు సామ్రాజ్యవాదులకు తెగ నమ్మటానికి చట్ట సవరణ లు చేస్తూ ఆదివాసీల హక్కులను హరించి వేస్తూన్నారు.ప్రశ్నిస్తున్న వారిని అడ్డుపడుతున్న ఆదివాసులను అమానుషంగా హత్యలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. కనీస పౌర.ప్రజాస్వామ్య హక్కులను హరించి వేస్తూ 2026 మార్చి చివరి నాటికి నక్సలైట్లను అంతమొందిస్తామని హెచ్చరికలు జారీ చేస్తూ ప్రకటనలు ఇవ్వడం సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉందని అన్నారు. ఈ దేశంలో ఉన్న దోపిడీ.పీడన అణిచివేత పేదరికం అసమానతలు లేని నవ సమాజ స్థాపన కోసం పోరాడుతున్న దేశభక్తులైన నక్సలైట్ల ను వారికి సహకరిస్తున్న ఆదివాసులను అమానుషంగా అంతం చేసే అనాగరిక చర్యలను ప్రజలు ప్రజాస్వామిక వాదులు పౌర ప్రజాస్వామ్య హక్కులను కాపాడే వారందరూ గమనిస్తున్నారని అన్నారు.నక్సలిజాన్ని అంతం చేయడం హిట్లర్ కే సాధ్యం కాలేదని గుర్తు చేసుకోవాలని మోడీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఇప్పటికైనా ఆర్.ఎస్.ఎస్ బిజెపి హిందుత్వ మతోన్మాద మోడీ సర్కార్ ఆపరేషన్ కాగర్ వెంటనే నిలుపుదలచేసి మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని ఆదివాసులపై చేస్తున్న అధర్మ యుద్ధాన్ని ఆపు చేయాలని డిమాండ్ చేస్తూ జూన్ 17న హైదరాబాదులో ఇందిరా పార్క్ వద్ద జరుగు మహాధర్నాను జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ డివిజన్ కమిటీ పార్టీ శ్రేణులకు. ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



# విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసిన యువకులు

**సమయజ్యోతి వలిగొండ మండలం జూన్ 16**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం లోని బీసీ కాలనీ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు లెజెండ్స్ యూట్యూబ్ ఛానల్ యువకులు 5 వేల విలువచేసే పుస్తకాలను సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ , ఉపాధ్యాయులు పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇంత చిన్న వయసులో యువకులు పుస్తకాలు పంపిణీ చేయడం అనేది చాలా సంతోషకరమైన విషయం ఇలాంటివి ముందు ముందు మరిన్ని చేయాలని కోరారు.



# ప్రాథమిక పాఠశాల ఆకస్మిక తనిఖీ ప్రీ స్కూల్ ప్రారంభం- కార్పొరేటర్ సింధూఆదర్శ రెడ్డి

**సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం**

భారతి నగర్ డివిజన్ పరిధి లోని ఎల్ఐజీ కాలనీ లో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ను సోమవారం కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు ఉపాధ్యాయుల హాజరు విద్యార్థుల విద్యా స్థాయి పాఠశాల మౌలిక వసతులను పరిశీలించిన ఆమె ఉపాధ్యాయులతో మాట్లాడి విద్యా విధానం విద్యార్థుల ప్రమాణాలపై సూత్రప్రాయ సమాచారం పొందారు పాఠశాల విద్యార్థుల సంఖ్య పెరిగేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు బడికి రాని విద్యార్థుల వివరాలు తెలుసుకొని వారి తల్లిదండ్రులతో మాట్లాడి పిల్లలను పాఠశాలకు వచ్చేలా చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు అవసరమైన అభివృద్ధి పనుల కోసం తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు వారితో హెడ్ మాస్టర్ శౌరీలు టీచర్ రాజకుమారి ఉన్నారు భారతి నగర్



డివిజన్ పరిధిలోని బిడిఎల్ కాలనీలో నూతన ప్రీ-స్కూల్‌ను కూడా ప్రారంభించిన కార్పొరేటర్ సింధుఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ చిన్నపిల్లల తొలి అడుగులు ఉన్నత విద్యాభ్యాసానికి బలమైన పునాదులని పేర్కొన్నారు సమగ్ర శిక్షణ మౌలిక సదుపాయాలతో నూతనంగా ప్రారంభించిన ఈ ప్రీ-స్కూల్ ద్వారా డివిజన్ లో విద్యార్థులకు లబ్ధి కలుగుతుందని చెప్పారు ఈ కార్యక్రమం లో ప్రీ స్కూల్ యాజమాన్యం సురేష్ ప్రభాకర్ హరికృష్ణ బి ఆర్ ఎస్ వి జిల్లా కోఆర్డినేటర్ కృష్ణకాంత్ సర్కిల్ యూత్ ప్రెసిడెంట్ నరసింహ తదితరులు పాల్గొన్నారు

# రైతులతో నేరుగా మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ను వీక్షించిన రైతులు

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి**

**అమరచింత వనపర్తి జిల్లా.**

అమరచింత మండల పరిధిలోని నాగల్ కడుమూరు, పామిరెడ్డి పల్లె, నందిమల్ల గ్రామాలలోని రైతు వేదికలలో సోమవారం మధ్యాహ్నం మూడు గంటలకు ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ లో రైతులు వీక్షించారు. వారు సూచించిన విధానాలను రైతులు వీక్షించారు. రాష్ట్రవ్యాప్తంగా 1031 రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం చేశారు అందులో భాగంగా మండల పరిధిలో మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు వేదికలలో ఏర్పాటుచేసిన ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ ను రైతులు వీక్షించారు. రైతు భరోసా పంట పెట్టుబడి డబ్బుల ను సీఎం రేవంత్ రెడ్డి బటన్ నొక్కి రైతుల ఖాతాలో జామ చేశారు. సీఎం రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ వర్షాకాలం పంట పెట్టుబడి కింద రైతు భరోసా సహాయం రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి ఏవో అరవింద్, వ్యవసాయ విస్తరణ అధికారులు హరిత, కిషోర్ రెడ్డి, నందిమల్ల రైతు వేదికలో ఏ ఈ ఓ మల్లేష్, పామి రెడ్డి పల్లెలో శివకుమార్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# నష్టపరిహారం చెక్కులు అందజేత

## కూల్చివేతలను పరిశీలించిన కలెక్టర్

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

వేములవాడ పట్టణంలో రోడ్డు విస్తరణలో భూములు కోల్పోతున్న నిర్వాసితులకు సోమవారం చెక్కులు పంపిణీ చేశారు. వేములవాడ తిప్పాపూర్ బ్రిడ్జి నుంచి శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం వరకు రోడ్డు విస్తరణ చేపట్టనున్న సందర్భంగా భూములు కోల్పోతున్న నిర్వాసితులకు రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ లో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, వేములవాడ ఆర్డీవో రాధాబాయి చెక్కులు పంపిణీ చేశారు. ఇప్పటిదాకా వేములవాడలోని 100కి పైగా మందికి చెక్కులు అందజేసినట్లు ఆర్డీవో తెలిపారు. వేములవాడ లోని ఇంకా చాలా మంది నష్టపరిహారం చెక్కులు తీసుకునేందుకు సుముఖంగా ఉన్నట్లు ఆర్డీవో చెప్పారు

### కూల్చివేత పనుల పరిశీలన

వేములవాడలోని తిప్పాపూర్ బ్రిడ్జి నుంచి శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం దాకా చేపడుతున్న కూల్చివేత పనులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సోమవారం పరిశీలించారు.కార్యక్రమంలో వేములవాడ




రెవెన్యూ డివిజన్ అధికారి రాధా బాయి, మున్సిపల్, ఆర్ అండ్ బీ అధికారులు పాల్గొన్నారు.

# అటవీశాఖ అధికారులపై తిరగబడ్డ ఆదివాసీలు

## రొయ్యూరు అటవీ సమీపంలో ఉద్రిక్తత వాతావరణం

**ములుగు జూన్16 సమయజ్యోతి:**

ఆదివాసీలు వేసుకున్న గుడిసెలను కూల్చించేందుకు వచ్చిన అటవీశాఖ అధికారులపై కర్రలు, కత్తులతో ఆదివాసీలు తిరగబడ్డ సంఘటన ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలం రొయ్యూరు సమీపంలోని సోమవారం చోటుచేసుకుంది. రొయ్యూరు గ్రామానికి చెందిన కొంతమంది ఆదివాసులు సమీపంలోని పోడు భూమిలో గత ఏడాది గుడిసెలు వేసుకున్నారు. తరచూ అటవీ శాఖ అధికారులు ఇబ్బంది పెడుతున్నప్పటికి తమకు నివాసానికి గుడిసెలు వేసుకున్నామని చెప్పుకుంటూ వచ్చారు. కాగా, సోమవారం ఉదయం సుమారు 60 నుంచి 80 మంది అటవీశాఖ అధికారులు, ఉద్యోగులు, 20 మంది పోలీసుల సహాయంతో అక్కడికి వెళ్లి గుడిసెలను తొలగించే ప్రయత్నం చేశారు. దీంతో ఆదివాసులు అటవీశాఖ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసి గుడిసెల కూల్చివేతను అడ్డుకున్నారు. జెసిబికి అడ్డుపడ్డారు. కర్రలు, కత్తులతో తిరగబడ్డారు. గుడిసెల కూల్చివేత పాల్పడితే తాము ఆత్మహత్య చేసుకుంటామంటూ ఒకరు పెట్రోల్ మీద పోసుకునే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో ఉద్యోగిపై పెట్రోల్ పడింది. సుమారు రెండు గంటల పాటు అటవీ శాఖ అధికారులు, ఆదివాసీల మధ్య ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంది. విధి లేని పరిస్థితిలో అటవీ శాఖ అధికారులు వెనుదిరిగారు. ఛత్తీస్‌గఢ్ నుంచి ఇక్కడికి వచ్చి అడవిని పోడు చేసుకుంటూ నివాసాలు ఏర్పాటు చేసుకుంటే పట్టించుకోని అటవీశాఖ అధికారులు తాము ఉండేందుకు గుడిసెలు వేసుకుంటే ఇబ్బంది పెడుతున్నారంటూ ఆదివాసులు గొల్లుమంటున్నారు. అటవీశాఖ అధికారుల తీరుపై ఉన్నతాధికారులు స్పందించారని తమకు రక్షణ కల్పించాలని గుడిసెలను కూల్చివేసే ప్రయత్నం చేస్తే తాము ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.



# పబ్‌లపై ఎస్‌వోటీ పోలీసుల దాడులు

## ఇద్దరికి గంజాయి పాజిటివ్

**హైదరాబాద్, జూన్16 సమయజ్యోతి:**

తెలంగాణను డ్రగ్ రహిత రాష్ట్రంగా మార్చడమే లక్ష్యంగా పోలీసులు మెరుపుదాడులు చేస్తున్నారు. తాజాగా కోకాపేట్‌లోని పబ్‌లో అకస్మాత్తుగా తనిఖీలు చేపట్టారు ఎస్వోటీ పోలీసులు. డ్రగ్స్, గంజాయి వాడుతున్నట్లు సమాచారంతో ఎస్‌ఓటీ, నార్సింగి పోలీసులు సంయుక్తంగా పబ్‌లలో దాడులు నిర్వహించారు. కోకాపేటలోని రాబిట్ హెూల్, మై క్యాప్స్, గండిపేటలోని టస్కా పబ్‌లలో సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో అనుమానితులకు డ్రగ్స్ డిటెక్షన్ పరీక్షలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఇద్దరికి గంజాయి పాజిటివ్ అని నిర్ధారణ అయ్యింది. దీంతో నార్సింగ్ పోలీసులు వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇటీవల గచ్చిబౌలిలోని పలు పబ్బులపై కూడా ఎస్‌ఓటీ పోలీసులు దాడులు చేసిన విషయం తెలిసిందే. ఎస్‌ఎల్‌ఎన్ టెర్మినల్ మాల్‌లోని పబ్బుల్లో డ్రగ్స్ తనిఖీలు నిర్వహించారు. క్లబ్ రోగ్, ఫ్రాట్ హౌస్ పబ్‌లో దాడులు జరిపిన ఎస్‌వోటీ పోలీసులు.. డ్రగ్స్ టెస్ట్‌లు నిర్వహించారు. ఈ క్రమంలో మొత్తం నలుగురికి గంజాయి పాజిటివ్ అని నిర్ధారణ అయ్యింది. గంజాయి పాజిటివ్ వచ్చిన వారిలో ఫ్రాట్ హౌస్ పబ్ డీజే ప్లేయర్ శివ కూడా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. అలాగే మాదాపూర్, కొండాపూర్‌లో పలు పబ్‌లపై జరిపిన దాడుల్లోనూ డ్రగ్స్ టెస్టులు నిర్వహించగా.. ఇద్దరికి గంజాయి పాజిటివ్ అని తేలింది. మాదాపూర్ అఖాన్ పబ్‌లో ఒకరికి, కొండాపూర్ ఏ19 పబ్‌లో మరొకరికి గంజాయ్ పాజిటివ్ అని తేలడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఇక.. తెలంగాణను డ్రగ్స్ భూతం పట్టిపీడిస్తోంది. డ్రగ్స్‌తో పట్టుబడితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు ఎప్పటికప్పుడు హెచ్చరికలు చేస్తున్నప్పటికీ యువత మాత్రం డ్రగ్స్ బారి నుంచి బయటకురాని పరిస్థితి. డ్రగ్స్ ఊబిలో చిక్కుకుని విలువైన జీవితాన్ని, భవిష్యత్‌ను అంధకారంలోకి నెట్టేస్తోంది యువత. మరోవైపు విద్యార్థులు, యువతే లక్ష్యంగా డ్రగ్స్ మాఫియా ఈ దందాను నిర్వహిస్తోంది. సామాన్యుల నుంచి సెలబ్రెటీల వరకు కూడా డ్రగ్స్ తీసుకుంటూ పట్టుబడుతున్న సందర్భాలు ఎన్నో. సెలబ్రెటీలను కూడా వదలకుండా పోలీసులు పట్టుకుంటున్నారు. అంతేకాకుండా రెస్టారెంట్లు, పబ్‌లు, హెటల్స్‌లలో తరచూ దాడులు చేస్తూ డ్రగ్స్ మాఫియా ఆగడాలను అరికట్టేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. అయినప్పటికీ ఎక్కడో చోట డ్రగ్స్, గంజాయి సరఫరా కొనసాగుతూనే ఉంది.

# ఈ- ఫార్ములాలో అర్వింద్ కుమార్ కీలకం

## ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి

**హైదరాబాద్,జూన్16సమయజ్యోతి:**

ఫార్ములా ఈ-రేసు కేసులో ఐఏఎస్ అధికారి అరవింద్‌కుమార్ కీలకమైన వ్యక్తి అని, కానీ ఇప్పుడు ఆయన కనిపించట్లేదని ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి చెప్పారు. కేటీఆర్ ఏసీబీ విచారణకు హాజరయ్యే ముందు మీడియాతో మాట్లాడుతూ ఎన్నిసార్లయినా జైలు వెళ్లేందుకు సిద్ధమన్నారు. ఆయన వ్యాఖ్యలపై ఎంపీ స్పందించారు. 'అరవింద్ కుమార్ ఎక్కడున్నారో ఎవరికీ తెలియని పరిస్థితి. ఆయన లేరు కాబట్టి ఏమీ కాదని కేటీఆర్ భావిస్తున్నారు. తప్పులు కప్పిపుచ్చుకోవడానికి కేటీఆర్ ఏమైనా చేస్తారు. గతంలో కేటీఆర్ మిత్రుడు కేదార్ విదేశాల్లో చనిపోయారు. కేటీఆర్ ఎ÷-లాన్‌తోనే ప్రభాకర్‌రావు అమెరికాకు వెళ్లి దాక్కున్నారు'అని ఎంపీ చామల ఆరోపించారు.

# ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లమెంటరీ ఫలితాలు వచ్చేసాయ్..

**హైదరాబాద్, జూన్16 సమయజ్యోతి:**

ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలను అధికారులు సోమవారం విడుదల చేశారు. ఈ ఫలితాల్లో ఫస్టియర్ 67.4శాతం, సెకండియర్‌లో 50.82శాతం ఉత్తీర్ణత నమోదయ్యింది. ఫస్టియర్‌లో బాలికలు 73.88శాతం, బాలురు 61.75శాతం మంది పాసయ్యారు. ఇక సెకండియర్‌లో బాలికలు 54.47శాతం, బాలురు 48.54శాతం మంది పాసయ్యారు. మే 22 నుంచి 29 వరకు ఇంటర్ అడ్వాన్స్‌డ్ పరీక్షలను నిర్వహించగా, 4,13,880 మంది మంది పరీక్షలు రాశారు. ఈ సారి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాల్లో ఉత్తీర్ణత పెరిగింది. ఫస్టియర్, సెకండియర్ రెండింటిలోనూ ఉత్తీర్ణత శాతం పెరగడం గమనార్హం. ఈ సారి ఫస్టియర్లో 67.4శాతం ఉత్తీర్ణత నమోదయ్యింది. 2024లో 63.86శాతం, 2023లో 62.58శాతం విద్యార్థులు పాసయ్యారు. సెకండియర్‌లో ఈ సారి 50.82 శాతం పాసైతే.. 2024లో 43.77 శాతం, 2023లో 46.06 శాతం పాసయ్యారు. కోర్సుల వారిగా ఉత్తీర్ణత వివరాలను పరిశీలిస్తే ఎంపీసీలోనే అత్యధికులు పాసయ్యారు. ఎంపీసీ కోర్సులో ఫస్టియర్‌లో 78.26, సెకండియర్‌లో 59.06శాతం ఉత్తీర్ణులయ్యారు. బైపీపీ ఫస్టియర్‌లో 71.2శాతం, సెకండియర్ లో 54.5శాతం చొప్పున పాసయ్యారు. సీఈసీ ఫస్టియర్‌లో 37.72, సెకండియర్‌లో 38.02శాతం చొప్పున ఉత్తీర్ణత సాధించారు.

# కోర్టులో నలుగురు ఎమ్మెల్యేలు పిల్

## ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైందని వివరణ

## విచారణ వాయిదా వేసిన కోర్టు

**హైదరాబాద్, జూన్16 సమయజ్యోతి:**

తెలంగాణ హైకోర్టులో నలుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, రాజేశ్‌రెడ్డి, అనిరుద్‌రెడ్డి, మురళినాయక్‌లు పిల్ దాఖలు చేశారు. శేరిలింగంపల్లి మండలం ఖాజాగూడలోని ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైందంటూ ఎమ్మెల్యేలు పిల్ వేశారు. ఈ పిటీషన్‌పై సీనియర్ న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ వాదనలు వినిపించారు. ఖాజాగూడలోని సర్వే నెం.119, 122లో ఉన్న 27.18 ఎకరాల భూమిని కొంతమంది వ్యక్తులు ఆక్రమించారని న్యాయవాది కోర్టుకు వివరించారు. సర్వే నెంబర్‌ని మార్చి పోరంబోకు భూమిని ఆక్రమించారని పిల్‌లో ఎమ్మెల్యేలు పేర్కొన్నారు. 2023లో రంగారెడ్డి కలెక్టర్ నిరభ్యంతర పత్రం జారీ చేయడంతో జీహెచ్‌ఎంసీ భవన నిర్మాణాలకు అనుమతి ఇచ్చిందని న్యాయవాది తెలిపారు. ప్రస్తుతం ఆ స్థలంలో 8 టవర్లలో ఒక్కో దాంట్లో 47 అంతస్థులు నిర్మిస్తున్నారని న్యాయవాది చెప్పారు. ఖాజాగూడ చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మాణాలు ఉన్నాయని చిక్కుడు ప్రభాకర్ న్యాయస్థానానికి వివరించారు. ఓ ప్రైవేట్ పాఠశాలకు 150మీటర్ల పరిధిలోనే రెడీమిక్స్ ప్లాంట్ ఏర్పాటు చేశారని న్యాయవాది తెలిపారు. దీనివల్ల పర్యావరణం కాలుష్యమై విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఆక్రమణకు గురైన భూమిని స్వాధీనం చేసుకునేలా తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించాలని న్యాయస్థానాన్ని ఎమ్మెల్యేలు కోరారు. ఈ భూమికి సంబంధించి సీఎస్, ప్రతివాదులకు మరోసారి వినతిపత్రం ఇవ్వాలని పిటీషనర్లను సీజే ధర్మాసనం ఆదేశించింది. తదుపరి విచారణను రెండు వారాలకు హైకోర్టు వాయిదా వేసింది.



# కొండపల్లి మున్సిపాలిటీ టీడీపీ కైవసం


**ఎన్టీఆర్ జిల్లా, జూన్16 సమయజ్యోతి:**

ఎన్టీఆర్ జిల్లాలో మరో మున్సిపాలిటీని టీడీపీ కైవసం చేసుకుంది. కొండపల్లి మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ పదవులను తెలుగుదేశం పార్టీ దక్కించుకుంది. చైర్మన్‌గా టీడీపీకి చెందిన చెన్నుబోయిన చిట్టిబాబు, వైస్ చైర్మన్‌గా చుట్టుకుదురు శ్రీనివాస్ ఎన్నికయ్యారు. అలాగే వైస్ చైర్‌పర్సన్‌గా ఇండిపెండెంట్ అభ్యర్థి కరిమికొండ శ్రీలక్ష్మి ఎన్నికయ్యారు. అయితే కొండపల్లి మున్సిపాలిటీ ఎన్నికల ఫలితంపై తీవ్ర ఉత్కంఠం నెలకొంది. ఈ క్రమంలో స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ దగ్గరుండి మరీ అక్కడి పరిస్థితులను పర్యవేక్షించారు. హైకోర్టు ఆదేశాల మేరకు సీల్డ్ కవర్లో తీర్పు ఫలితం అధికారుల వద్దకు వచ్చింది. ఈ క్రమంలో భారీ బందోబస్తు మధ్య సీల్డ్ కవర్‌ను తెరిచి.. ఫలితాలను ప్రకటించారు అధికారులు. కొండపల్లి మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ పదవులను టీడీపీ దక్కించుకున్నట్లు అధికారులు వెల్లడించారు. మరికాసేపట్లో కొండపల్లి మున్సిపల్ చైర్మన్‌గా చెన్నుబోయిన చిట్టిబాబు, వైస్ చైర్ పర్సన్‌లుగా కరిమికొండ శ్రీలక్ష్మి, చుట్టుకుదురు శ్రీనివాసరావు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. కొండపల్లి మున్సిపాలిటీకి మొత్తం 29 వార్డులు ఉన్నాయి. ఇందులో 14 టీడీపీ, 14 వైసీపీ సరి సమానంగా కైవసం చేసుకున్నాయి. అలాగే ఒక ఇండిపెండెంట్ గెలుపొందారు. ఈ క్రమంలో ఇండిపెండెంట్ అభ్యర్థి టీడీపీకి మద్దతు ఇవ్వడం తెలుగుదేశం పార్టీ సీట్లు 15కు చేరాయి. దీంతో కొండపల్లి మున్సిపాలిటీ టీడీపీ సొంతమైంది. మరోవైపు 14 మంది వైసీపీ కౌన్సిలర్లకు గాను కేవలం 8 మంది సభ్యులు మాత్రమే హాజరవగా.. మిగిలిన వారు గైర్హాజరయ్యారు.

# రిపోర్టర్లను బెదిరించిన ఝాన్సీరెడ్డి

## మేం పిలిస్తే తప్ప రావొద్దని హెచ్చరిక..

**మహబూబాబాద్ జూన్16 సమయజ్యోతి:**



ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో ప్రజలు అధికార పార్టీ నేతలను ఎక్కడికక్కడ నిలదీస్తున్నారు. అయితే దీనిపై కవర్ చేసేందుకు వెళ్లిన రిపోర్టులు కవర్ చేస్తుండగా, సదరు నాయకులు మాత్రం ఇదంతా ఎందుకు కవర్ చేస్తున్నారనంటూ ఫైర్ అవుతున్నారు. ఈక్రమంలోనే మహబూబాబాద్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అత్తగారు, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి రెచ్చిపోయారు. రిపోర్టర్లకు ఆమె స్వయంగా కాల్స్ చేసి.. " మా పార్టీ మీటింగ్‌లకు మీరు రావద్దు.. మా పార్టీ కార్యక్రమాలకు మేం పిలిచినప్పుడు మాత్రమే రావాలి. లేకపోతే మా కార్యకర్తలతో కొట్టిస్తాం. పోలీసులతో అరెస్టు చేయిస్తాం" అంటూ హెచ్చరించారు. ఇటీవల పల్లెబాట కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీ రెడ్డి ఎక్కడికి వెళ్లినా ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తున్నది. వారిని మొహం పట్టుకుని హామీలు ఎప్పుడు అమలు చేస్తారని నిలదీస్తున్నారు. ఈ క్రమంలో ప్రజలు తిరగబడుతున్న దృశ్యాన్ని కవర్ చేస్తున్న నేపథ్యంలో రిపోర్టలకు కాల్స్ చేసి బెదిరింపులకు దిగారు. దీనిపై మీడియా వర్గాలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. ప్రొటోకాల్ ప్రకారం ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధుల అధికారిక కార్యక్రమాలను కవర్ చేసేందుకు రిపోర్టర్లకు పూర్తి హక్కు ఉంటుందని.. అలాంటి సమయంలో ప్రెస్ ప్రతినిధులను బెదిరించడమేంటని ప్రశ్నిస్తున్నాయి.

# జీహెచ్‌ఎంసీ కార్యాలయం వద్ద హైటెన్షన్

## సమస్యలపై అధికారులను నిలదీసేందుకు వచ్చిన బీజేపీ నేతలు

**హైదరాబాద్, జూన్16 సమయజ్యోతి:**



నగరంలోని జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయం వద్ద హైటెన్షన్ వాతావరణం నెలకొంది. బల్దియా కార్యాలయం ముందు బీజేఎ ఆందోళనకు దిగింది. నగర సమస్యలపై అధికారులను నిలదీసేందుకు కమలం నేతలు భారీగా తరలివచ్చారు. ఈ క్రమంలో జీహెచ్‌ఎంసీ ఆఫీస్ వద్ద భారీగా పోలీసులు మోహరించారు. వీధిదీపాలు, రోడ్ల సమస్యతో పాటు డివిజన్‌లోని సమస్యలు పరిష్కరించాలంటూ బీజేపీ నిరసనకు దిగింది. దీంతో అక్కడ ఉద్రిక్తత చోటు చేసుకుంది. కమిషనర్ ఛాంబర్‌లోకి వెళ్లేందుకు యత్నించిన కార్పొరేటర్లు, బీజేపీ నేతలను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు, బీజేపీ కార్పొరేటర్లకు మధ్య వాగ్వాదం చెలరేగింది. రామ్‌నగర్ కార్పోరేటర్లు గోడలు దూకి లోపలికి వెళ్లేందుకు యత్నించారు. వారిని పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులకు , బీజేపీ నేతలకు మధ్య తోపులాట జరిగింది. జీహెచ్‌ఎంసీ కమిషనర్‌ను కలిసేందుకు వచ్చిన బీజేపీ కార్పొరేటర్లను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో జీహెచ్‌ఎంసీ ఆఫీస్ గేట్ ముందు కూర్చుని బీజేపీ నేతలు ఆందోళన చేస్తున్నారు. హైదరాబాద్‌లో వీధి దీపాలు, రోడ్లు సరిగా లేకపోవడం, నాలాల పూడిక తీయకపోవడం వంటి అనేక సమస్యలు నగర వాసులను వెంటాడుతున్నాయని, తక్షణమే ఆ సమస్యలను పరిష్కరించాలంటూ పెద్ద ఎత్తున బీజేపీ నేతలు జీహెచ్‌ఎంసీ కార్యాలయం ముందు నిరసనకు దిగారు. ఈ సందర్భంగా బీజేపీ నేతలు మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను చెప్పేందుకు వస్తే గేట్లు మూసేసి రాకుండా ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నిస్తున్నారు. విశ్వనగరంగా చెబుతున్న హైదరాబాద్ ఇప్పుడు వీధి దీపాలు లేక అంధకారంలో ఉందన్నారు. వీధిదీపాలు లేని కారణంగా గల్లీల్లో, కాలనీల్లో గంజాయికి అడ్డాలుగా మారాయని తెలిపారు. యువత పక్కదారి పడుతోందని, మద్యం సేవించి మహిళలను ఇబ్బందిపెట్టే పరిస్థితి ఉందన్నారు. హైదరాబాద్‌లోనే ఇలా ఉంటే తెలంగాణ వ్యాప్తంగా పరిస్థితి ఎలా ఉందో అంటూ ఆ పార్టీ నేతలు నిలదీశారు. తప్పకుండా బల్దియా కమిషనర్‌ను కలుస్తామని.. తమను లోపలికి పంపించకపోతే కమిషనర్ బయటకు వచ్చే వరకు ఇక్కడే ఉండి ఆందోళన చేస్తామని బీజేపీ నేతలు స్పష్టం చేశారు.

# హైదరాబాద్‌కు వస్తున్న విమానానికి బాంబు బెదిరింపు

## విచారణ చేపట్టిన అధికారులు

**హైదరాబాద్, జూన్16 సమయజ్యోతి:**

జర్మనీ నుంచి హైదరాబాద్ వస్తున్న లుఫ్తాన్సా ఎయిర్‌లైన్స్ విమానానికి బాంబు బెదిరింపు వచ్చింది. లుఫ్తాన్సా ఎల్‌హెచ్ 752 విమానానికి ఈ బెదిరింపు కాల్ రావడంతో శంషాబాద్ విమానాశ్రయంలో పైలట్ ల్యాండ్ చేయలేదు. విమానం తిరిగి జర్మ నీకి ప్రయాణమైంది. కాగా శంషాబాద్ ఎయిర్ పోర్టుకు రావాల్సిన విమానం తిరిగి ఫ్రాంక్‌ఫర్ట్ విమానాశ్రయానికి వెళ్లింది. దీంతో జర్మనీ పోలీసులు పూర్తి స్థాయిలో విచారణ సాగిస్తున్నారు. జర్మనీ నుంచి బయలుదేరిన విమానం దాదాపు 8, 9 గంటల తర్వాత శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకోవాల్సి ఉంది. విమానంలో ఎక్కువ మంది హైదరాబాద్‌కు చెందిన ప్రయాణీకులు ఉన్నారు. అలాగే ముంబైకు చెందిన వారు కూడా ఉన్నారు. అయితే బాంబు బెదిరింపు కారణంతో లుఫ్తాన్సా ఎయిర్‌లైన్స్ విమానానం తిరిగి ఫ్రాంక్‌ఫర్ట్‌కు వెళ్లింది. అక్కడ ఎయిర్ పోర్టు అధికారులు పరిశీలించిన తర్వాత బాంబు లేదని తేల్చారు. అదొక ఫేక్ కాల్‌గా గుర్తించారు. అయినా మరో 2, 3 గంటలు విమానాన్ని పూర్తిగా తనిఖీలు చేసిన తర్వాత బయలుదేరే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం



విమానాశ్రయంలోనే ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. జర్మనీ నుంచి బయలుదేరిన సుమారు రెండు గంటల ప్రయాణం అనంతరం విమానానికి బాంబు బెదిరింపు కాల్ రావడంతో పైలట్ తిరిగి ఫ్లైట్‌ను ఫ్రాంక్‌ఫర్ట్‌కు మళ్లించారు. అనంతరం అధికారులు విమానాన్ని ఆధీనంలోకి తీసుకొని భద్రత చర్యలు చేపట్టారు. ఎల్‌హెచ్ 752 విమానం జర్మనీలోని ఫ్రాంక్‌ఫర్ట్ ఎయిర్‌పోర్టు నుంచి అక్కడి కాలమానం ప్రకారం ఆదివారం మధ్యాహ్నం 2.14 గంటలకు బయలుదేరింది. షెడ్యూల్ ప్రకారం హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి ఆదివారం అర్ధరాత్రి దాటాక చేరుకోవాల్సి ఉంది. అయితే బాంబు బెదిరింపు కారణంగా విమానాన్ని వెనక్కి మళ్లించారు. హైదరాబాద్‌లో విమానం ల్యాండింగ్‌కు అనుమతి రాకపోవడంతోనే ఫ్లైట్‌ను వెనక్కి మళ్లించినట్లు సమాచారం. ప్రస్తుతం ప్రయాణికులకు విమానాశ్రయంలోనే వసతి కల్పించినట్లు తెలియవచ్చింది.

# ఏసీబీ ఎదుట హాజరైన కేటీఆర్

**హైదరాబాద్ జూన్16 సమయజ్యోతి:**

బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫార్ములా-ఈ కార్ రేసు కేసులో ఏసీబీ విచారణకు హాజరయ్యారు. ఆయనతోపాటు మాజీ అదనపు అడ్వకేట్ జనరల్ రామచందర్‌రావు కూడా విచారణకు హాజరయ్యారు. అంతకుముందు నందీనగర్‌లో బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్‌తో కేటీఆర్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఫార్ములా వన్ విచారణకు సంబంధించి పలు అంశాలపై చర్చించినట్లు తెలుస్తున్నది. ఈ భేటీలో సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు కూడా పాల్గొన్నారు. అనంతరం తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు. మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ ముఖ్యనాయకులతో భేటీ అయ్యారు. అనంతరం తెలంగాణ భవన నుంచి నుంచి బంజారాహిల్స్‌లోని ఏసీబీ కార్యాలనికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఏసీబీ కార్యాలయం వద్ద పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారు. కార్యాలయం గేటు వద్దే బీఆర్‌ఎస్ నాయకులను అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు, బీఆర్‌ఎస్ శ్రే ణులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకున్నది. పోలీసుల తీరుపై ఆగ్రహం ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు.

# యువతిపై చేయి చేసుకున్న ర్యాపిడో రైడర్

**బెంగళూరు, జూన్16 సమయజ్యోతి:**

ర్యాపిడో బైక్ డ్రైవర్ ఓ యువతిపై చేయి చేసుకున్న సంఘటన సోమవారం కర్ణాటక రాజధాని బెంగళూరు నగరంలో చోటుచేసుకుంది. ర్యాపిడో బైక్ రైడర్ ఓ అమ్మాయిపై చేయి చేసుకున్నాడు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ర్యాపిడో, ఊబర్, ఓలా వంటి సేవలు ప్రజలకు అందుబాటులో ఉన్న విషయం తెలిసిందే. ఆన్‌లైన్‌లో రైడ్ బుక్ చేసుకుని ఈజీగా గమ్యస్థానాలకు చేరుకుంటున్నారు. విద్యార్థులు, ఉద్యోగులు ఎక్కువగా వీటిపైనే ఆధారపడి ప్రయాణాలు సాగిస్తున్నారు. ఈ క్రమంలో బెంగళూరులో ఓ యువతి ర్యాపిడో బైక్ రైడ్ బుక్ చేసుకుంది. ఈ క్రమంలో ఆమెకు చేదు అనుభవం ఎదురైంది. ర్యాపిడో బైక్ డ్రైవర్ ర్యాష్ డ్రైవింగ్, సిగ్నల్ జంప్ చేశాడు. దీంతో ఆమె రైడ్‌ను మధ్యలోనే ఆపి కిందకు దిగింది. ర్యాష్ డ్రైవింగ్‌పై అతడిని ప్రశ్నించింది. ఈ క్రమంలో ఇద్దరి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. దీంతో ఆగ్రహంతో ఊగిపోయిన బైక్ డ్రైవర్.. ఆ యువతిపై చేయి చేసుకున్నాడు. రోడ్డుపైనే యువతి చెంప ఛెళ్లుమనిపించాడు. దీంతో ఆమె ఒక్కసారిగా కింద పడిపోయింది. అక్కడున్న స్థానికులు ఈ తతంగాన్నంతా చూస్తున్నారు తప్పితే ఆపే ప్రయత్నం చేయలేదు. ఈ నెల జూన్ 14న జయనగర్ ప్రాంతంలో చోటు చేసుకున్న ఈ ఘటన తాజాగా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ సంఘటన పై బాధితురాలు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# లేడీ డాన్..

## గ్యాస్ స్టేషన్ సిబ్బందిపై గన్‌తో గురిపెట్టిన మహిళ

**లక్నో,జూన్16 సమయజ్యోతి:**


గ్యాస్ స్టేషన్ సిబ్బందితో ఒక కుటుంబం వాగ్వాదానికి దిగింది. ఈ నేపథ్యంలో ఆ కుటుంబానికి చెందిన మహిళ గ్యాస్ స్టేషన్ వ్యక్తి ఛాతిపై గన్ గురిపెట్టింది. నీ కుటుంబం గుర్తుపట్టలేనంతగా బుల్లెట్లతో కాల్చేస్తానని బెదిరించింది. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఉత్తరప్రదేశ్‌లోని హర్దోయ్‌లో ఈ సంఘటన జరిగింది. ఆదివారం సాయంత్రం ఒక కుటుంబం కారులో సీఎన్‌జీ రీఫిల్ కోసం గ్యాస్ స్టేషన్‌కు చేరుకున్నది. కాగా, సీఎన్‌జీ ఫిల్ చేస్తున్న సిబ్బంది భద్రత దృష్ట్యా కారులో ఉన్న వారిని బయటకు రావాలని సూచించాడు. అయితే కారు దిగిన ఎహ్‌సాన్ ఖాన్, గ్యాస్ స్టేషన్ సిబ్బంది రజనీష్ కుమార్‌తో వాగ్వాదానికి దిగాడు. మీదకు వెళ్లడంతో ఆ వ్యక్తి చేతితో తోశాడు. ఇది చూసి ఖాన్ కుమార్తె అరిబా ఆగ్రహించింది. వెంటనే కారు వద్దకు వెళ్లి రివాల్వర్ తెచ్చింది. గ్యాస్ స్టేషన్ సిబ్బంది రజనీష్ కుమార్ ఛాతికి గురిపెట్టింది. నీ కుటుంబం నిన్ను గుర్తుపట్టలేనంతగా చాలా బుల్లెట్లతో కాల్చేస్తానని బెదిరించింది. అక్కడున్న వారు జోక్యం చేసుకుని సర్దిచెప్పారు. దీంతో ఆ కుటుంబం కారులో అక్కడి నుంచి వెళ్లిపోయింది. మరోవైపు గ్యాస్ స్టేషన్ సిబ్బంది రజనీష్ కుమార్ ఈ సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో అక్కడి సీసీటీవీ ఫుటేజ్‌ను పోలీసులు పరిశీలించారు. ఖాన్ కుటుంబాన్ని పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. అతడి పేరుతో రిజిస్టర్ అయిన లైసెన్స్ ఉన్న ఆ రివాల్వర్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి నమోదు చేస్తున్నారు. కాగా, గ్యాస్ స్టేషన్‌లోని సీసీటీవీలో రికార్డైన ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.



# ఎన్సీఆర్ కెనాల్‌లో దొరికిన మోడల్ శీతల్ మృతదేహం

**న్యూఢిల్లీ, జూన్16 సమయజ్యోతి:**

ఎన్సీఆర్‌లోని ఖాండ నుంచి జారోతి గ్రామాల మధ్య ఉన్న కెనాల్‌లో ఉన్న ఓ మహిళ మృతదేహాన్ని శీతల్‌గా గుర్తించారు. ఆమె హర్యానాకు చెందిన మోడల్. మ్యూజిక్ ఇండస్ట్రీలో ఆమెకు పేరున్నది. పానిపట్ సమీపంలోని ఖలీలా మజ్రా ఆమె స్వగ్రామం. ఇటీవల పానిపట్‌లోని సత్ కర్తార్ కాలేనీకి తన సోదరి నేహాతో కలిసి ఇల్లు మారింది. శీతల్ ఫోన్‌తో కాంటాక్ట్ తెగిపోవడంతో పానిపట్‌లోని ఓల్డ్ ఇండస్ట్రియల్ ఏరియా పోలీసు స్టేషన్‌లో ఆదివారం నేహా ఫిర్యాదు చేసింది. శీతల్ చివరిసారి తన బాయ్‌ఫ్రెండ్‌తో కనిపించినట్లు ఆమె కుటుంబసభ్యులు తెలిపారు. అతని కారును కూడా శీతల్ మృతదేహం లభించిన కెనాల్ వద్ద గుర్తించారు. శీతల్‌ను ఆమె బాయ్‌ఫ్రెండ్ అటాక్ చేసినట్లు సోదరి నేహా తెలిపింది. దాడి గురించి శీతల్ వీడియో కాల్ చేసినట్లు నేహా చెప్పింది. ఆ వీడియో కాల్ తర్వాత ఆమె కాంటాక్ట్ తెలియకుండా పోయిందని నేహ తెలిపింది. ఆదివారం రాత్రి కెనాల్‌లో ఆమె మృతదేహాన్ని గుర్తించారు. పానిపట్ నుంచి ఓ అమ్మాయి మిస్సైనట్లు ఆదివారం తమకు సమాచారం వెల్లడైందని ఖర్కోడా పోలీసు స్టేషన్ ఇంచార్జ్ ప్రేమ్‌కుమార్ తెలిపారు. ప్రాథమిక విచారణ ఆధారంగా శీతల్ మృతదేహాన్ని గుర్తించారు. ఫ్యామిలీ సభ్యులతో పోలీసులు సంప్రదించారు. శీతల్ బాయ్‌ఫ్రెండ్‌తో పాటు ఇతర కోణాల్లో కేసును దర్యాప్తు చేస్తున్నారు.



# బాణసంచా కర్మాగారంలో భారీ పేలుడు

## ఐదుగురు మృతి.. పలువురికి గాయాలు

**లక్నో, జూన్16 సమయజ్యోతి:**

ఉత్తర ప్రదేశ్‌లోని బాణసంచా కర్మాగారంలో సోమవారం మధ్యాహ్నం భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో ఐదుగురు మహిళలు అక్కడికక్కడే మృతి చెందగా, మరో తొమ్మిది మంది మహిళలు తీవ్ర గాయాలపాలయ్యారు. వీరందిరినీ హుటాహుటీన దగ్గర్లోని ఆస్పత్రులకు తరలించారు. అటార్సి గ్రామంలోని టపాసుల తయారీ కేంద్రంలో ఈ పేలుడు సంభవించింది. విషయం తెలిసిన వెంటనే ఘటనా స్థలానికి అత్యవసర సేవలైన అగ్నిమాపక, అంబులెన్స్, పోలీసులు భారీగా చేరుకున్నారు. చనిపోయినవారి మృతదేహాలను పోస్ట్‌మార్టం కోసం తరలించారు. ఈ ఘటన పై రాజబ్‌పూర్ పోలీస్ స్టేషన్ అధికారి మాట్లాడుతూ, 'ఈ రోజు మధ్యాహ్నం 12 గంటలకు అటార్సిలోని లైసెన్స్ పొందిన బాణసంచా తయారీ కేంద్రంలో పేలుడు సంభవించింది. ప్రమాదం గురించి సమాచారం అందిన వెంటనే, పోలీసులు, అంబులెన్స్, అగ్నిమాపక దళం వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నాయి. ఈ ప్రమాదంలో ఐదుగురు మహిళా కార్మికులు మరణించారు. తొమ్మిదిమంది గాయపడ్డారు. వీరిని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించాం. మృతదేహాలకు పోస్ట్‌మార్టం జరుగుతోంది. పేలుడు వెనుక గల కారణాన్ని దర్యాప్తు చేస్తున్నాం.' అని ఆయన వెల్లడించారు.

# ఇరాన్ దాడుల్లో ధ్వంసమైన యూఎస్ ఎంబసీ

## టెలిఅవివ్ యూస్ కార్యాలయం మూసివేత

**టెల్ అవివ్,జూన్16సమయజ్యోతి:**

ఇరాన్ ఆదివారంనాడు జరిపిన క్షిపణి దాడుల్లో టెల్ అవివ్ లోని అమెరికా రాయబార కార్యాలయం భవంతి దెబ్బతినడంతో తాత్కాలికంగా మూసివేశారు. ఈ విషయాన్ని ఇజ్రాయెల్‌లో అమెరికా రాయబారి మైక్ మకబి సోమవారంనాడు ధ్రువీకరించారు. ఈ దాడిలో యూఎస్ దౌత్య సిబ్బంది మృతి చెందడం కానీ, గాయపడటం కానీ జరగలేదు. అయితే, పేలుడు ధాటికి యూఎస్ ఎంబసీ భవంతి దెబ్బతినట్టు సోషల్ వీడియోలో పోస్ట్ చేసిన వీడియోల్లో కనిపిస్తోంది. ఎంబసీ బ్రాంచ్ సమీపంలో ఇరాన్ క్షిపణి దాడితో స్వల్పమైన డ్యామేజ్ జరిగిందని, సిబ్బందికి అసౌకర్యం కలుగకుండా సోమవారంనాడు కార్యాలయానికి మూసివేశామని మకబి తెలిపారు. కాగా, భవంతి సమీపంలో క్షిపణి దాడితో యూఎస్ కార్యాలయ భవంతి విండో గ్లాసులు దెబ్బతిన్నాయి. ఎమ్జర్గ÷న్సీ ప్రోటాకాల్‌కు అనుగుణంగా ఎంబసీ సిబ్బందిని సురక్షిత ప్రాంతాల్లో ఆశ్రయం పొందాలని అధికారులు కోరారు.

# ఇరాన్‌పై అణుదాడికి ఇజ్రాయెల్ కుట్ర

## అదే జరిగితే పాక్ రంగలోకి దగుతుంది-ఐఆర్‌జీసీ జనరల్ మొహసిన్ రెజాయి వ్యాఖ్యలు

## రెజాయ్ వ్యాఖ్యలను తోసిపుచ్చిన పాక్ రక్షణ మంత్రి

**టెహ్రాన్,జూన్16సమయజ్యోతి:**

ఇజ్రాయెల్-ఇరాన్ దేశాల మధ్య జరుగుతున్న దాడులు, ప్రతిదాడులతో ప్రస్తుతం పశ్చిమాసియా ప్రాంతంలో తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఈ క్రమంలో ఇరాన్‌కు చెందిన ఐఆర్‌జీసీ జనరల్ మొహసిన్ రెజాయి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇజ్రాయెల్ తమపై అణుబాంబును ప్రయోగిస్తే.. పాకిస్థాన్ రంగంలోకి దిగి దానిపై న్యూక్లియర్ అటాక్ చేస్తుందని వ్యాఖ్యానించారు. రెజాయి వ్యాఖ్యలు ప్రస్తుతం తీవ్ర చర్చనీయాంశమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆయన వ్యాఖ్యలపై ఇస్లామాబాద్ తాజాగా స్పందించింది. రెజాయి వ్యాఖ్యలను పాక్ కొట్టిపారేసింది. ఈ మేరకు పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ స్పష్టతనిచ్చారు. అణు దాడికి సంబంధించి ఇరాన్‌కు ఎలాంటి హామీ ఇవ్వలేదని స్పష్టం చేశారు. అయినప్పటికీ.. ఇజ్రాయెల్‌తో జరుగుతున్న విస్తృత వివాదంలో ఇరాన్‌కు తమ మద్దతు ఉంటుందని తెలిపారు. 'ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా ఇరాన్‌కు మా మద్దతు తెలిపాం. అణుదాడి మామీ ఇవ్వలేదు. అణు ఆయుధాలను కేవలం మా ప్రజలు, మా దేశ రక్షణ కోసం మాత్రమే ఉపయోగిస్తాం' అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఇజ్రాయెల్ అప్రకటిత అణ్వాయుధాలపై ఆందోళన వ్యక్తం చేశారు. ఇది విస్తృత ప్రాంతీయ సంఘర్షణను మరింత పెంచుతుందని వ్యాఖ్యానించారు. ఇరాన్ ప్రభుత్వం అధీనంలోని ఓ టెలివిజన్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో రెజాయి మాట్లాడుతూ.. 'ఇజ్రాయెల్ మాపై అణుదాడి చేస్తే.. పాకిస్థాన్ ఇజ్రాయెల్‌పై అణుబాంబును ప్రయోగిస్తుంది. ఈ మేరకు పాకిస్థాన్ నుంచి మాకు హామీ ఉంది' అని మొహసిన్ వ్యాఖ్యానించారు. టర్కీ, సౌదీ అరేబియా, పాకిస్థాన్ తదితర దేశాలతో కలిసి ఇస్లామిక్ ఆర్మీని ఏర్పాటు చేయాలని మొహసిన్ ప్రతిపాదించారు. కానీ ఆయా దేశాలు ఇరాన్ యూనిఫామ్ వేసుకోవడానికి సిద్ధంగా లేవని వ్యాఖ్యానించారు. ఒక్క ఇస్లామిక్ దేశమైనా ఈ ప్రతిపాదనకు ఆమోదం తెలిపితే రాత్రికి రాత్రే ప్రాంతీయ బలాబలాలు మారిపోతాయన్నారు. కాగా ప్రపంచంలో ప్రస్తుతం అణ్వాయుధాలున్న దేశాల జాబితాలో ఇజ్రాయెల్, పాకిస్థాన్ దేశాలు స్థానం దక్కించుకొన్నాయి. ఈ జాబితాలో ఇప్పటికే అమెరికా, రష్యా, ఫ్రాన్స్, భారత్, ఉత్తర కొరియా ఉన్నాయి.

# అహ్మదాబాద్ ఎయిరిండియా విమాన ప్రమాదం

## రమేశ్ బయటపడ్డ ఘటనపై తాజాగా మరో వీడియో

## విమాన ప్రమాదం నుంచి లేచి నడచుకుంటూ వస్తున్న దృశ్యం

**న్యూఢిల్లీ,జూన్16సమయజ్యోతి:**

ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురి చేసిన అహ్మదాబాద్ ఎయిరిండియా ప్రమాదం ఘటనలో మరో కొత్త వీడియో బయటకొచ్చింది. జూన్ 12న జరిగిన ఈ విమాన ప్రమాదంలో బతికి బయటపడ్డ ఏకైక వ్యక్తి విశ్వస్ కుమార్ రమేష్ క్రాష్ సైట్ నుంచి బయటకు నడుస్తున్నట్లు మరో కొత్త వీడియో వెలుగులోకి వచ్చింది. మెడికల్ కాలేజీ హాస్టల్ ఆవరణ నుంచి బయటకు వెళుతుండగా అతని వెనుక ఉన్న క్రాష్ సైట్ నుంచి దట్టమైన పొగలు ఎగిసిపడుతున్నాయి. రమేష్ వైట్ టీ షర్టులో నడుస్తూ ఎడమ చేతిలో ఫోన్ పట్టుకుని ఉన్నట్లు ఈ వీడియోలో కనిపిస్తోంది. అతడి వెనకాల అగ్ని పర్వతంలా మండుతోన్న విమాన ప్రమాద దృశ్యాలు కనిపిస్తున్నాయి. దట్టమైన నల్లటి పొగ కమ్ముకోవడంతో పాటు చాలా మంది గందరగోళంతో పరుగెడుతూ కనిపిస్తున్నారు. ఇంతకు ముందు విమాన ప్రమాదం జరిగిన 33 సెకన్లకే ఓ వీడియో వైరల్ అయిన సంగతి తెలిసిందే. ఆ వీడియోలో రమేష్ గాయాలతో రక్తం కారుతూ నడుస్తూ కనిపించాడు. జూన్ 12న అహ్మదాబాద్ సర్దార్ వల్లభభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయ సమీపంలోని మేఘాని ప్రాంతంలో చెట్టును ఢీకొని ఎయిర్ ఇండియా విమానం కుప్పకూలిన సంగతి తెలిసిందే. 230 మంది ప్రయాణికులు, ఇద్దరు పైలెట్లు, 10 సిబ్బంది మొత్తం 242 మందితో గురువారం మధ్యాహ్నం ఎయిర్ ఇండియా బోయింగ్ విమానం అహ్మదాబాద్ నుంచి లండన్ బయలుదేరింది. ఎయిర్ పోర్టు నుంచి టేకాఫ్ అయిన ఐదు నిమిషాల్లోనే విమానాశ్రయం సమీపంలోని చెట్టును ఢీకొని జనవాసాల్లో కుప్పకూలింది. ఈ ప్రమాదంలో విమానంలో ఉన్న 241 మంది చనిపోయారు. పైలెట్లు, విమాన సిబ్బంది, ప్రయాణికులు అంతా సజీవ దహనమయ్యారు. అయితే మెడికల్ కాజేసీ హాస్టల్ పై పడటంతో మరింత మంది మృతి చెందారు. లండన్‌కు బయలుదేరిన కొద్దిసేపటికే విమానం కూలిపోవడంతో 242 మందిలో 241 మంది మరణించారు. విమానంలోని 11ఎ సీటులో కూర్చున్న రమేష్ ఒక్కడే ప్రాణాలతో బయటపడ్డాడు. అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన ప్రమాదం నుంచి అనూహ్య రీతిలో ప్రాణాలతో బయటపడ్డారు విశ్వాస్‌కుమార్ రమేశ్. ప్రమాదం అనంతరం ఆయన నడచుకుంటూ అంబులెన్స్ ఎక్కిన దృశ్యాలు ఇటీవల సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయిన సంగతి తెలిసిందే. తాజాగా ఆయనకు సంబంధించి మరో వీడియో బయటికొచ్చింది. అందులో ఆయన ప్రమాద స్థలం నుంచి నడుచుకుంటూ వస్తోన్న దృశ్యాలు ఉన్నాయి. విమానం నివాస సముదాయాల మధ్య బీజే మెడికల్ కాలేజీ హాస్టల్ భవనంపై కూలగానే స్థానికులు తీవ్ర భయభ్రాంతులకు గురయ్యారు. కొందరు ప్రమాదం గురించి పోలీసులకు సమాచారం ఇచ్చేందుకు ప్రయత్నించారు. అదే సమయంలో తెలుపు రంగు టీషర్ట్ ధరించిన ఓ వ్యక్తి చేతిలో మొబైల్ ఫోన్ పట్టుకుని ప్రమాదం జరిగిన ప్రదేశం నుంచి రోడ్డుపైకి రావడం గమనించారు. ఆయనను చూసి తొలుత వారు షాక్ అయ్యారు. ఆ తర్వాత శరీరంపై గాయాలు చూసి వెంటనే అక్కడి నుంచి తీసుకెళ్లారు. అనంతరం ఆ వ్యక్తి.. ప్రమాదానికి గురైన విమానంలోని ప్రయాణికుడు విశ్వాస్ కుమార్ రమేశ్ అని తెలిసింది. ఘటనాస్థలం నుంచి ఆయన బయటకు వస్తుండగా వెనుక విమానం కాలిపోయిన దృశ్యాలు ఈ వీడియోలో కన్పించగా.. ప్రమాదం కారణంగా అక్కడ భారీ ఎత్తున పొగ అలుముకుంది. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. బ్రిటన్‌లో నివాసముంటున్న విశ్వాస్ కుమార్..గుజరాత్‌లోని తన కుటుంబాన్ని కలిసేందుకు వచ్చారు. తిరుగు ప్రయాణంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రమాదం జరిగిన ఎయిరిండియా విమానంలోని 11-ఏ సీటులో ఆయన కూర్చున్నారు. విమానం కూలగానే తన సీటు విరిగి కింద పడిపోయిందని.. అందుకే విమానంలో చెలరేగిన మంటలు తనకు అంటుకోలేదని ఇటీవల తెలిపారు. కళ్లు తెరిచి చూసేసరికి హాస్టల్ భవనం శిథిలాల్లో ఉన్నట్టు.. శిథిలాల నుంచి మెల్లగా నడుచు కుంటూ బయటకు వచ్చానని అన్నారు. విశ్వాస్ ఒక్కరే మృత్యుంజయుడిగా బయటపడ్డారు. ఇక, విమానం భవనంపై కూలడంతో అందులోని 33 మంది మృతిచెందిన సంగతి తెలిసిందే.

# ఖొమేనీ హత్యకు యత్నాలు - బంకర్‌కు తరలించిన ఇరాన్ అధికారులు

**టెహ్రాన్,జూన్16సమయజ్యోతి:**

ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య యుద్ధం మరింత ముదురుతున్నది. క్షిపణులు, డ్రోన్లతో ఇరు దేశాలు దాడులు ప్రతిదాడులకు పాల్పడుతున్నాయి. ఇరాన్‌లోని అణు, సైనిక స్థావరాలే లక్ష్యంగా ఇజ్రాయెల్ దాడులు ప్రారంభించింది. దీంతో టెహ్రాన్ సైన్యానికి చెందిన అత్యున్నత అధికారుల తోపాటు పదుల సంఖ్యలో అణు శాస్త్రవేత్తలు మృతిచెందారు. ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీని కూడా లక్ష్యంగా చేసుకొని ఐడీఎఫ్ దళాలు దాడులు చేస్తున్నారు. దీంతో అప్రమత్తమైన అధికారులు ఖమేనీ, ఆయన కుటుంబ సభ్యులను సురక్షిత ప్రాంతానికి తరలించినట్లు తెలుస్తోంది. ప్రస్తుత వారు ఈశాన్య టెహ్రాన్‌లోని అండర్‌గ్రౌండ్ బంకర్‌లో తలదాచుకుంటున్నట్లు అంతర్జాతీయ మీడియా పేర్కొంటోంది. ఇక ఇజ్రాయెల్ దాడులకు ఇరాన్ కూడా అదేరీతిలో ప్రతిస్పదిస్తున్నది. ఇజ్రాయెల్‌పై క్షిపణుల వర్షం కురిపిస్తున్నది. ఈ బాలిస్టిక్ క్షిపణుల దాడిని ఇజ్రాయెల్ గొప్పగా చెప్పుకునే ఐరన్ డోమ్ కూడా అడ్డుకోలేకపోయింది. శత్రుదుర్భేధ్య రక్షణ వ్యవస్థగా చెప్పుకునే దానిని ఇరాన్ క్షిపణులు చీల్చుకుంటూ వెళ్లి ఇజ్రాయెల్ భూభాగంలో పడుతున్నాయి. దీంతో ప్రధాన నగరాలైన టెల్ అవీవ్, జెరూసలెంలో భారీ నష్టాన్ని మిగులుస్తున్నాయి. ఇరాన్ క్షిపణి దాడులతో జెరూసలెంలో సరైన్ మోతలు వినిపించినట్లు ఇజ్రాయెల్ సైన్యం తెలిపింది. అదేవిధంగా జెరూసలెం, టెల్ అవీవ్ మీదుగా క్షిపణులు దూసుకొచ్చాయని వెల్లడించింది. వాటిలో కొన్ని క్షిపణులను మధ్యలోనే తాము కూల్చివేశామని పేర్కొంది. సౌత్‌వెస్ట్ రీజియన్‌లో ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థను యాక్టివేట్ చేశామని ప్రకటించింది. అయితే హైఫా పట్టణంలో భారీగా మంటలు ఎగసిపడటం కనిపించిందని అంతర్జాతీయ మీడియా ఆర్టీ ఇంర్నేషనల్ వెల్లడించింది. ఈ దాడుల్లో నలుగురు గాయపడ్డారని తెలిపింది. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ అంతమే లక్ష్యంగా ఇజ్రాయెల్ దాడులు చేస్తున్నట్టు మీడియా కథనాలు వెలువరించాయి. తమ తదుపరి లక్ష్యంగా ఆయన మారవచ్చునని ఒక సీనియర్ అధికారి వాల్‌స్ట్రీట్ జర్నల్‌కు తెలిపారు. ఇరాన్ స్వచ్ఛందంగా తన అణు కార్యక్రమాన్ని తొలగించుకునే వరకు లేదా దానిని ఇరాన్ పునర్‌నిర్మించుకోవడం అసాధ్యంగా మారినప్పుడు మాత్రమే ఈ సంక్షోభానికి తెర పడుతుందని ఆయన పేర్కొన్నారు. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీని హత్య చేయాలనే ఇజ్రాయెల్ ప్రణాళికను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వీటో చేశారని ఇద్దరు అమెరికా అధికారులు తెలిపారు. దీనిపై ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహును ప్రశ్నించగా తాను దానిలోకి వెళ్లబోవడం లేదని తెలిపారు. ఇరాన్‌పై దాడుల గురించి అమెరికాకు ముందస్తు సమాచారం అందజేసినట్టు ఆయన తెలిపారు.

# 11 కోట్ల రూపాయలతో నూతన విద్యుత్ స్తంభాలు

- త్వరలో రెండు నూతన సబ్ స్టేషన్ల నిర్మాణానికి శంకుస్థాపన..
- ప్రారంభోత్సవానికి సిద్ధంగా చక్రపురి కాలనీ, రామచంద్రపురం, బీరంగూడ గోశాల సబ్ స్టేషన్లు..
- వర్షాకాలంలో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా..
- విద్యుత్ శాఖ సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి..

**పటాన్చెరు / సమయజ్యోతి**

శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్చెరు నియోజకవర్గంలో ప్రజలకు అంతరాయం లేని విద్యుత్ అందించడంలో భాగంగా నూతన సబ్ స్టేషన్ లతోపాటు.. 11 కోట్ల రూపాయలతో ప్రతి గ్రామం, పట్టణం, డివిజన్ పరిధిలో నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.

సోమవారం సాయంత్రం పటాన్చెరు డివిజన్ పరిధిలోని క్యాంపు కార్యాలయంలో విద్యుత్ శాఖ అధికారులతో ఎమ్మెల్యే జిఎంఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని ప్రతి గ్రామం తో మొదలు డివిజన్ వరకు విద్యుత్ శాఖ అధికారులతో క్షేత్రస్థాయి సర్వే నిర్వహించి.. విద్యుత్ స్తంభాల పరిస్థితిపై సమగ్ర నివేదిక రూపొందించడం జరిగిందని తెలిపారు.

ప్రధానంగా ఇనుప స్తంభాల స్థానంలో సిమెంట్ స్తంభాలతో పాటు తుప్పు పట్టిన స్తంభాలా స్థానంలో నూతన స్తంభాలు, వదులుగా ఉన్న వైర్ల స్థానంలో నూతన వైర్లు ఏర్పాటు చేసేందుకు పటాన్చెరు డివిజన్ పరిధిలో రెండు కోట్లు, ఇస్నాపూర్, కొల్లూరు సబ్ డివిజన్ పరిధిలో తొమ్మిది కోట్ల రూపాయలతో అంచనాలు సిద్ధం చేసినట్లు తెలిపారు. త్వరలోనే సంబంధిత శాఖ ఉన్నతాధికారులతో చర్చించి నిధులు మంజూరు చేయించడం జరుగుతుందని తెలిపారు. గత వేసవిలో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అందించి ప్రజల మన్ననలు పొందడం జరిగిందని తెలిపారు. వర్షాకాలంలోనూ ఇదేవిధంగా పనిచేయాలని సూచించారు.



త్వరలో అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని చక్రపురి కాలనీ, బీరంగూడ గోశాల, రామచంద్రపురం మండల పరిషత్ ఆవరణలో 15 కోట్ల రూపాయలతో నిర్మించిన 33/11 కెవి సబ్‌స్టేషన్లు ప్రారంభించనున్నట్లు తెలిపారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని సింఫనీ కాలనీ, పోచారం గ్రామ పరిధిలో నూతన సబ్‌స్టేషన్ల ఏర్పాటుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని.. త్వరలో శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. నూతన కాలనీలకు సైతం విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగా నూతన సబ్ స్టేషన్ల ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండడంతో పాటు.. ప్రజలకు జవాబుదారీగా పని చేయాలని సూచించారు. ఈ సమావేశంలో పటాన్చెరు డిఈ భాస్కర్, ఏడీఈలు తులసి రామ్, సంజీవ్, దుర్గాప్రసాద్, నాగరాజు, మాధవరావు, ఏఈలు పాల్గొన్నారు.

# నరేంద్ర మోడీ ఎన్నో అద్భుతాలు సాధించారు

**చండూరు జూన్ 16 సమయజ్యోతి :**

భారత ప్రధానమంత్రి గా నరేంద్ర మోదీ 11ఏండ్లు పూర్తైన సందర్భంగా చండూరు మున్సిపల్ కేంద్రంలో బిజెపి పార్టీ పట్టణ అధ్యక్షులు పందుల సత్యం గౌడ్ అధ్యక్షతన సంకల్ప సభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిలుగా విచ్చేసిన జిల్లా పార్టీ కార్యదర్శి బొడిగ అశోక్ గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్ మాట్లాడుతూ నరేంద్ర మోదీ పదకొండు సంవత్సరాలుగా దేశ పధాన సేవకునిగా ఎన్నో అసాధ్యాలను సుసాధ్యం చేశారని, దేశవ్యాప్తంగా 81 కోట్లకు పైగా లబ్ది దారులకు ఉచితరేషన్, 4కోట్లకు పైగా ఇండ్ల నిర్మాణం, 54,917 కిలోమీటర్ల జాతీయ రహదారుల నిర్మాణం, 3.96లక్షల కిలోమీటర్ల గ్రామీణ రోడ్ల నిర్మాణం, స్వచ్ఛ భారత్ మిషన్ లో ఇంటింటికి మరుగుదొడ్ల నిర్మాణం, కొవిడ్ సమయంలో ఉచితంగా ప్రాణాలు కాపాడే వ్యాక్సిన్, దేశ రక్షణ కోసం అనేక నిధులు కేటాయించిన ఘనత నరేంద్ర మోదీ దేనని ఆయన సేవలు కొనియాడారు. విద్య ఉపాధి కల్పనే కాకుండా, వక్ఫ్ సవరణ బిల్లు, మహిళలకు 33శాతం రిజర్వేషన్లు, ఆర్టికల్ 370రద్దు, త్రిపుల్ తలాఖ్ రద్దు, అయోధ్య రామమందిర నిర్మాణం ఇలా ఎన్నో అద్భుతాలు, అసాధ్యాలను సుసాధ్యం చేశారని ఆయనను దేశవ్యాప్తంగా ప్రజలు యుగపురుషుగా కీర్తిస్తున్నారని అన్నారు. ఆపరేషన్ సింధూర్ తో శత్రుమూకలను చిత్తుచేసి ప్రపంచ దేశాలలో మోదీ చెరగని ముద్ర వేసుకున్నారని, మోదీ ఉంటే ఏదైనా సాధ్యమే అని దేశ ప్రజలు పూర్తి విశ్వాసంతో ఉన్నారని, రానున్న రోజుల్లో కేంద్రంతో పాటు రాష్ట్రంలో కూడా భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు ముదిగొండ ఆంజనేయులు, జిల్లా కౌన్సిల్ సభ్యులు నకిరెకంటి లింగస్వామి, భూతరాజు శ్రీహరి, జిల్లా పార్టీ నాయకులు సముద్రాల వెంకన్న, అన్నెపర్తి యాదగిరి, బోడ ఆంజనేయులు, రావిరాల శ్రీను, ఇరిగి ఆంజనేయులు, సామ వెంకట్ రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శులు భూతరాజు స్వామి, సోమ శంకర్, సీనియర్ నాయకులు తడకమళ్ళ శ్రీధర్, కారింగు విజయ్, కోమటి ఓంకారం, పులకరం నాగరాజు, మంచుకొండ సాగర్, రావిరాల ఓంకారం, రాంశెట్టి, బూత్ అధ్యక్షులు చిట్టిప్రోలు వెంకటేశం, కారింగు రాజు, యువమోర్చ నాయకులు భూతరాజు రామకృష్ణ, బోయపల్లి కిరణ్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



# ఆదర్శంగా నిలిచిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు

**కల్వకుర్తి జూన్ 16 సమయజ్యోతి**

కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు అవ్వారీ శ్రీనివాసులు తన కుమారుని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మార్చాల లో ఏడవ తరగతిలో చేర్పించడం జరిగింది. నేటి పరిస్థితుల్లో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతున్నదని ప్రభుత్వం అన్ని విధాల పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తున్నదని ప్రభుత్వ పాఠశాలల పట్ల నమ్మకాన్ని కల్పించడానికి తన యొక్క కుమారుని మార్చాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేర్పించడం జరిగిందని ఉపాధ్యాయుడు శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి సి హెచ్ వెంకట రమణ మాట్లాడుతూ తన కుమారుని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి అందరికీ ఆదర్శంగా నిలిచారని ప్రతి ఒక్కరూ ఆ దిశగా ఆలోచించి ప్రభుత్వ పాఠశాలల అభ్యున్నతికి పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీలత,శ్రీనివాసులు,సి నారాయణ, యాదయ్య, గోపాల్, పాండు, శ్యామలాదేవి పాల్గొన్నారు.




# టీడబ్ల్యూజెఎఫ్ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

**టీడబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ద్యావర సంజీవ రాజు**

**ఈనెల 18న టీడబ్ల్యూజెఎఫ్ జగిత్యాల జిల్లా మహాసభలు**

**వర్కింగ్ జర్నలిస్ట్ లకు ఫెడరేషన్ గుర్తింపు కార్డులను అందజేసిన జిల్లా సమన్వయ కమిటీ**

**జగిత్యాల టౌన్,జూన్ 16సమయజ్యోతి.**

ఈనెల 18న నిర్వహించుకోబోయే టీడబ్ల్యూజెఎఫ్ జగిత్యాల జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని టీడబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ద్యావర సంజీవ రాజు ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో జర్నలిస్ట్ ఫెడరేషన్ నిర్మాణంలో భాగంగా సభ్యత్వం,ఎన్నికలు, మహాసభల నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన సమన్వయ కమిటీ శనివారం సమావేశం అయ్యిందని కమిటీ నాయకులు ఈనెల 18వ తేది బుధవారం జిల్లా మహాసభలు నిర్వహించడం జరుగతుందని, అదేరోజు జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవాలని కమిటీ తీర్మానం చేసినట్లు సంజీవ రాజు వెల్లడించారు. కావున జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్ట్ లు ఫెడరేషన్ సభ్యత్వం తీసుకొని మహాభలకు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. అనంతరం జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్ట్ లకు ఫెడరేషన్ జిల్లా సమన్వయ కమిటీ నాయకులు యూనియన్ గుర్తింపు కార్డులను అందజేశారు. ఈకార్యక్రమంలో సమన్వయ కమిటీ సభ్యులు ఎన్నం కిషన్ రెడ్డి,ఆముద లింగారెడ్డి, రేణికుంట శ్రీనివాస్,రాగం రమేష్ తోపాటు ఫెడరేషన్ నాయకులు మేన్నేని రవీందర్ రావు, అనంతుల కాంతారావు, రాజమౌళి సభ్యులు మాణిక్యం గంగాధర్, వెంకటేష్, పిప్పరి శ్రీనివాస్, శ్రీగద్దెల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# భక్తుల పాలిట కొంగు బంగారం.... శుభప్రదుడు శ్రీ వెంకటేశ్వర కాలనీ శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ...

**- దేవాలయ వార్షికోత్సవ మహోత్సవ వేడుకలు ఈనెల 18న...**

**కరీంనగర్ సమయజ్యోతి**

తిమ్మాపూర్ మండలం అలుగునూర్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గల శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి, శ్రీరామ సాయి , శ్రీ సంతాన నాగేంద్ర స్వామి దేవాలయ 14వ వార్షికోత్సవ వేడుకలను 18 వ తేదీ బుధవారం రోజున అంగరంగ వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమం , అన్న ప్రసాద వితరణ చేపట్టనున్నట్లు ఆలయ అధ్యక్షులు చిందం నరసయ్య తెలిపారు. శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయ వార్షికోత్సవ మహోత్సవ వేడుకలకు అశేష సంఖ్యలో తరలివచ్చే భక్తుల కోసం ఆలయ నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. ఎంతో విశిష్టత, ప్రాముఖ్యత కలిగిన శ్రీ వెంకటేశ్వర కాలనీ శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి .సమస్త భక్తుల పాలిట కొంగు బంగారం మారి శుభప్రదుడు గా నిలిచారు. ప్రధానంగా శ్రీరామ భక్తుడైన ఆంజనేయ స్వామి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. మనకు ఎక్కువ భయం వేసిన ఏదైనా జరిగిన వెంటనే శ్రీ ఆంజనేయం, ప్రసన్న ఆంజనేయం అంటూ హనుమంతుని తలుచుకుంటాం. అంజన్నను స్మరిస్తే సకల, భూత , ప్రేత, పిశాచ భయాలు తొలగిపోతాయి.

ముఖ్యంగా శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామినీ కొలిచేవారికి శివ, విష్ణు ఇద్దరు దేవతలను ఆరాధించిన ఫలితం దక్కుతుంది. ఎంతో విశిష్టత కలిగిన శ్రీ పంచముఖ ఆంజనేయస్వామినీ నిష్టతో ఆరాధిస్తే అన్ని వ్యాధులు, పీడలు , బాధలు తొలగిపోతాయని భక్తులు ప్రగాఢంగా విశ్వసిస్తున్నారు. పంచముఖాలలో ఉండే స్వామివారి ముఖానికి ఒక్కో గుణం ఉంటుంది. అయితే హనుమంతుడు ప్రధాన ముఖంగా ఉంటుంది. ఈ ముఖాన్ని చూస్తే ఇష్ట సిద్ధి కలుగుతుంది. నృసింహుహ ముఖం అభీష్ట సిద్ధి కలుగుతుంది. సమస్త కష్టాలను నాశనం చేసే శక్తి ఉంటుంది. కుడివైపు చివరన ఉండే వరాహ ముఖం దాన ప్రవృత్తిని, ఎడమవైపు చివరన ఉండే హయగ్రీవముఖం సర్వవిద్యలను కలుగజేస్తాయి. అందుకే పంచముఖ ఆంజనేయస్వామి దర్శనం అన్ని విధాల శుభమని పురాణాలు చెబుతున్నాయి. అలాగే శ్రీ పంచముఖ హనుమాన్ కి ఉన్న 10 చేతుల్లోని ఆయుధాలు భక్తులను సదా రక్షిస్తాయి. నాలుగు దిక్కులతో పాటు పైనుంచి వచ్చే విపత్తుల నుంచి భక్తులను కాపాడేందుకు స్వామి పంచముఖంగా దర్శనమిస్తారు. అందుకే శ్రీ వెంకటేశ్వర కాలనీలోని శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి శుభప్రదుడుగా ,భక్తుల



పాలిట కొంగు బంగారం గా నిలిచారు. అలాగే శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో కొలువుదీరిన శ్రీ పట్టాభి సీత రామచంద్రస్వామి, శ్రీ ఆదిత్యాది నవగ్రహా అధిపతి దేవతలు (సతీ సమేత నవగ్రహది దేవతలు) , శ్రీ శివాలయం, శ్రీ సంతాన నాగేంద్ర స్వామి (శ్రీ సుబ్రహ్మణ్యస్వామి), శ్రీ సాయిబాబాలను దర్శించుకోవడానికి నిత్యం ఎంతోమంది భక్తులు తరలివస్తుండడంతో, ఇక్కడి ప్రాంతం ధార్మిక, ఆధ్యాత్మిక క్షేత్రంగా విరాజిల్లుతుంది. వేద పండితులు



శ్రీ తిరునగిరి వెంకటాద్రి స్వామి, శ్రీ తిరునగిరి చక్రధర స్వామి ల ఆధ్వర్యంలో బుధవారం రోజున జరిగే వార్షికోత్సవ మహోత్సవ వేడుకలు ప్రత్యేక పూజ, హోమ, అభిషేక కార్యక్రమాల్లో సమస్త భక్తులు పాల్గొని , తీర్థ అన్నప్రసాద లను స్వీకరించాలని శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ధర్మకర్తల సేవా సమితి అధ్యక్షులు చిందం నరసయ్య విజ్ఞప్తి చేశారు.

# ముత్యాలమ్మ ఆలయ నిర్మాణానికి లక్ష రూపాయల విరాళం

**- యాచారం మండలం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్**

**ఇబ్రహీంపట్నం, 16 జూన్ సమయజ్యోతి**

రంగారెడ్డి జిల్లా, మాల్ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్నటువంటి బేడ బుడగ జంగాల కాలనీలో శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ ఆలయ గుడి నిర్మాణానికి రూ 1,00,000 రూపాయలు యాచారం మండలం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ ముదిరాజ్ ఇవ్వడం జరిగింది. బట్టు శ్రీనివాస్ మాట్లాడుతూ. భవిష్యత్తులో బేడా బుడగ జంగాల కులస్తులకు అండగా ఉంటానని మాల్ గ్రామ పంచాయతీ అభివృద్ధికి తన వంతు బాధ్యతగా సహాయ సహకారాలు అందిస్తానని చెప్పడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం సేవాదళ్ ఉపాధ్యక్షులు గొల్లపల్లి భాస్కర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొప్పుల వెంకటేష్ గౌడ్ బేడ బుడగ జంగాల సంగం అధ్యక్షులు కడమంచి రాజు ఉపాధ్యక్షులు ఆన రాశి రాజు ప్రధాన కార్యదర్శి ఆనరాశి శ్రీనివాస్ కార్యదర్శి ఆన రాశి మురళి కడమంచి శివ యూత్ అధ్యక్షులు ఇప్ప అంజి ఉపాధ్యక్షులు మోతే రమేషు మిరియాల కృష్ణ మిర్యాల రమేష్ కడమంచి జంగయ్య కడమంచి యాదగిరి నిదాన కవి శివ ఇప్ప కృష్ణ ఇప్ప రామాంజనేయులు ఇప్ప మహేందర్ మోతే కృష్ణ మిర్యాల గోపి ఇ ప్ప శివ కడమంచి శివశంకర్ కడమంచి వినయ్ ఆనరాశి అజయ్ ఇప్ప అంజి స్వరాజ్ ఇప్ప రాజు ఆనరాసి చందు మోతే ఈశ్వర్ ఇప్ప సంజీవ సంఘంసభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ను కలిసిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**జగిత్యాల టౌన్ జూన్ 16సమయజ్యోతి.**

ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రిగా నియాకమైన వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు ను సోమవారం వారి కార్యాలయం లో కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అనంతరం రాష్ట్రంలో విత్తనాల విషయంలో నాణ్యత పాటించాలని సీడ్ కంపెనీ వారికి స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని కోరారు.జగిత్యాల రూరల్ మండలం లక్ష్మి పూర్ సీడ్ ప్రాసెస్ యూనిట్ మంజూరై చాలా సంవత్సరాలు గడుస్తుంది అని,సీడ్ ప్రాసెస్ యూనిట్ పాత బకాయిలు మంజూరు చేసి,సీడ్ ప్రాసెస్ యూనిట్ ను త్వరిత గతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని,సంబంధిత అధికారులకు ఆదేశాలివ్వాలని కోరగా వ్యవసాయ శాఖ మంత్రి సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ తెలిపారు.ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వెంట గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి ఉన్నారు.



# అమ్మ మాట అంగన్వాడి బాట

**చండూరు జూన్ 16 సమయజ్యోతి :**

నల్గొండ జిల్లా చండూరు మున్సిపాలిటీ పరిధిలోని అంగన్వాడి స్కూల్లో అమ్మ మాట - అంగన్వాడి బాట కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పిల్లలను ఆహ్వానించడం, అక్షరాభ్యాసం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిడిపిఓ లావణ్య కుమారి హాజరయ్యారు. సిడిపిఓ మాట్లాడుతూ 3-6 సంవత్సరాల పిల్లలను అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించాలని ,ప్రభుత్వం పిల్లలకు ఆట,పాటలతో కూడిన మెటీరియల్ అందించడం జరిగింది. ప్రతి ఒక్కరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాలలో ఇకనుండి వారానికి రెండు రోజులు ఎగ్ బిర్యానీ అందించడం జరుగుతుంది. పోషణ వాటికలో భాగంగా కూరగాయల గింజలను నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎసిడిపిఓ వెంకటమ్మ,సూపర్వైజర్ యాదమ్మ, అంగన్వాడీ టీచర్లు సునీత, కేదారి, జగదీశ్వరి, విజయనిర్మల ,మన్నెమ్మ, సునీత ,ఆయాలు కృష్ణవేణి, సరస్వతి ,సంధ్య , మునిషా వీరితోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





# నిరుపేద ఆర్య వైశ్యుల గృహ నిర్మాణాన్ని చేపట్టిన

**- ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ - ఉప్పల వెంకటేష్**

**కల్వకుర్తి జూన్ 16 సమయజ్యోతి**

కల్వకుర్తి పట్టణంలోని ఇద్దరు నిరుపేద ఆర్యవైశ్య కుటుంబాలకు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు,మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ 2 కుటుంబాలకు ఇంటి నిర్మాణం కోసం భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్మిక సంఘం అధ్యక్షులు సూర్యప్రకాష్ రావు, పట్టణ అధ్యక్షుడు బావండ్ల మధు,మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీశైలం, తెలంగాణ జాగృతి అధ్యక్షుడు దారమోని గణేష్, భగత్ సింగ్, అల్లుడు కృష్ణ.కల్వకుర్తి ఆర్యవైశ్య సంఘం నాయకులు, ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షుడు గంధం కిరణ్ ప్రసాద్, పట్టణ అధ్యక్షుడు వాస శేఖర్, ప్రధాన కార్యదర్శి సంబు ముత్యాలు,జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి పూరి రమేష్,ఆర్గనైజింగ్ కార్యదర్శి కొండూరు కృష్ణయ్య, యువజన సంఘం అధ్యక్షుడు సంబు తరుణ్, కోశాధికారి గుండ్ల రేవంత్, సంఘం నాయకులు గందె రవి, బచ్చు మురళి,రాము, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# యోగా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలి

## విశాఖ యోగా దినోత్సవంతో గిన్నీస్ రికార్డు-విశాక బీచ్‌లో యోగా ఏర్పాట్లు పరిశీలన

### అధికారులకు పలు సూచనలు చేసిన బాబు

**విశాఖపట్నం,జూన్16సమయజ్యోతి:**

యోగా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలనేదే ప్రభుత్వ ఉద్దేశమని సీఎం చంద్రబాబు అన్నారు. ఆఫ్‌లైన్, ఆన్‌లైన్‌లో నిరంతర శిక్షణ ఇచ్చేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. విశాఖలో ఈ నెల 21న నిర్వహించబోతున్న యోగా దినోత్సవ ఏర్పాట్లపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. యోగా దినోత్సవ ఏర్పాట్లపై స్పెషల్ చీఫ్ సెక్రటరీ కృష్ణబాబు సీఎంకు వివరించారు. భద్రత ఏర్పాట్లపై డీజీపీ హరీశ్‌గుప్తా వివరించారు. అనంతరం చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ.. పదేళ్ల తర్వాత అతిపెద్ద యోగా కార్యక్రమం చేపడుతున్నాం. వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డులకు ఎక్కేలా ఏర్పాట్లు పర్యవేక్షించాలి. సెక్రటేరియట్ యూనిట్ సిబ్బంది పర్యవేక్షణ ఏర్పాట్లు చేయాలి. క్షేత్రస్థాయిలో ఇతర సిబ్బందిని ఏర్పాటు చేస్తే జవాబుదారీతనం ఉండదు. సెక్రటేరియట్ సిబ్బంది, పోలీసులు సమన్వయంతో పని చేయాలి. యోగా నిర్వహణలో కొత్త రికార్డు సృష్టించబోతున్నాం. దాదాపు 3.4 లక్షల మందికి ఒకే ప్రాంతంలో ఏర్పాట్లు చేస్తున్నాం' అని చంద్రబాబు అన్నారు. అంతకుముందు యోగా కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను సీఎం పరిశీలించారు. ఆర్కే బీచ్ వద్దకు వెళ్లి జిల్లా అధికారులతో మాట్లాడి పలు సూచనలు చేశారు. వీఐపీల భద్రత తదితర అంశాలపై అధికారులు సీఎంకు వివరించారు. విశాఖపట్నం నగరంలో నిర్వహించే యోగా కార్యక్రమంతో సరికొత్త రికార్డ్ సృష్టించ బోతున్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. బీచ్ రోడ్ నుంచి రుషికొండ వరకూ ఏర్పాట్లు ఎలా జరుగుతున్నాయో అధికారులను అడిగి ముఖ్యమంత్రి తెలుసుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలను సీఎంకు అల్లూరి జిల్లా కలెక్టర్ దినేశ్, ఐపీఎస్ అధికారులు వివరించారు. అనంతరం ఆంధ్ర యూనివర్సిటీలో మంత్రుల కమిటీ, అధికారులతో ముఖ్యమంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు జారీ చేశారు. సెక్రటేరియట్ యూనిట్‌గా సిబ్బంది పర్యవేక్షణపై ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో ఇతర సిబ్బందిని నియమిస్తే జవాబుదారీ ఉండదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. సెక్రటేరియట్ సిబ్బంది, పోలీసులు సమన్వయంతో పనిచేయాలని సీఎం చంద్రబాబు సూచించారు. వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్‌లోకి యోగా కార్యక్రమం ఎక్కేలా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. ఆఫ్‌లైన్, ఆన్‌లైన్‌లో నిరంతర శిక్షణ ఇచ్చేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. దాదాపు 3.4 లక్షల మంది ఒకే చోట యోగా చేయడానికి ఏర్పాట్లు చేశామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. విశాఖలో ఐదు లక్షల మందితో యోగా కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఒక్కచోటే మూడు లక్షల మందితో యోగా చేసేలా ఏర్పాట్లు చేశామని అన్నారు. ఏపీవ్యాప్తంగా రెండు కోట్ల మంది యోగా డేలో పాల్గొంటారని చెప్పారు. యోగా డేలో నేవీ 11 యుద్ధ నౌకలను ప్రదర్శిస్తోందని ముఖ్యమంత్రి వివరించారు. ఒక చారిత్రక కార్యక్రమానికి విశాఖపట్నం వేదిక అవుతోందని అన్నారు. 11ఏళ్ల యోగా డేకు విశాఖ అనువైన ప్రదేశమని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. 'ప్రశాంతతకు, పాజిటివ్ యాటిట్యూడ్‌కు నిలయం విశాఖపట్నం. ఇక్కడి ప్రజలకు ఒక పిలుపునిస్తే దాన్ని పాటిస్తారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం విశాఖలో చేయాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ



కోరారు. విశాఖపట్నం యోగాకు అనువైన ప్రదేశం. యోగ అందరి జీవితాల్లో భాగం కావాలి. ఒత్తిడి, ఆరోగ్య సమస్యలు యోగా ద్వారా తగ్గుతాయి. యోగా అనేది వారసత్వ సంపద.. ప్రజల భవిష్యత్తు కోసం చేస్తున్న పెద్ద ఈవెంట్ ఇది. అందరూ అన్నివర్గాల ప్రజలు భాగస్వాములు కావాలని కోరుతున్నాం. యోగా ప్రివెంటివ్ హెల్త్‌కి బాగా ఉపయోగపడుతుంది. యోగా ద్వారా మన కోసం మనం సమయం కేటాయించాలి. యోగాకి చదువు అక్కరలేదు కామన్‌సెన్స్ ఉంటే సరిపోతుంది. హెల్తీ వెల్తీ హ్యాపీ సొసైటీ కోసం పనిచేస్తున్నాం. ప్రధానమంత్రి నరేంద్రమోదీ యోగా ఎక్కువగా ప్రమోట్ చేస్తున్నారు.ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ మా లక్ష్యం' అని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. 'విశాఖపట్నం ఒక ప్రాంతంలోని 3.5 లక్షల మంది.. విశాఖ అంతట కలిపి 5 లక్షల మంది పాల్గొంటున్నారు. రాష్ట్రవ్యాప్తంగా రెండు కోట్ల మంది పాల్గొంటున్నారు. యోగా ద్వారా గిన్నిస్ రికార్డుతో పాటుగా సుమారుగా 22 రికార్డులు నమోదు చేయబోతున్నాం. వర్షం వస్తే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కూడా చేశాం. ప్రస్తుతం వర్షం వచ్చేందుకు ఆస్కారం లేదు. సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నేచురోపతి అండ్ యోగా చేయాలని ఆలోచన చేస్తున్నానీ. సమర్థవంతంగా, నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. ప్రజలు, ప్రజా ప్రతినిధులు భాగస్వాములు కావాలి. ఈ కార్యక్రమం తదనంతరం కూడా యోగాని కొనసాగిస్తాం' అని సీఎం చంద్రబాబు వెల్లడించారు. అంతకుముందు విశాఖ చేరుకున్న సీఎం చంద్రబాబుకు పలువురు రాష్ట్ర మంత్రులు కందుల దుర్గేశ్, వంగలపూడి అనిత, గుమ్మిడి సంధ్యారాణి, డోలా బాలవీరాంజనేయస్వామి, కొండపల్లి శ్రీనివాస్, కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు స్వాగతం పలికారు.

# మోడీపై నమ్మకంతోనే మూడుసార్లు విజయం

### భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి

**రాజమహేంద్రవరం,జూన్16సమయజ్యోతి:**

ప్రజలు తమపై నమ్మకంతో కేంద్రంలో మూడుసార్లు ఎన్డీయే కూటమిని గెలిపించారని భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. మోడీ అంటే ఓ నమ్మకమని అన్నారు. అవినీతి రహిత పాలన అందిచిన ఘనత మోడీదేనని అన్నారు. ప్రభుత్వ సుపరిపాలన, పేదల సంక్షేమంపై రాజమహేంద్రవరంలో ఆమె సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. '2047 నాటికి మనం 'వికసిత్ భారత్' లక్ష్యాన్ని చేరుకోవాలి. ప్రధాని మోదీ ఏ పథకం చేపట్టినా పేదలను కేంద్ర బిందువుగా చేసుకుని కార్యక్రమాలు చేపడతారు. గతంలో కేవలం ఏడు కోట్ల మంది మాత్రమే బ్యాంకింగ్ రంగానికి దగ్గరగా ఉండేవారు. ప్రస్తుతం 52 కోట్ల మందికి సేవలు అందుతున్నాయి. దేశవ్యాప్తంగా 15 కోట్ల మందికి జలజీవన్ మిషన్ కింద మంచినీటి సరఫరా జరుగుతోంది. 12 కోట్ల మందికి మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాం' అని పురందేశ్వరి తెలిపారు. ఎపిలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ సుపరిపాలన అందిస్తోందని అన్నారు. ప్రజలకు మెరుగైన పాలన అందించే కృషి జరుగుతోందని అన్నారు.



# జగన్ అంటే నమ్మకం- చంద్రబాబు అంటే మోసం

## తప్పడు వాగ్దానాలను తెలిపేందుకే పుస్తకం

### మాజీమంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్

**విజయవాడ,జూన్16సమయజ్యోతి:**

జగన్ అంటే నమ్మకం- చంద్రబాబు అంటే మోసం అనే పుస్తకాన్ని మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం కాలం గడుస్తున్న ప్రభుత్వం చేసిన తప్పుడు వాగ్దానాలు ప్రజలకు తెలిసే విధంగా పుస్తకాన్ని ఏర్పాటు చేశాం అన్నారు. కూటమి సర్కార్ కేవలం వైసీపీ పార్టీని ఇబ్బంది పెట్టడం, వైసీపీ కార్యకర్తలని అరెస్టు చేసే పనిలోనే బిజీగా ఉన్నారని వెల్లంపల్లి అన్నారు. ఇక, కూటమి ప్రభుత్వాన్ని దేని గురించి అయినా ప్రశ్నిస్తే అరెస్టు చేస్తున్నారు అని మాజీ మంత్రి వెల్లంపల్లి పేర్కొన్నారు. ఇక, తల్లికి వందనం అనే పేరుతో రూ. 13 వేల రూపాయలు వేస్తానని చెప్పిన చంద్రబాబు.. ఎంతమంది విద్యార్థులకు తల్లికి వందనం ఇచ్చాడో చెప్పాలని డిమాండ్ చేశారు. సూపర్ సిక్స్ పథకాల పేరుతో ప్రజలను మభ్యపెట్టి ఓట్లు వేయించుకుని, ఇప్పుడు అదే ప్రజలను మోసం చేస్తున్న చంద్రబాబు.. గతంలో జగన్మోహన్ రెడ్డి పరిపాలన చేసినప్పుడు.. ఈ రాష్ట్రం శ్రీలంక అయిపోతుంది, అప్పుల్లో కూరుకుపోయిందని తప్పుడు ప్రచారం చేశారు చంద్రబాబు.. మరి ఇప్పుడు ఈ సంవత్సర కాలంలో చంద్రబాబు ఎంత అప్పు చేసాడో ప్రజలు చెప్పాలి వెల్లంపల్లి శ్రీనివాస్ అడిగారు. అయితే, 40 ఏళ్ల ఎక్స్‌పీరియన్స్ ఉందని చెప్పుకొని తిరిగే చంద్రబాబు, దేశంలో మోడీ కంట నేనే సీనియర్ అని చెప్పుకునే ఆయన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి తెలియదా అని వైసీపీ నేత వెల్లంపల్లి పేర్కొన్నారు. చంద్రబాబు అంటే పథకాలు అమలు చేయని వ్యక్తి.. ప్రజలు ఎవరికీ పథకాలు కూడా పథకాలు రావు.. ఎంతసేపు రెడ్ బుక్ అని భయపెట్టేలని తిరుగుతున్నారు.. ఎవరు భయపడడానికి సిద్ధంగా లేరు అన్నారు. గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు ఈ పుస్తకాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలందరికీ చేరే విధంగా కృషి చేస్తామని వెల్లంపల్లి శ్రీనివాస్ చెప్పుకొచ్చారు.

# జగన్ పల్నాడు జిల్లా పర్యటనకు చిత్రవిచిత్రమైన ఆంక్షలు

### ప్రభుత్వ తీరుపై మండిపడ్డ

### మాజీమంత్రి అంబటి రాంబాబు

**గుంటూరు,జూన్16సమయజ్యోతి:**

జగన్ పల్నాడు జిల్లా పర్యటనకు పోలీసులు చిత్రవిచిత్రమైన ఆంక్షలు పెట్టే ప్రయత్నం చేస్తున్నారు అని వైసీపీ మాజీమంత్రి అంబటి రాంబాబు పేర్కొన్నారు. పోలీసుల వేధింపులకు ఆత్మహత్యకు పాల్పడ్డ వైసీపీ కార్యకర్త నాగ మల్లేశ్వరరావు కుటుంబ సభ్యులను జగన్ పరామర్శించ నున్నారు. ఆయన పర్యటనకు అనుమతి తీసుకోవాలని ఒత్తిడి చేస్తున్నారు.. జగన్ ఇంట్లో నుంచి బయటకు వస్తే ఊరుకోం అనేలా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. పొదిలి పర్యటనలో పొగాకు రైతులను పరామర్శించేందుకు వెళ్ళారు.. అక్కడ నలుగురు మహిళల్ని పెట్టి నల్ల బెలూన్లతో జగన్ కి వ్యతిరేకంగా నిరసన తెలియజేశారు.. వాళ్ళే రాళ్ళు వేసి మావాళ్ళ మీద కేసులు పెట్టారు అని అంబటి రాంబాబు ÷ర్ అయ్యారు.అయితే,పోలీసుల వేధింపుల వల్ల ఆత్మహత్య చేసుకున్న నాగమల్లేశ్వరరావు కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పేందుకు జగన్ వస్తున్నారని మాజీమంత్రి అంబటి రాంబాబు తెలిపారు. జగన్ వెళ్తున్నారంటే అనేక మంది అనుసరిస్తారు.. వైఎస్సార్ బిడ్డగా జగన్ కోసం జనం వస్తారు.. పార్టీ కార్యకర్త మృతి చెందారు.. కాబట్టే వాళ్ళ కుటుంబ సభ్యులను పరామర్శకు వెళ్తున్నారు.. ఇక, జగన్ బయటకు వస్తున్నాడంటే చంద్రబాబు, లోకేష్ భయపడుతున్నారు అని ఎద్దేవా చేశారు. మేం ఇన్ని పర్యటనలకు వెళ్ళాం.. ఎక్కడైనా లా అండ్ ఆర్డర్ సమస్య వచ్చిందా అని ప్రశ్నించారు. జగన్ పర్యటనలు భగ్నం చేయాలనే కుట్రలు చేస్తున్నారని అంబటి రాంబాబు ఆరోపించారు. మిస్టర్ లోకేష్, మిస్టర్ చంద్రబాబు అధికారం ఉంది కదా అని మీ ఇష్టం వచ్చినట్లు చేస్తున్నారు అని అంబటి రాంబాబు పేర్కొన్నారు. ఓ పక్క కేసులు పెడతారు.. మాపైనే దాడులు చేస్తారు.. ప్రజాస్వామ్యంలో ఎన్నాళ్లు సాగుతుందో మేము చూస్తామని అన్నారు. మీరు చేసిన వాగ్దాన భంగాలు ప్రజల్లోకి తీసుకువెళ్తున్నాం.. మీరు ఎన్నాళ్లు అనిచి వేస్తారో మేము చూస్తామని తెలిపారు. జగన్ కు ప్రజల్లో జనాదరణ పెరుగుతుంది.. ఇప్పటి వరకు చంద్రబాబు వెన్నుపోటు మంచితనాలు చాలా చూశాం.. భయపడితే రాజకీయాలు చేయలేం అని మాజీ మంత్రి అంబటి రాంబాబు చెప్పుకొచ్చారు.

# కాకాణి బెయిల్ పిటిషన్ వాయిదా

**నెల్లూరు,జూన్16సమయజ్యోతి:**

క్వార్ట్జ్ అక్రమ తరలింపు వ్యవహారం కేసులో మాజీ మంత్రి, వైకాపా నేత కాకాణి బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా పడింది. నెల్లూరు ఎస్సీ, ఎస్టీ మెజిస్ట్రేట్ కోర్టు విచారణను ఈ నెల 18కి వాయిదా వేసింది. వైకాపా ప్రభుత్వ హయాంలో పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా పొదలకూరు మండలంలో ప్రభుత్వ భూమిని ఆక్రమించి, అక్రమంగా క్వార్ట్జ్ ఖనిజాన్ని తవ్వి తరలించారంటూ మైనింగ్ అధికారి బాలాజీ నాయక్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఫిబ్రవరి 16న పొదలకూరు పోలీసులు గోవర్ధన్‌రెడ్డిపై కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఎస్సీ, ఎస్టీ చట్టం సెక్షన్లను కూడా కేసులో జోడించారు. ఈ కేసులో కాకాణి నాలుగో నిందితుడి (ఏ4)గా ఉన్నారు.

# జైలు నుంచి కొమ్మినేని విడుదల

**గుంటూరు,జూన్16సమయజ్యోతి:**

సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావు జైలు నుంచి విడుదలయ్యారు. గుంటూరు జైలు నుంచి సోమవారం సాయంత్రం ఆయన విడుదలయ్యారు. సాక్షి ఛానెల్ డిబేట్‌లో అమరావతి మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ అక్రమ కేసు బనాయించిన గుంటూరు తుళ్లూరు పోలీసులు.. కొమ్మినేనిని అరెస్టు చేశారు. అయితే ఈ అరెస్టుపై శుక్రవారం విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు.. కొమ్మినేనిని వెంటనే విడుదల చేయాలంటూ బెయిల్ మంజూరు చేసింది. కాగా, కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్ట్ అక్రమమంటూ దాఖలైన పిటిషన్‌ను జస్టిస్ పీకే మిశ్రా, జస్టిస్ మన్మోహన్‌లతో కూడిన ధర్మాసనం గత శుక్రవారం విచారణ జరిపింది. 'టీవీ డిబేట్‌లో నవ్వినంత మాత్రాన అరెస్ట్ చేస్తారా?. అలాగైతే కేసుల విచారణ సందర్భంగా మేమూ నవ్వుతుంటాం. వాక్ స్వాతంత్రాన్ని రక్షించాలి. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలి. విశ్లేషకుడి వ్యాఖ్యలతో కొమ్మినేనికి ఏం సంబంధం?. ఆయన్ని వెంటనే విడుదల చేయండి' అని స్పష్టం చేసిన ద్విసభ్య ధర్మాసనం.. బెయిల్‌ను మంజూరు చేసింది.

# ఎమ్మెల్స్‌లో అమలాపురం అమ్మాయి టాపర్

**అమలాపురం,జూన్16సమయజ్యోతి**

అమెరికా వాషింగ్టన్ విశ్వ విద్యాలయానికి చెందిన ఫాస్టర్ స్కూల్ ఆఫ్ బిజినెస్ నుంచి అమలాపురం అమ్మాయి చావలి శ్రీకావ్య ఎమ్మెస్ డిగ్రీలో టాపర్‌గా నిలిచింది. ఆమె కోనసీమ సైన్స్ పరిషత్ అధ్యక్షుడు డాక్టర్ సీవీ సర్వేశ్వరశర్మ మనమరాలు. అమెరికాలోని ఆ స్కూల్‌లో శనివారం జరిగిన కాన్వగేషన్‌లో శ్రీకావ్యకు ఎమ్మెస్ డిగ్రీతోపాటు మాస్టర్ ఆఫ్ సప్లై చైన్ మేనేజ్‌మెంట్ డిగ్రీ ప్రదానం చేశారు. శ్రీకావ్య ఇప్పటికే వివిధ దేశాల్లో పోస్ట్ గ్రాడ్యుయేట్స్ చేసింది. హైదరాబాద్ జేఎన్టీయూ నుంచి ఎంటెక్, స్వీడన్ ÷-లబెకింజ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుంచి టెలీ కమ్యూనికేషన్స్ సిస్టమ్‌లో ఎమ్మెస్ డిగ్రీ చేసింది. కోచ్ కోడ్ ఇండియన్ ఇనిస్టిట్యూట్ నుంచి ఎంబీఏ చేసింది. ఈ ఇనిస్టిట్యూట్‌లో శ్రీకావ్య ఆటోమేషన్ ఆఫ్ క్లౌడ్ హోస్టెడ్ అప్లికేషన్స్ అనే పరిశోధనా పత్రాన్ని సమర్పించింది. ఈమె స్పోర్ట్స్‌లో కూడా విజేతే. జాతీయ స్థాయి ఎయిర్ రైఫిల్ షూటర్‌గా, తెలంగాణ రాష్ట్రం నుంచి అఖిల భారత పది మీటర్ల మహిళా షూటింగ్ చాంపియన్ షిప్ గెలుచుకుంది.

# సిఎం హెలికాప్టర్‌లో సాంకేతిక సమస్యలు

### సమగ్ర నివేదిక ఇవ్వాలని డిజిపి ఆదేశాలు

**అమరావతి,జూన్16సమయజ్యోతి:**

ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లాల పర్యటనలకు తరచూ వాడే హెలికాప్టర్‌లో సాంకేతిక సమస్యలు వస్తుండటంతో అధికారులు అప్రమత్తమయ్యారు. దీనిపై సమగ్ర నివేదిక ఇవ్వాలని ఇంటెలిజెన్స్ చీఫ్‌కు డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా ఆదేశించారు.తాజాగా రాష్ట్ర పర్యటనకు వచ్చిన కేంద్ర మంత్రి పీయూష్ గోయల్.. అమరావతి నుంచి ఆ హెలికాప్టర్‌లోనే తిరుపతి వెళ్లారు. అక్కడి నుంచి కృష్ణపట్నం పోర్టుకు ఇదే హెలికాప్టర్‌లో వెళ్లేలా షెడ్యూల్ ఖరారు చేశారు. అయితే, ఆయన తిరుపతిలో హెలికాప్టర్ ఎక్కిన తర్వాత సాంకేతిక లోపం బయటపడింది. సీఎం చంద్రబాబు జిల్లా పర్యటనలకు వెళ్తున్నప్పుడు జీఎంఆర్ సంస్థకు చెందిన హెలికాప్టర్‌ను వాడుతుంటారు. అయితే, ఈ హెలికాప్టర్‌తో తరచూ సాంకేతిక సమస్యలు తలెత్తడంతో అధికార వర్గాలు ఆందోళన వ్యక్తం చేశాయి. ఈ నేపథ్యంలో కృష్ణపట్నం పర్యటనను కేంద్ర మంత్రి రద్దు చేసుకున్నారు. తరచూ ఈ హెలికాప్టర్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తుతున్న నేపథ్యంలో హెలికాప్టర్ వినియోగించవచ్చా? లేదా?స్పష్టంగా పేర్కొంటూ ఒక నివేదిక ఇవ్వాలని ఇంటెలిజెన్స్ చీఫ్‌కు డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా ఆదేశాలు జారీ చేశారు.

# గుంతలోకి దిగి ఇద్దరు బాలల మృతి

**పార్వతీపురం,జూన్16సమయజ్యోతి:**

చేపలు పట్టేందుకు గుంతలోకి దిగి ఇద్దరు బాలికలు మృతి చెందిన దుర్ఘటన పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం మండలంలో సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు అందించిన వివరాల ప్రకారం.. కురుపాం మండలం ఉరిడి పంచాయతీ బొడ్డమానుగూడ గ్రామ సమీపంలో ఇటుకలు తయారీ కోసం తవ్విన ఓ భారీ గుంత ఉంది. చేపలు పట్టడం కోసం మండంగి జెస్సిక(8), బిడ్డిక సునంద (10) అందులోకి దిగారు. గుంతలోని బురదలో చిక్కుకొని ఊపిరాడక ఇద్దరూ మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న ఇరువురు కుటుంబ సభ్యులు ఘటన స్థలానికి చేరుకొని బోరున విలిపించారు. లంకాజోడు గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో జెస్సిక 5వ తరగతి, బిడ్డిక సునంద 7వ తరగతి చదువుతున్నారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకున్నారు.

# విజయవాడలో 72 అడుగుల మట్టి మహాగణపతి

### పూజా కార్యక్రమంలో పాల్గొన్న నటుడు సుమన్

**విజయవాడ,జూన్16సమయజ్యోతి:**

విజయవాడలో 72 అడుగుల మట్టి మహాగణపతిని ఏర్పాటుకు పూనుకున్నారు. విజయవాడ లేబరు కాలనీ మైదానంలో డూండీ గణేశ్ సేవా సమితి ఆధ్వర్యంలో చేపట్టిన మట్టి మహాగణపతి విగ్రహ ఏర్పాటు కోసం సోమవారం శంకుస్థాపన చేశారు. ఇంతపెద్ద విగద్రహం మట్టితో చేయడం అభినందనీయమని సీనియర్ నటుడు సుమన్ అన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నటుడు సుమన్ మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించే విధంగా మట్టితో మహాగణపతిని తయారు చేయడం స్ఫూర్తినీయమన్నారు. అమరావతి రాజధాని నిర్మాణానికి ఎటువంటి విఘ్నాలు తలెత్తకుండా గణేశుని ఆశీస్సులు లభించాలని ఆకాంక్షించారు. ఎంపీ కేశినేని శివనాధ్ తనయుడు వెంకట్ మాట్లాడుతూ వినాయక చవితికి అందరూ పర్యావరణాన్ని పరిరక్షించేందుకు మట్టి ప్రతిమలకు పూజ చేయాలన్న స్ఫూర్తిని ఉభయ తెలుగు రాష్టాల్లో డూండీ గణేష్ సేవా సమితి కలిగించిందన్నారు. రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేష్ మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా 72 అడుగుల మట్టి మహాగణపతిని ఏర్పాటు చేసి భక్తుల మన్ననను పొందామన్నారు. ఈ కార్యక్రమంలో డూండీ గణేష్ సేవా సమితి కమిటీ సభ్యులు గడ్డం రవి, ముక్తేశ్వరరావు, సుబ్బారావు, కూటమి నాయకులు శివశర్మ లక్ష్మణరావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పేర్ని నానికి అరెస్ట్ వారంట్

**మచిలీపట్నం,జూన్16సమయజ్యోతి:**

మాజీ మంత్రి, వైసీపీ కీలక నేత పేర్ని నానికి మచిలీపట్నం కోర్టు అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. 2019లో తెలుగుదేశం కార్యకర్త చందు, శ్రీహర్షలపై ఏపీ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో సాక్షిగా పేర్ని నాని ఉన్నారు. విచారణకు రావాలని పలుమార్లు న్యాయస్థానం ఆదేశించినా.. కోర్టుకు రాకపోవడంతో పేర్ని నానిపై మచిలీపట్నం కోర్టు సీరియస్ అయింది. తదుపరి విచారణకు పేర్ని నానిని హాజరుపరచాలని పోలీసులని ఆదేశించింది. తదుపరి విచారణను సెప్టెంబర్ 19వ తేదీకి న్యాయస్థానం వాయిదా వేసింది.

# భారత్, ఇంగ్లండ్ ట్రోఫీకి నా పేరు పెట్టకండి

## దిగ్గజ క్రికెటర్ సచిన్ టెండూల్కర్

భారత్, ఇంగ్లాండ్ మధ్య 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ జూన్ 20 నుండి ప్రారంభం కానుంది. ఇంగ్లాండ్‌లో జరగనున్న ఈ సిరీస్ కోసం టీం ఇండియా పూర్తి స్థాయిలో కసరత్తు చేస్తోంది. ఇంతలో, ఇండియా-ఇంగ్లాండ్ సిరీస్‌ను కొత్త పేరుతో తెరపైకి తీసుకురావడానికి బీసీసీఐ, ఈసీబీ సన్నాహాలు చేస్తున్నాయి. దీనిలో భాగంగా, ఇండో-ఇంగ్లాండ్ సిరీస్‌కు 'టెండూల్కర్-ఆండర్సన్ ట్రోఫీ' అని పేరు పెట్టాలని నిర్ణయించారు.గతంలో, ఇంగ్లాండ్‌లో జరగనున్న ఈ ఇండియా-ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్‌ను 'పటౌడీ ట్రోఫీ' అని పిలిచేవారు. పటౌడీ ట్రోఫీని మొదటిసారి 2007లో ఆడారు. భారత క్రికెట్ దిగ్గజాలు ఇఫ్తికార్ అలీ ఖాన్ పటౌడీ, మన్సూర్ అలీ ఖాన్ పటౌడీల గౌరవార్థం ఇండో-ఇంగ్లాండ్ సిరీస్ కోసం ట్రోఫీకి పటౌడీ అని పేరు పెట్టారు.ఇండియా-ఇంగ్లాండ్ సిరీస్ కోసం పటౌడీ పేరును సచిన్ టెండూల్కర్, జేమ్స్ ఆండర్సన్ పేరును ఉంచాలని %దీజజ×-జుజదీ% ఇప్పుడు నిర్ణయించింది. ఈ నిర్ణయం తర్వాత, సచిన్ టెండూల్కర్ దిగ్గజ క్రికెటర్ వారసత్వాన్ని కొనసాగించాలని %దీజజ×%కి ప్రత్యేక విజ్ఞప్తి చేశారు.క్రిక్‌బజ్ నివేదిక ప్రకారం, సచిన్ టెండూల్కర్ బీసీసీఐ, ఇంగ్లాండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు అధికారులతో మాట్లాడి, ఇండియా-ఇంగ్లాండ్ సిరీస్‌కు తన పేరు పెట్టవద్దని అభ్యర్థించారు. అలాగే, మునుపటి పటౌడీ ట్రోఫీని ఇండో-ఇంగ్లాండ్ సిరీస్‌లో కొనసాగించాలని కూడా ఆయన అభ్యర్థించారు.ఇదిలా ఉండగా, గతంలో బీసీసీఐ కార్యదర్శిగా, ప్రస్తుతం అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) అధ్యక్షుడిగా ఉన్న జై షాకు సచిన్ టెండూల్కర్ కూడా భారత్-ఇంగ్లాండ్ సిరీస్‌లో పటౌడీ వారసత్వాన్ని కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై జే షా ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డుతో చర్చించారని, తదనుగుణంగా, ఇండో-ఇంగ్లాండ్ సిరీస్‌లో ఇచ్చే అవార్డుకు పటౌడీ పేరు పెట్టే అవకాశం ఉందని తెలిసింది. అంటే, ఇక్కడ టెండూల్కర్-ఆండర్సన్ ట్రోఫీతో పాటు, ఒక అవార్డుకు పటౌడీ పేరు పెట్టనున్నారు. భారత్, ఇంగ్లాండ్ మధ్య జరిగే టెస్ట్ సిరీస్ కోసం కొత్త ట్రోఫీని జూన్ 14న ఆవిష్కరించాల్సి ఉంది. అయితే, అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదం తర్వాత ఈ కార్యక్రమం వాయిదా పడింది. ట్రోఫీ ఆవిష్కరణ కార్యక్రమం జూన్ 20కి ముందే జరిగే అవకాశం ఉంది.





# క్రికెట్ నుంచి రిటైర్ అవమని విమర్శించారు

### నా లక్ష్యం తిరిగి భారత జట్టులో ఆడటమే

### భారత క్రికెటర్ కరుణ్ నాయర్

భారత క్రికెటర్? కరుణ్? నాయర్ ఎనిమిదేళ్ల తర్వాత మళ్లీ భారత జట్టులోకి రీ ఎంట్రీ ఇవ్వబోతున్నాడు. సుదీర్ఘ విరామం తర్వాత మళ్లీ జట్టులో ఆడే అవకాశం పొందాడు. ఈ నేపథ్యంలో తాజాగా జరిగిన ఇంటర్వ్యూలో రెండు సంవత్సరాల క్రితం జరిగిన ఓ ?సంఘటనను అతడు పంచుకున్నాడు. తనను అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్ అవమని ఓ ప్రముఖ క్రికెటర్ సూచించాడని అందులో చెప్పాడు. ఆర్థికంగా నమ్మకాన్నిచ్చే ఫ్రాంఛైజీ టీ20 లీగ్‌లు ఆడుకోమని తనకు సూచించాడని అందులో వివరించాడు. నాయర్? మాత్రం దేశవాళీల్లో రాణించి జాతీయజట్టులోకి తిరిగి ప్రవేశించాడు. ఈ నెల 20 నుంచి ఇంగ్లాండ్‌తో జరగనున్న ఐదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌కు భారత జట్టు తరపున ఎంపికయ్యాడు. టీమ్‌ఇండియా ప్రకటించిన 18 మంది సభ్యుల బృందంలో ఒకడిగా చోటు దక్కించుకున్నాడు.నాకు ఇప్పటికీ గుర్తుంది. ఓ ప్రముఖ భారత క్రికెటర్ రెండు సంవత్సరాల క్రితం నాకు ఫోన్ చేశాడు. నన్ను అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకోమన్నాడు. ఆర్థికంగా నమ్మకం కోసం విదేశీ టీ20 లీగుల్లో ఆడమని సూచించాడు. అతడు చెప్పినట్లు చేయడం సులువే. కానీ నా లక్ష్యం తిరిగి భారత జట్టులో ఆడటమే. ఈ సంఘటన రెండేళ్ల క్రితం జరిగింది. కానీ ఇప్పుడు నేను టీమ్ ఇండియాలో చోటు దక్కించుకున్నాను" అని ఇంటర్వ్యూలో కరుణ్ నాయర్ అన్నాడు. అతడు ప్రస్తుతం మంచి ఫామ్‌లో కనిపిస్తున్నాడు. తాజాగా ఇంగ్లాండ్ లయన్స్‌తో ఇండియా ఏ జట్టుతో తలపడినా అనధికారిక టెస్ట్ మ్యాచ్?లో అతడు అద్భుతంగా బ్యాటింగ్ చేసి డబుల్ సెంచరీ సాధించాడు.ప్రస్తుత భారత జట్టు కోచ్ గౌతమ్ గంభీర్ కూడా కరుణ్ నాయర్‌కు మద్దతుగా నిలుస్తున్నాడు. ఈ సందర్భంగా గంభీర్?, నాయర్?ను ఉద్దేశించి కొన్ని మాటలు మాట్లాడారు. 'మీరు ఎన్ని పరుగులు చేసినా అతి ముఖ్యమైన విషయం ఏమిటంటే ఎప్పటికీ వదులుకోని మనస్తత్వం. అదే మిమ్మల్ని తిరిగి జట్టులోకి తీసుకువచ్చింది. ఇది మొత్తం ప్రపంచానికి స్ఫూర్తినిచ్చే విషయం' అని అన్నాడు. అలాగే కౌంటీ క్రికెట్ ఆడిన అనుభవం ఉన్న కరుణ్ టీమ్‌ఇండియాకు ఎంతో మేలు చేస్తాడని గౌతమ్ గంభీర్ తన అభిప్రాయం వ్యక్తంచేశాడు.కరుణ్? నాయర్ 2023-2024 కౌంటీ ఛాంపియన్‌షిప్ సీజన్లలో నార్తాంప్టన్‌షైర్‌కు ప్రాతినిధ్యం వహించాడు. 10 మ్యాచ్‌ల్లో 736 పరుగులు చేశాడు. ఇందులో చిరస్మరణీయమైన ఓ డబుల్ సెంచరీ కూడా ఉంది. అలాగే 2024-2025 రంజీ ట్రోఫీలో విదర్భకు ప్రాతినిధ్యం వహించిన అతడు 16 ఇన్నింగ్స్‌ల్లో 863 పరుగులు చేశాడు. ఇందులో నాలుగు సెంచరీలు, రెండు అర్ధ సెంచరీలున్నాయి. విజయ్ హజారే ట్రోఫీలో ఎనిమిది ఇన్నింగ్స్‌లో ఏకంగా 779 పరుగులు చేశాడు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ 2024, 2025లో (టీ20) ఆరు ఇన్నింగ్స్‌ల్లో 255 పరుగులు చేశాడు.

# ఫైనల్ ఓటమికి జోష్ హేజిల్‌వుడ్ కారణం!

### మాజీ క్రికెటర్ మిచెల్ జాన్సన్

ఆస్ట్రేలియా టీమ్ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఓటమిపై మాజీ క్రికెటర్ మిచెల్ జాన్సన్ ఘాటుగా స్పందించాడు. జోష్ హేజిల్‌వుడ్ లాంటి ఆటగాళ్ల వల్లే ఆసీస్ ఓడిపోయిందని విమర్శించాడు. జాతీయ జట్టు ఆస్ట్రేలియాకు కీలకమైన వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ సమయంలో %ఖూ%లో %=జదీ% జట్టు కోసం ప్లేఆఫ్ మ్యాచ్‌లు ఆడటంపై జోష్ హేజిల్‌వుడ్‌ను టార్గెట్ చేశాడు. ఆస్ట్రేలియా క్రికెట్ జట్టు ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో ఓడిపోయిన మాజీలు భిన్నంగా స్పందిస్తున్నారు. దక్షిణాఫ్రికా ఫైనల్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ ఆస్ట్రేలియాను 5 వికెట్ల తేడాతో ఓడించి 27 సంవత్సరాల తర్వాత తన రెండవ %×జజ% టైటిల్‌ను సాధించింది. హేజిల్‌వుడ్ తన జాతీయ జట్టు కంటే %=జదీ%కి ప్రాధాన్యత ఇచ్చాడని జాన్సన్ విమర్శలు గుప్పించాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (%=జదీ%) ప్లేఆఫ్‌ల క్వాలిఫైయర్-1లో పంజాబ్ కింగ్స్‌ను ఓడించి ఐపీఎల్ ఫైనల్‌కు చేరుకుంది, ఆ తర్వాత ఫైనల్‌లో ఇదే జట్టును ఓడించి తన తొలి %ఖూ% టైటిల్‌ను ఆర్సీబీ గెలుచుకుంది. జట్టు విజయంలో జోష్ హేజిల్‌వుడ్ కీలకపాత్ర పోషించాడు. ప్లేఆఫ్‌ల కోసం ప్రత్యేకంగా ఆస్ట్రేలియా నుండి తిరిగి హేజిల్2వుడ్ భారత్‌కు తిరిగొచ్చాడు. భారత్-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతల కారణంగా %ఖూ% 2025 మధ్యలో వారం రోజులపాటు నిలిపివేశారు. మే 17 నుండి ఐపీఎల్ మళ్లీ ప్రారంభమైంది. దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా ఆటగాళ్లకు తిరిగి రావడం కష్టంగా ఉంది. తరువాత వాళ్లు ఇంగ్లాండ్‌లో ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ ఆడాల్సి ఉంది. హేజిల్‌వుడ్, పాట్ కమ్మిన్స్ డబ్ల్యూటీసీ ఫైనల్ జట్టు సభ్యులు, అయితే %ఖూ% మిగిలిన మ్యాచ్‌ల కోసం భారతదేశానికి తిరిగి రావాలని హేజిల్ వుడ్ నిర్ణయించుకున్నాడు. దక్షిణాఫ్రికా ఆటగాళ్లు తిరిగి వచ్చినా, ప్లేఆఫ్‌లకు ముందు తమ జాతీయ జట్టుకు తిరిగి వెళ్లారు.మిచెల్ జాన్సన్ మాట్లాడుతూ, "జోష్ హేజిల్‌వుడ్ కొంతకాలంగా ఫిట్‌నెస్ సమస్యలతో బాధపడుతున్నాడు. అతడు జాతీయ జట్టుకు బదులుగా ఐపీఎల్ ఆడాలని నిర్ణయించుకున్నాడు. ఇది ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ కోసం సన్నాహాలపై అనుమానాలు రేకెత్తిస్తోంది. జోష్ హేజిల్‌వుడ్ మొదటి ఇన్నింగ్స్‌లో 15 ఓవర్లు వేసి కేవలం 1 వికెట్ మాత్రమే తీశాడు. ఈ ఇన్నింగ్స్‌లో కమ్మిన్స్ 6 వికెట్లు తీశాడు. దక్షిణాఫ్రికా రెండో ఇన్నింగ్స్‌లోనూ అతడు ఒకే ఒక్క వికెట్ తీశాడు. ఈ ఇన్నింగ్స్‌లో హేజిల్‌వుడ్ 19 ఓవర్లలో 58 పరుగులు ఇచ్చాడు. %ఖూ%లో హేజిల్‌వుడ్ ప్రదర్శన గురించి ప్రస్తావించాల్సి వస్తే.. అతను 12 మ్యాచ్‌ల్లో 22 వికెట్లు తీసి తొలి ఐపీఎల్ ట్రోఫీ నెగ్గడంలో కీలకపాత్ర పోషించాడు. %=జదీ% నుంచి అత్యధిక వికెట్లు తీసిన ప్లేయర్, ఈ సీజన్లో అత్యధిక వికెట్లు తీసిన మూడో బౌలర్‌గా నిలిచాడు."మిచెల్ స్టార్క్, హేజిల్‌వుడ్, పాట్ కమ్మిన్స్, నాథన్ లియోన్‌లతో కూడిన 'బిగ్ ఫోర్' బౌలింగ్ దాడిని భవిష్యత్తులో బెస్ట్ అని పరిగణించలేము. సీనియర్ ఆటగాళ్లు యాషెస్ తర్వాత రిటైర్మెంట్ వరకు కొనసాగితే, ఇది సరైన విధానమా అనే ప్రశ్న తలెత్తుతుంది. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ముందుకు సాగాలి. కొత్త ఆటగాళ్లను ఎంచుకోవడంలో విశ్వాసం చూపించాలి."సామ్ కాన్‌స్టాస్, జోష్ ఇంగ్లిస్, స్కాట్ బోలాండ్ వంటి ఆటగాళ్లు భిన్నంగా ఆలోచిస్తారు. వారు 36 ఏళ్లు పైబడినా అవకాశం వచ్చిన ప్రతిసారీ తమను తాము నిరూపించుకోవడానికి ఆసక్తి చూపారు. చాలా సాధించిన పెద్ద వయసు గల ఆటగాళ్లకు ఎన్నటికీ వ్యతిరేకం కాదు. కానీ కొన్ని పరిస్థితుల్లో కఠినమైన నిర్ణయాలు తీసుకోవాలి. వెస్టిండీస్‌తో జరిగే సిరీస్‌లో ఇది సరైన అవకాశం కానుందని" మిచెల్ జాన్సన్ అభిప్రాయపడ్డాడు.



# అక్టోబర్ 5న భారత్, పాకిస్తాన్ మ్యాచ్

## మహిళల వన్డే వరల్డ్ కప్ 2025 షెడ్యూల్ విడుదల



మహిళల క్రికెట్ వన్డే ప్రపంచ కప్ 2025 షెడ్యూల్ వచ్చేసింది. ఆపరేషన్ సిందూర్ తరువాత భారత్, పాక్ తొలిసారిగా తలపడనున్నాయి. కొలంబో వేదికగా భారత్, పాకిస్తాన్ మ్యాచ్ షెడ్యూల్ చేశారు. సెప్టెంబర్ 30 నుండి నవంబర్ 2 వరకు భారతదేశం, శ్రీలంక వేదికలలో మహిళల వన్డే వరల్డ్ కప్ జరగనుంది. 8 జట్లు పాల్గొనే ఈ టోర్నమెంట్ లో మొత్తం 31 మ్యాచ్‌లు ఆడతారు. వన్డే వరల్డ్ కప్ పూర్తి షెడ్యూల్ వివరాలు వెల్లడించారు. భారత్-పాకిస్తాన్ మధ్య జరిగే మ్యాచ్ ఎప్పుడు జరుగుతుందో పూర్తి వివరాలు ఇక్కడ అందిస్తున్నాం. ప్రతి మ్యాచ్ వేదిక మరియు సమయం వివరాలు ఇక్కడ ఉన్నాయి.మహిళల వన్డే ప్రపంచ కప్ 2025 మొదటి మ్యాచ్ మంగళవారం, సెప్టెంబర్ 30న బెంగళూరులోని %వీ%. చిన్నస్వామి స్టేడియంలో జరగనుంది. తొలి మ్యాచ్‌లో ఆతిథ్య భారత్, శ్రీలంక జట్లు తలపడనున్నాయి. హైబ్రిడ్ మోడల్‌లో జరిగే ఈ ఐసీసీ మెగా టోర్నమెంట్‌లో పాకిస్తాన్ క్రికెట్ జట్టు తమ అన్ని మ్యాచ్‌లను కొలంబోలోని %=% ప్రేమదాస స్టేడియంలో ఆడేలా ప్లాన్ చేశారు నిర్వాహకులు. ప్రపంచ కప్‌లో ఆతిథ్య భారత జట్టుతో పాటు ఆస్ట్రేలియా, పాకిస్తాన్, దక్షిణాఫ్రికా, బంగ్లాదేశ్, ఇంగ్లాండ్, న్యూజిలాండ్, శ్రీలంక జట్లు పాల్గొంటాయి. ఫార్మాట్ గురించి చెప్పాలంటే ఇది రౌండ్-రాబిన్ మెథడ్‌లో జరుగుతుంది. తర్వాత 2 సెమీ-ఫైనల్స్ ఉంటాయి. సెమీఫైనల్ విజేతలు ఫైనల్లో వరల్డ్ కప్ కోసం తలపడతారు.భారత్, పాకిస్తాన్ జట్ల మధ్య మహిళల ప్రపంచ కప్ మ్యాచ్ అక్టోబర్ 5న జరగనుంది. శ్రీలంకలోని కొలంబోలోని %=%. ప్రేమదాస స్టేడియంలో ఈ మ్యాచ్ జరుగుతుంది.

ప్రపంచ కప్‌లో భారత జట్టు షెడ్యూల్

సెప్టెంబర్ 30: భారత్ - శ్రీలంక - బెంగళూరు - మధ్యాహ్నం 3 గంటలకు
-అక్టోబర్ 5: భారత్ - పాకిస్తాన్ - కొలంబో - మధ్యాహ్నం 3 గంటలకు
అక్టోబర్ 9: భారత్ - దక్షిణాఫ్రికా - వైజాగ్ - మధ్యాహ్నం 3 గంటలకు-
అక్టోబర్ 12: భారత్ - ఆస్ట్రేలియా - వైజాగ్ - మధ్యాహ్నం 3 గంటలకు
అక్టోబర్ 19: భారత్ - ఇంగ్లాండ్ - ఇండోర్ - మధ్యాహ్నం 3 గంటలకు-
అక్టోబర్ 23: భారత్ - న్యూజిలాండ్ - గౌహతి - మధ్యాహ్నం 3 గంటలకు
అక్టోబర్ 26: భారత్ - బంగ్లాదేశ్ - బెంగళూరు - మధ్యాహ్నం 3 గంటలకు

పాకిస్తాన్ మహిళల క్రికెట్ జట్టు ప్రపంచ కప్ సెమీఫైనల్‌కు చేరితే అక్టోబర్ 29న జరిగే మొదటి సెమీఫైనల్ మ్యాచ్ కొలంబోలో జరుగుతుంది. సెమీస్ గెలిచి పాక్ ఫైనల్ కనుక చేరితే ఫైనల్ కూడా అక్కడే జరుగుతుంది. పాకిస్తాన్ సెమీఫైనల్‌కు చేరకపోతే మొదటి సెమీఫైనల్ గౌహతిలో, ఫైనల్ మ్యాచ్ బెంగళూరులో నిర్వహించేలా ప్లాన్ చేశారు.

# ఐర్లాండ్ బౌలర్లపై ఇవిన్ లూయిస్ విధ్వంసం



ఐర్లాండ్‌తో జరిగిన మూడు మ్యాచ్‌ల టీ20 అంతర్జాతీయ సిరీస్‌లో వెస్టిండీస్ జట్టు 1-0 తేడాతో విజయం సాధించడంలో స్టార్ ఓపెనర్ ఇవిన్ లూయిస్ కీలక పాత్ర పోషించాడు. వర్షం కారణంగా మొదటి రెండు మ్యాచ్‌లు రద్దవగా, నిర్ణయాత్మక మూడో టీ20లో లూయిస్ బ్యాట్ ఝుళిపించి వెస్టిండీస్‌కు భారీ విజయాన్ని అందించాడు. జూన్ 15, 2025న బ్రెడీలో జరిగిన మూడో టీ20లో ఐర్లాండ్ కెప్టెన్ పాల్ స్టిర్లింగ్ టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ ఎంచుకున్నాడు. అయితే, ఈ నిర్ణయం వెస్టిండీస్‌కు కలిసొచ్చింది. ఓపెనర్లు ఇవిన్ లూయిస్, కెప్టెన్ షాయ్ హోప్ ఐర్లాండ్ బౌలర్లను ఉతికారేశారు. వీరిద్దరూ కేవలం 10.3 ఓవర్లలోనే 122 పరుగుల భారీ ఓపెనింగ్ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు.ఇవిన్ లూయిస్ కేవలం 44 బంతుల్లోనే 91 పరుగుల విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడాడు. అతని ఇన్నింగ్స్‌లో 7 ఫోర్లు, 8 భారీ సిక్సర్లు ఉన్నాయి. షాయ్ హోప్ కూడా 27 బంతుల్లో 51 పరుగులతో రాణించాడు. వీరిద్దరి వీరోచిత బ్యాటింగ్ ప్రదర్శనతో వెస్టిండీస్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 256 పరుగుల భారీ స్కోరును నమోదు చేసింది. ఇది టీ20ఐ చరిత్రలో వెస్టిండీస్ చేసిన రెండవ అత్యధిక స్కోరు కావడం విశేషం. కేసీ కార్టీ కూడా 22 బంతుల్లో అజేయంగా 49 పరుగులు చేసి జట్టు భారీ స్కోరుకు తోడ్పడ్డాడు.అనంతరం 257 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఐర్లాండ్, వెస్టిండీస్ బౌలర్ల ధాటికి తట్టుకోలేకపోయింది. ఐర్లాండ్ బ్యాటర్లు రోస్ అడైర్ (48), హ్యారీ టెక్టర్ (38) ఓ మోస్తరుగా రాణించినా, మిగతా బ్యాటర్ల నుంచి సరైన సహకారం లభించలేదు. ఐర్లాండ్ 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 194 పరుగులు మాత్రమే చేయగలిగింది. దీంతో వెస్టిండీస్ 62 పరుగుల తేడాతో ఘన విజయం సాధించి సిరీస్‌ను 1-0తో కైవసం చేసుకుంది.వెస్టిండీస్ తరపున ఆకేల్ హుస్సేన్ 3 వికెట్లు, జాసన్ హోల్డర్ 2 వికెట్లు తీసి ఐర్లాండ్ బ్యాటింగ్ లైనప్‌ను కుప్పకూల్చారు. ఈ మ్యాచ్‌లో ఇవిన్ లూయిస్ ప్రదర్శన అతనికి 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డును తెచ్చిపెట్టింది. గత ఇంగ్లాండ్ సిరీస్‌లో నిరాశపరిచిన వెస్టిండీస్ జట్టుకు ఈ సిరీస్ విజయం, ముఖ్యంగా లూయిస్ ప్రదర్శన ఎంతో ఆత్మవిశ్వాసాన్ని నింపింది. ఈ గెలుపు కరీబియన్లకు ఎంతో అవసరమని కెప్టెన్ షాయ్ హోప్ పేర్కొన్నాడు.

# రాజాసాబ్ టీజర్ విడుదల ప్రభాస్ ఫ్యాన్స్‌కు పండగ



రెబల్ స్టార్ ప్రభాస్ 'సలార్', 'కల్కి 2898 ఏడీ' సినిమాలతో బ్యాక్ టు బ్యాక్ హిట్స్ అందుకున్న తర్వాత మారుతి దర్శకత్వంలో ది రాజా సాబ్ చిత్రం మొదలు పెట్టిన విషయం తెలిసిందే. ఈ చిత్రంతో వింటేజ్ ప్రభాస్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకు వస్తామని దర్శకుడు మారుతి చాలా బలంగా చెబుతున్నారు. 'ది రాజా సాబ్' నుంచి ఇప్పటి వరకు విడుదలైన స్టిల్స్ చూస్తే అభిమానుల్లో కూడా నమ్మకం బలపడింది. ది రాజా సాబ్ చిత్రం రొమాంటిక్ హారర్ కామెడీ జానర్‌లో రూపొందుతోంది. ప్రభాస్ ద్విపాత్రాభినయం చేస్తున్న ఈ చిత్రంలో మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిధి కుమార్ ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. దాదాపు చిత్ర షూటింగ్ పూర్తైనట్టు తెలుస్తుండగా, ఈ మూవీని డిసెంబర్ 5, 2025న విడుదల చేయనున్నట్టు కొద్ది రోజుల క్రితం ప్రకటించారు మేకర్స్ . ఇక చిత్ర ప్రమోషన్స్‌లో భాగంగా కొద్ది సేపటి క్రితం టీజర్ విడుదల చేశారు. ఇది ఫ్యాన్స్ అంచనాలని రెట్టింపు చేసింది. వింటేజ్ ప్రభాస్ ఈజ్ బ్యాక్ అని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.ఇక ఇప్పటి నుండి ఇండియా అంతా 'రాజా సాబ్' మ్యాడ్‌నెస్ చూస్తుంది. ప్రేక్షకులు అందరికీ ఒక విజువల్ ఫీస్ట్. టీజర్ మాత్రం చితక్కొట్టేసింది. ఇన్నాళ్లు వెయిట్ చేసిన దానికి మంచి ప్రతిఫలం దక్కిందని నెటిజన్స్ కామెంట్ చేస్తున్నారు.ఫ్యాన్స్ ప్రభాస్ ను ఎలా చూడాలనుకుంటున్నారో మారుతి ప్రభాస్ ను అలా చూపించారు. ట్రైలర్లో చివరి షాట్, డైలాగ్ మాత్రం అందరికీ నచ్చేలా ఉంది.148 సెకన్ల నిడివి ఉన్న ఈ రాజా సాబ్ టీజర్‌కు ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. ముగ్గురు హీరోయిన్ల గ్లామర్, వారితో ప్రభాస్ చేసిన సీన్లు, కామెడీ, రొమాంటిక్ ట్రాక్ అదిరిపోయింది. ఇక సంజయ్ దత్ వింత గెటప్స్, ఆ రాజ మహల్ చుట్టూ జరిగే కథ, హారర్ ఎలిమెంట్స్ అదిరిపోయాయి అనే చెప్పాలి. వీఎఫ్ఎక్స్ కూడా బాగుంది. ఈ టీజర్‌ను అధికారికంగా విడుదల చేయకముందే ఆన్‌లైన్‌లో లీక్ కావడం, మేకర్స్‌కు ఆందోళన కలిగించింది. లీక్ అయిన కంటెంట్‌ను షేర్ చేసే అకౌంట్లపై కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరికలు జారీ చేశారు. ప్రభాస్ అభిమానులు ఈ చిత్రంపై భారీ అంచనాలు పెట్టుకున్నారు. ఈ చిత్రాన్ని హిందీ, తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం ఐదు భాషల్లో వరల్డ్ వైడ్ గా రిలీజ్

చేయబోతున్నారు. ఈ సినిమా కోసం ప్రత్యేకంగా భారీ హవేలీ సెట్ ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. 41,256 స్క్వేర్ ఫీట్ విస్తీర్ణంతో ప్రముఖ ఆర్ట్ డైరెక్టర్ రాజీవన్ నంబియార్ ఈ రికార్డ్ స్థాయి హవేలీ సెట్ ను నిర్మించారట.. భారతీయ సినిమా చరిత్రలో మరే హారర్ మూవీకి ఇంత భారీ సెట్ నిర్మించలేదు. ఈ సినిమాతో ప్రభాస్ క్రేజ్ మరింత పెరగనుందని అంటున్నారు.

# పవన్ కల్యాణ్‌కు డైరెక్ట్ చేయాలని ఉంది - ధనుష్



టాలీవుడ్ స్టార్ హీరో, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో సినిమా చేయాలని చాలా మంది టెక్నీషియన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తుంటారు. అయితే ఇప్పుడు పవన్ కళ్యాణ్ రాజకీయాలతో బిజీగా ఉండడం వలన సినిమాల సంఖ్య తగ్గించే అవకాశం ఉంది. గతంలో ఆయన కమిటైన మూడు సినిమాలని ప్రస్తుతం పూర్తి చేసే పనిలో ఉన్నాడు పవన్. ఇటీవలే హరిహర వీరమల్లు, ఓజీ చిత్రాల షూటింగ్ పూర్తి చేసిన పవన్ కళ్యాణ్ ఇప్పుడు ఉస్తాద్ భగత్ సింగ్ చిత్రం చేస్తున్నాడు. అయితే పవన్ కళ్యాణ్‌ని డైరెక్ట్ చేయాలనే కోరిక తనకి ఉందని హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించిన కుబేర సినిమా ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో తమిళ స్టార్ హీరో ధనుష్ ఆసక్తికర కామెంట్స్ చేశాడు. తెలుగులో నాకు డైరెక్షన్ చేసే అవకాశం వస్తే, పవన్ కళ్యాణ్ సార్‌ను డైరెక్ట్ చేయాలనుంది అని ధనుష్ చెప్పగానే, ఆడిటోరియం మొత్తమూ ఉర్రూతలూగింది. అభిమానులు ఈలలు, కేకలతో జోరుగా స్పందించారు. పవన్ కళ్యాణ్ పట్ల తన అభిమానాన్ని ధనుష్ ఇప్పటికే ఎన్నోసార్లు వ్యక్తం చేశారు. గతంలోనూ "తెలుగులో నాకు ఇష్టమైన హీరో పవన్ కళ్యాణ్" అని చెప్పిన ధనుష్, ఇప్పుడు మరో అడుగు ముందుకేసి, ఆయనని నేను డైరెక్ట్ చేయాలనుకుంటున్నా అని చెప్పడం అభిమానుల్లో ఆనందం నింపింది. శేఖర్ కమ్ముల దర్శకత్వంలో రూపొందుతున్న కుబేర సినిమాలో ధనుష్ ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. ఈ చిత్రంలో రష్మిక మందన్నా, నాగార్జున కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రం జూన్ 20న విడుదల కానుంది. ఈ చిత్ర విజయంపై మంచి అంచనాలే ఉన్నాయి. గత రాత్రి జరిగిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు దర్శక దిగ్గజం ఎస్.ఎస్. రాజమౌళి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. యాంకర్ సుమ తో ధనుష్ చేసిన సరదా సంభాషణ కూడా ఫ్యాన్స్‌ను ఆకట్టుకుంది. . ఒకటో తారీఖు కష్టాలు మీకూ ఉంటాయా అని సుమ ప్రశ్నించింది. ధనుష్ బదులిస్తూ నాకు ఎందుకు ఉండవు, పక్కాగా ఉంటాయి. మీరు రూ. 150 సంపాదిస్తే 200 సమస్యలు ఉంటాయి. నేను కోటి సంపాదిస్తే 2 కోట్ల సమస్యలు ఉంటాయి అని ధనుష్ తెలిపారు. ఇక ధనుష్ నటిస్తున్న కుబేర విజయవంతమైతే, ధనుష్ నుంచి మరిన్ని తెలుగు సినిమాలు రావడం ఖాయం అనే నమ్మకం అభిమానుల్లో నెలకొంది.

# లండన్‌లో జాన్వీ అందాల విందు



ఇండస్ట్రీలో కొత్త అందాలు ప్రేక్షకులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. కొత్త కొత్త హీరోయిన్ ప్రేక్షకులను అలరిస్తున్నారు. సినిమా సినిమాకు కొత్త హీరోయిన్స్ పరిచయం అవుతూ దూసుకుపోతున్నారు. ఇక చాలా మంది హీరోయిన్స్ కు అవకాశాలు చాలా చిత్ర విచిత్రంగా వస్తుంటాయి. కొంతమంది ఎంతో కష్టపడి అవకాశాలను అందుకుంటున్నారు. మరికొంతమందికి ఈ మధ్య సోషల్ మీడియా పుణ్యమా అని హీరోయిన్ అవకాశాలు అందుకుంటున్నారు. ఇప్పటికే చాలా మంది హీరోయిన్స్ అలా వచ్చిన వారే.. అయితే ఇప్పుడు మనం చూస్తున్న హీరోయిన్ కూడా విచిత్రంగా హీరోయిన్ గా మారిపోయింది. హీరోయిన్ పాత్ర కోసం ఆడిషన్ కు వెళ్తే అనుకోకుండా హీరోయిన్ గా మారిపోయింది ఈ ముద్దుగుమ్మ. ఇప్పటికే చాలా మంది హీరోయిన్ తెలుగులో రాణిస్తున్నారు వారిలో శివాని నాగరం ఒకరు. ఈ అమ్మడు చేసింది ఒకే ఒక్క సినిమా. శివాని నాగరం నటనా జీవితాన్ని ఆడిషన్‌ల ద్వారా ప్రారంభించింది. ఈ అమ్మడి మొదటి సినిమా అంబాజీపేట మ్యారేజ్ బ్యాండు (2024), ఈ చిత్రంలో సుహాస్ సరసన హీరోయిన్‌గా నటించింది. ఈ సినిమాలో ఆమె లక్ష్మి అనే పాత్రలో కనిపించింది. ఈ సినిమాలో తన నటనతో విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఇక ఈ చిన్నది సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. గతంలో ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ఇన్‌స్టాగ్రామ్ ద్వారా మెసేజ్ పంపారు, నేను హీరోయిన్ ఫ్రెండ్ రోల్ కోసం ఆడిషన్ అని వెళ్లాను. అయితే ఆడిషన్ తీసుకున్న తర్వాత హీరోయిన్ గానే తీసుకుంటున్నారు అని చెప్పారు. అయితే మొదటి రోజు షూటింగ్ జరిగే వరకు నేనే హీరోయిన్ అనేది నమ్మలేకపోయా.. అని తెలిపింది. ఇక సోషల్ మీడియాలో ఈ చిన్నది చాలా యాక్టివ్ గా ఉంటూ అభిమానులను అలరిస్తుంది.

# అందాలు ఆరబోస్తున్న కన్నప్ప హీరోయిన్



టాలీవుడ్‌ను కొత్త అందాలు పలకరిస్తున్నాయి. కొత్త హీరోయిన్స్ చాలా మంది తన అందంతో నటనతో ఆకట్టుకుంటున్నారు. అలా టాలీవుడ్ కు పరిచయమైన భామే ప్రీతి ముకుందన్. ఈ చిన్నది ఇటీవలే టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చి మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పుడు పాన్ ఇండియా సినిమాలో నటిస్తుంది. ప్రీతి ముకుందన్ టీవీ షోలో నృత్య ప్రదర్శనలతో తన కెరీర్ ను ప్రారంభించింది. అందాల భామ ప్రీతి ముకుందన్ మొదటి మ్యూజిక్ ఆల్బమ్ 'ముత్తు ము2' యూట్యూబ్ లో 4.2 మిలియన్లకు పైగా వ్యూస్ సాధించి పేరొందినది. ఆతర్వాత ఈ చిన్నదానికి సినిమా ఆఫర్స్ వచ్చాయి. శ్రీవిష్ణు సరసన 'ఓం భీమ్ బుష్' సినిమాతో హీరోయిన్ గా మారింది.'ఓం భీమ్ బుష్' చిత్రం విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఈ సినిమాలో ప్రీతి ముకుందన్ అందంతో పాటు అభినయంతోనూ ఆకట్టుకుంది. ఇక ఇప్పుడు కన్నప్ప సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానుంది. కాగా ఈ అమ్మడు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. మంచు విష్ణు తెరకెక్కిస్తున్న కన్నప్ప సినిమాతో మరోసారి ప్రేక్షకులను కవ్వించనుంది ప్రీతి ముకుందన్మంచు. కన్నప్ప సినిమా పాన్ ఇండియా మూవీగా ప్రేక్షకుల ముందుకు రానుంది. మొన్నామధ్య కన్నప్ప సినిమాలో నెమలి పాత్రలో ప్రీతి ముకుందన్ నటిస్తుందని అనౌన్స్ చేస్తూ ఓ అందమైన పోస్టర్ వదిలారు. సోషల్ మీడియాలో అందాల ఆరబోతతో కుర్రాళ్లకు నిద్రపట్టకుండా చేస్తుంది ఈ చిన్నది. తాజాగా ఈ బ్యూటీ షేర్ చేసిన ఫోటోలు చుస్తే నోరెళ్లబెట్టాల్సిందే.. ఈ ఫొటోలకు కుర్రాళ్ళు రొమాంటిక్ కామెంట్స్ చేస్తున్నారు.

EDITED, PRINTED AND PUBLISHED BY FAISAL KHAN PRINTED AT UJALA PRESS, LIG, 211 APHB COLONY ADILABAD, TELANGANA.
PUBLISHED FROM H.NO.4-4-120/C/3, SANJAY NAGAR COLONY, ADILABAD, TELANGANA STATE. EDITOR : FAISAL KHAN, RNI : APTEL/2013/53323, CELL : 94400 62685